జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 30 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 265 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:24 AM , సూర్యాస్తమయం : 05:52 PM. దిన ఆనందాది యోగము : స్థిర యోగము, ఫలితము: శుభమైన దే కాని జాగ్రత్త అవసరము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 1నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

**రాజ్‌నాథ్ అధ్యక్షతన నేడు అఖిలపక్ష భేటీ**

**న్యూఢిల్లీ,నవంబరు29 (ప్రజాజ్యోతి):** పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19వ తేదీ వరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. సమావేశాలకు ముందు

మిగతా 2లో..

## ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

**స్టోరేజీకి అనుగుణంగా గ్రీన్ఎనర్జీ**

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమి టార్గెట్**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**హైదరాబాద్,నవంబరు29 (ప్రజాజ్యోతి):** గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం

మిగతా 2లో..

# కర్నాటకలో మళ్లీ.. రాజకీయ సెగ

### కాంగ్రెస్ అధిష్టానం ఆదేశంతో సిద్దుతో డికె భేటీ

### ఇరువురు నేతలు బ్రేక్‌ఫాస్ట్ చర్చలు

### 2028లో గెలుపు కోసం చర్చించామని వెల్లడి



**బెంగళూరు,నవంబర్29(ప్రజాజ్యోతి):** కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. ఇక్కడ ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు కాంగ్రెస్ నానా తంటాలు పడుతోంది. ఎట్టకేలకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య శనివారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ జరిగింది. దీనికి సంబంధించి డీకే శివకుమార్ ఎక్స్‌లో పోస్ట్ కూడా చేశారు. ఉదయం బెంగళూరులోని కావేరి నివాసంలో అల్పాహార సమావేశం కోసం ముఖ్యమంత్రి

మిగతా 2లో..

# చిగురుటాకులా వణికింది



- **శ్రీలంకను అతలాకుతలం చేసిన దిత్వా**
- **వరదలకు ఇప్పటికే 123మంది మృతి**
- **మరికొందరి ఆచూకీ గల్లంతు**
- **దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటన**

**కొలంబో,నవంబరు29 (ప్రజాజ్యోతి):** దిత్వా తుఫాను కారణంగా శ్రీలంక చిగురుటాకులా వణికింది. ఈ ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటి వరకు 123 మంది మరణించగా.. అనేక మంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో శ్రీలంక ప్రభుత్వం దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. వరదల వల్ల ఏర్పడిన

మిగతా 2లో..



# చరిత్రను మలుపు తిప్పిన రోజు

### కేసీఆర్ ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు
### కొందరు మూర్ఖులు కనిపించడం లేదంటున్నారు
### కేసీఆర్‌ది దొంగదీక్ష అన్న వారికి ఉద్యమం ఏంతెలుసు
### కాంగ్రెస్ నేతలపై మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్
### 16 ఏండ్ల క్రితం ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్ష
### ఆనాటి రోజులు గుర్తు చేసుకున్న కేటీఆర్, హరీష్
### రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ దీక్షా దివస్ కార్యక్రమం
### దీక్షా దివస్ సందర్భంగా సిద్దిపేటలో హరీష్ బైక్‌ర్యాలీ
### తెలంగాణ భవన్ దీక్షా దివస్‌లో కేటీఆర్ నివాళి

**హైదరాబాద్,నవంబరు29 (ప్రజాజ్యోతి):** కొందరు మూర్ఖులు కేసీఆర్ కనిపించడం లేదని అంటున్నారని.. గోడకు వేలాడదీస్తే తుపాకీ కూడా మౌనంగానే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారు కేసీఆర్‌ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడు కేసీఆర్ దీక్ష.. దొంగ దీక్ష అని మాట్లాడుతున్నారని.. అడ్డమైన మాటలు కొందరు మాట్లాడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. సింహం తన గాధను తాను చెప్పుకోకపోతే, వేటగాడు చెప్పే పిట్టకథనే నిజం అనుకుంటారు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. దీక్షా దివస్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఎప్పుడు బయటకు రావాలో అప్పుడే వస్తారని తెలిపారు. ఎదురుదాడి ఎలా చెయ్యాలో కేసీఆర్‌కు తెలిసినంతగా ఇంకెవరికీ తెలియదన్నారు. నాయకుడిని నాయకుడే అంటారని.. అర్భకుడిని అర్భకుడే అంటారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇలా మాట్లాడితే తనకు అహంకారం అంటారని.. కానీ తాను ఇలానే మాట్లాడుతానని.. ఏం చేసుకుంటారో చూసుకోండి అని అన్నారు. మహాభారతంలో పాండవులు హీరోలు.. విలన్లు కౌరవులు అని.. అలాగే రామాయణంలో

మిగతా 2లో..



# వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

### ముందుగా ఏటీఆర్ విమానాలు నడుపుతాం

**చురుకుగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు**

**అమృత్ పథకం కింద వరంగల్‌కు రూ.874 కోట్లు మంజూరు**

**వరంగల్ పర్యటనలో మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**హన్మకొండ,నవంబరు29 (ప్రజాజ్యోతి):** వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇక్కడి నుంచి ముందుగా ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నట్లు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శనివారం వరంగల్‌లో పర్యటించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు.

మిగతా 12లో..



## స్లీపర్ బస్సు ప్రమాదాలపై ఆందోళన

**ఆ బస్సులను తక్షణం పక్కన పెట్టేయండి**

**రాష్ట్రాలకు జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశం**

**న్యూఢిల్లీ,నవంబరు29 (ప్రజాజ్యోతి):** ఇటీవల స్లీపర్ బస్సుల కారణంగా జరిగిన పలు రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ

మిగతా 12లో..

## సిమ్ లేకుండా వచ్చే కాల్స్‌కు చెక్

**కమ్యూనికేషన్ యాప్స్ కట్టడికి రంగం సిద్ధం**

**సిమ్ బైండింగ్ తప్పనిసరి చేస్తూ కేంద్రం ఆదేశాలు**

**న్యూఢిల్లీ,నవంబరు29 (ప్రజాజ్యోతి):** సైబర్ నేరగాళ్లు వెబ్, ఇతర వాట్సప్, టెలిగ్రామ్, సిగ్నల్, అర్టటై వంటి కమ్యూనికేషన్ యాప్స్ ద్వారా కాల్స్ చేయకుండా కట్టడికి కేంద్రం రంగంలోకి దిగింది. ఈ మేరకు

మిగతా 12లో..

# తెలంగాణలో రాజకీయ కోలాహలం

- **ముగిసిన తొలిదశ నామినేషన్ల గడువు**
- **రేవంత్ సొంతూరులో సర్పంచ్ ఏకగ్రీవం**
- **పోటీచేసే వారినుంచి ఎన్నుకోవాలని నిర్ణయం**
- **ఏకగ్రీవం జాబితాలో మరో గ్రామం**
- **చిన్నఅడిశర్లపల్లి పంచాయతీపై ఏకాభిప్రాయం**



**హైదరాబాద్,నవంబరు29 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. రాష్ట్రంలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ పక్రియ గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే. శనివారంతో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. తొలి రోజే సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు అభ్యర్థుల నుంచి భారీ స్పందన లభించింది. రాష్ట్రవ్యాప్తంగా తొలిరోజు సర్పంచి పదవుల కోసం 3,242 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 1,821 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 4901 నామినేషన్లు దాఖలు. రెండో రోజు వార్డు మెంబర్ల స్థానాలకు 9643 నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు. రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు 8198 నామినేషన్లు, 11502 వార్డు మెంబర్ నామినేషన్లు

మిగతా 12లో..

# సంపాదకీయం

## రాజకీయ పార్టీల నిబద్ధతకు పరీక్ష !

రాజకీయాల్లో సంకల్ప బలం ముఖ్యం. తమతో పాటు బడుగుబలహీన వర్గాలను ముందుకు తీసుకుని వెళ్దామన్న ప్రయత్నం చేయాలి. ఎంతసేపు వారే పల్లకి మోయాలన్న ఫ్యూడల్ భావాలను వీడాలి. పల్లకి ఎక్కే అవకాశం వారికి కూడా కల్పించాలి. వారినీ సానబెట్టి రాటదేలేలా చేయాలి. స్థానిక ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ల అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. ఇదే అదనుగా కాంగ్రెసేతర పార్టీలు కాంగ్రెస్‌ను తిట్టిపోస్తూ రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తున్నాయి. నిజానికి రాజకీయంగా లబ్ధి పొందాలంటే ఆయా వర్గాల్లో పట్టును సాధించాలి. అందుకు పార్టీ పరంగా ఆయా వర్గాలను ముందుకు తీసుకుని వెళ్లాలి. హైకోర్టు తీర్పు తరవాత గత్యంతరం లేని పరిస్థితు ల్లో ప్రభుత్వం పాతపద్దతిలోనే స్థానిక ఎన్నికలకు సిద్దం అయ్యింది. ఇది ఆహ్వానించదగ్గ విషయం. రిజర్వేషన్లు ఉంటేనే బిసిలను, ఎస్సీ,ఎస్టీలను ఆదరించడం కాదు...లేకున్నా వారికి రాజకీయంగా ప్రవేశం కల్పించాలి. ఇప్పుడు రాజకీయ పార్టీలు అదేపనిగా పాత వ్యవహారాలను తవ్వుతూ పోకుండా తమ పార్టీ పరంగా బిసిలు, ఎస్సీలు, ఎస్టీలను రాజకీయాంగా పైకి తీసుకుని వచ్చే ప్రయత్నాలు చేయాలి. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టగానే ఎందరో ఎస్సీలు, ఎస్టీలు, బిసిలకు టిక్కెట్లు ఇచ్చి రాజకీయంగా వారికి అండగా నిలిచారు. అనామకులు ఎందరో రాజకీయంగా తెరపైకి చ్చారు. గుంటూరులో కాంగ్రెస్ దిగ్గజం ఆచార్య ఎన్‌జి రంగా లాంటి వారు అనామకుడి చేతిలో ఓటమి చెందారు. అలా ఆనాడు ఎన్టీఆర్ సృష్టించిన ప్రభంజనంలో మహామహులు ఓటమి చెందారు. కొత్త తరం రాజకీయాల్లోకి వచ్చింది. అలా రాజకీయాల్లోకి వచ్చి నిలదొక్కుకున్న వారు నిలదొక్కుకున్నారు. ఆ తరవాత అదే ఒరవడి సాగింది. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బడుగు, బలహీనవర్గాల రాజకీయ ప్రవేశాలకు నాంది పలికింది. కుల ప్రాతిపదికను మొదటి కమిషన్ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే, కులాన్ని ఒక సూచికగా తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం మండల్ కమిషన్ తీర్పులో స్పష్టం చేసింది. 1992లో ఇందిరా సహానీ కేసులో సుప్రీంకోర్టు మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని ఇచ్చిన తీర్పు ఫలితంగా తమిళనాడు సహా ఎన్నో రాష్ట్రాల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. చివరికి ఇందిరా సహానీ కేసు కూడా పరీక్ష ఎదుర్కొనక తప్పలేదు. తమిళనాడు 69శాతం రిజర్వేషన్లు కల్పించినప్పటికీ సుప్రీంకోర్టు విధించిన పరిధి వల్ల సందిగ్ధత ఏర్పడింది. దీంతో అసెంబ్లీలో ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి, 69శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేట్టు, సుప్రీంకోర్టు విధించిన 50శాతం పరిధి నుండి రక్షణ పొందడానికి రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చేట్టుగా అప్పటి ముఖ్యమంత్రి జయలలిత పావులు కదిపారు. అయితే ఇదంతా అసెంబ్లీ, పార్లమెంట్ వ్యవహారాల్లో పోరాడాల్సిన అంశం. అప్పటి వరకు ఈ వర్గాలను దూరం చేసుకోవడం తగదు. నిజానికి ఈ వర్గాలను దగ్గరకు చేసుకునేందుకు ఇదో మహత్తర అవకాశంగా రాజకీయ పార్టీలు భావించాలి. సర్పంచ్ పదవి అన్నది ఎవరైనా రాజకీయంగా ఎదగడానికి పరమపద సోపానం లాంటిది. యువతను రాజకీయాల్లో ఆహ్వానిం చేందుకు, గ్రామాలను అభివృద్దిలో నిలిపేందుకు ఇదో మంచి అవకాశం. అధికార కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు సర్పంచ్ ఎన్నికల్లో వివిధ కులవర్గాలకు చెందిన సమర్థులైన యువతను నిలపాలి. చదువున్న వారికి ప్రాధాన్యం ఇవ్వాలి. నిజాయితీ రాజకీయాలను ప్రోత్సహించాలి. అందుకు రిజర్వేషన్లు లేనిచోట్ల ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాలను నిలబెట్టాలి. వారంతా రాజకీయంగా ఎదగడానికి అవకాశం వస్తుంది.దీంతో రాజకీయాల్లో కొత్తనీరు రావడానికి ప్రాతిపదిక వస్తుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం పాత రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలను నిర్వహించక తప్పడం లేదు. మరొకవైపు శాసనసభలో చేసిన తీర్మానాలకు కట్టుబడి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు రక్షణ కల్పించేలా 9వ షెడ్యూల్‌ను ఆశ్రయించాలనే ఉద్యమం కొనసాగుతోంది. ఈ విషయంలో ప్రచారం వేగంగా మారుమూల ప్రాంతాల ప్రజలకు కూడా చేరింది. గ్రామాల్లో కూడా ఇప్పుడిప్పుడే యువత రాజకీయాల వైపు మొగ్గుచూపుతోంది. ఎంతకాలం వృద్ధ జంబుకాలే పార్టీల్లో వేలాడకుండా కొత్తతరాన్ని ఆహ్వానించాలి. సమాజంలో అట్టడుగుస్థాయి వర్గాలను వెతికి పట్టుకుని, వారిని రాజకీయాల్లో ముందుకు తీసుకుని రావాలి. ఎంతకాలం వారిని కేవలం కార్యకర్తలుగానే ఉపయోగించకునే దౌర్భాగ్యం నుంచి బయటపడి నవతరం నాయకత్వం అవతరించే దిశగా నేడు పార్టీలు అడుగులు వేయాలి. పార్టీపరంగా వారికి అండదండలు కల్పించాలి. సవాళ్లను ఎదుర్కోవడానికి నిరంతర అవగాహన కల్పించాలి. వారిని రాజకీయాల్లో రాటుదేలేలా చేయాలి. విద్యార్థి ఉద్యమాలతో రాటుదేలిన వారిని ముందుకు దింపాలి. ఇందుకు పార్టీపరంగా సమైక్య పోరాటం అనివార్యంగా గుర్తించాలి. తెలంగాణ శాసనసభలో చేసిన ఏకగ్రీవ తీర్మాణాలకు అనుగుణంగా అన్ని రాజకీయ పార్టీలు 42శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపాయి. అదే స్ఫూర్తితో బీసీ సభ్యులను ఇప్పుడు గెలిపించుకోవాలి. పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ ఎన్నికకు పార్టీ గుర్తు ఉండదన్న నెపంతో వీరిని పక్కన పెట్టాలని చూస్తే అసెంబ్లీ తీర్మానాలకు విలువ ఉండదు. అందువల్ల అన్ని పార్టీలు ఈ విషయంలో తీవ్రంగా ఆలోచన చేసి, రిజర్వేషన్లు లేనిచోట్ల వివిధ వర్గాల అభ్యర్థులను నిలబెట్టి ముందుకు నడిపించాలి. రాజకీయాలలో ప్రతి ఒక్కరూ ఓటు వేసే విధంగా మనకు సమానత్వం ఉంది. కానీ సామాజిక, ఆర్థిక జీవితంలో మనకు అసమానతలు అనేకం ఉన్నాయి. ప్రధానంగా రాజకీయాల్లో పదవుల పందేరంలో ఇప్పటికీ అంగ్రవర్గాలదే పైచేయిగా ఉంటోంది. మనం ఈ వైరుధ్యాన్ని వీలైనంత త్వరగా తొలగించాలి. లేకుంటే అసమానతలు ఎదుర్కొంటున్న వారిలో ఆవేశం కట్టలు తెంచుకుంటే, అజమాయిషీ చెలాయిస్తున్న వారు అడుసులో కూరుకు పోతారు. ఎంతో కష్టపడి నిర్మించిన రాజకీయ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని బలోపేతం చేయాలంటే అసమానతలు అన్నవి తొలగించుకుంటూ పోవాలి. అందుకు రిజర్వేషన్లే ప్రాతిపదిక కానవసరం లేదు. రాజకీయ సంకల్పం ఉంటే ఇది సాధ్యం అవుతుంది. ఉన్నత వర్గాల వారికి చట్టసభల్లో స్థానాలు తగ్గించి, బీసీ వర్గాలకు స్థానాలు పెంచడం వల్ల సామాజిక సామరస్యత వస్తుంది. ఇప్పుడు రిజర్వేషన్ల కోసం కొట్లాడుతున్న బీసీ నాయకులను ఎన్నికలలో గెలిపించిన చరిత్రను లిఖించినవారు అవుతారు.

# చిగురుటాకులా వణికింది



మొదటిపేజీ తరువాయి..

విధ్వంసం కారణంగా తలెత్తిన అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే దేశమమంతటా అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. శనివారం శ్రీలంకను దాటిన దిత్వా తుఫాను 123 మందికి పైగా ప్రాణాలను బలిగొందని, విధ్వంసం, మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లిందని ఆ దేశ అధికారులు తెలిపారు. 'దిత్వా శ్రీలంక నుండి భారత తీరం వైపు వెళ్లింది. ఈ క్రమంలో భారీ వర్షం, అధిక వేగంతో కూడిన గాలులు వీశాయి. ఈ తుఫాన్ కారణంగా ఇప్పటికే అనేక ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయి. ఎంతో మంది జీవనం అస్తవ్యస్తంగా మారింది' అని వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ అతుల కరుణనాయకే మీడియాతో తెలిపారు. ఇదే సమయంలో విపత్తు నిర్వహణ కేంద్రం శనివారం ఓ ప్రకటనలో పలు విషయాలను వెల్లడించింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయనియని తెలిపింది. 43వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ సంపత్ తెలిపారు. పోలీసులు, అధికారులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగుతున్నా యన్నారు. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. వందలమందిని తాత్కాలిక పునరావాసాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ వెల్లడించారు.

# చరిత్రను మలుపు తిప్పిన రోజు



మొదటిపేజీ తరువాయి..

హీరో శ్రీరాముడు... విలన్ రావణుడని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ కథలో హీరో ఉన్నాడు... శకునులు, మారీచులు ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. చరిత్రను మలుపు తిప్పిన రోజు కేసీఆర్ దీక్ష చేసిన రోజు అని చెప్పుకొచ్చారు. సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న కేసీఆర్ నినాదం సునామీ సృష్టించిందన్నారు. కేసీఆర్ దీక్ష విఫలం కావాలని చాలా మంది ప్రయత్నం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ అనే పదాన్ని ఎవరూ తుడిచివేయలేరని స్పష్టం చేశారు. టైం బాగాలేనప్పుడు గ్రామ సింహాలు కూడా పులుల్లా గర్జిస్తాయంటూ ఎద్దేవా చేశారు. ఎన్నడూ జై తెలంగాణ అననోళ్ళు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. మొదటి నుంచి విలన్ పాత్ర పోషిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైఎలక్షన్స్‌కు రావాలంటూ సీఎం



రేవంత్‌కు మాజీ మంత్రి సవాల్ విసిరారు. సోనియా గాంధీని బలిదేవత అన్నది ఇప్పుడున్న ముఖ్యమంత్రి అని గుర్తుచేశారు. సోనియా గాంధీకి అసెంబ్లీలో ధన్యవాదాలు తెలిపిన సంస్కారి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ దొంగ దీక్ష అయితే ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విరమించమని చెప్పిందని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకుందామని దీక్షా దివస్ సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ హీరోలను విలన్లుగా చిత్రీకరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం మీద కుట్ర జరిగిందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను బాంబులు పెట్టి కూల్చివేసే ప్రయత్నం జరిగిందన్నారు. గులాంల ఎగురులాట కొంత కాలమే... వచ్చే కాలమంతా గులాబీలదే అంటూ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక మలుపుగా నిలిచిన రోజు 2009 నవంబర్ 29 అని అన్నారు. రాష్ట్ర సాదనకు 16 ఏండ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు నాంది పలికిందని అన్నారు. తెలంగాణ గమ్యాన్ని మార్చిన చారిత్రాత్మక రోజు అని తెలిపారు.కరీంనగర్‌లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన సమయంలో ప్రజల్లో నుంచి వచ్చిన ఆగ్రహ జ్వాలలు తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపు ఇచ్చిందని కేటీఆర్ అన్నారు. ఈ మేరకు అప్పటి పరిస్థితులను గుర్తుచేస్తూ ఆనాడు కరీంనగర్‌లో తీసిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. అలాగే దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు గుర్తుచేసుకున్నారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' నినాదంతో 2009 నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమ గతిని మలుపు తిప్పిందని.. సరికొత్త చరిత్రకు నాంది పలికిందని.. తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసిందని తెలిపారు. 'రానే రాదు, కానే కాదు' అన్న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును సబ్బండ వర్గాలను ఏకం చేసి సుసాధ్యం చేసి చూపిన ఘన చరిత కేసీఆర్‌ది అని కొనియాడారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర కేసీఆర్‌ది అని అన్నారు.పదవులే కాదు, తెలంగాణ కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్‌ది అని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల్లో మార్మోగే 'జై తెలంగాణ' అనే రణ నినాదం కేసీఆర్ అని అన్నారు. నవంబర్ 29న కేసీఆర్ దీక్ష లేకుండా డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9 ప్రకటన లేకుండా తెలంగాణ రాష్ట్రమే లేదని స్పష్టం చేశారు.దశాబ్దాల పోరాటంతోనే తెలంగాణ సిద్ధించింది తప్ప పాలకుల దయాదాక్షిణ్యాలతో కాదన్నది అక్షర సత్యమని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన కేసీఆర్ దీక్షా కాలం ఉద్యమ జ్ఞాపకాలు నా గుండెలో పదిలంగా ఉన్నాయని.. జై తెలంగాణ అని నినదిస్తున్నాయి.. తెలంగాణ స్ఫూర్తిని నిత్యం రగిలిస్తున్నాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. సిద్దిపేటలో అంబేద్కర్ విగ్రహానికి హరీశ్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, యాదవరెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్‌లోనూ దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ భవన్‌కు భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరం మాట్లాడుతూ.. కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ప్రాణత్యాగానికి కూడా సిద్ధపడ్డారని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, చంద్రావతి పాల్గొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. దీక్షా దివస్ సందర్భంగా సంగారెడ్డిలో అమరవీరులకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, రాష్ట్ర నాయకులు దేవీప్రసాద్ ఇతర బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు.

# కర్నాటకలో మళ్లీ.. రాజకీయ సెగ

మొదటిపేజీ తరువాయి..

సిద్ధరామయ్యను కలిశానని డీకే చెప్పారు. కర్ణాటక ప్రాధాన్యతలు, ముందుకు సాగాల్సిన మార్గాలపై ఫలప్రదమైన చర్చ జరిగిందని వెల్లడించారు.అయితే, డీకే శివకుమార్ తన ఎక్స్ సందేశంలో తెలుపనప్పటికీ సీఎం సిద్దరామయ్యతో టీపార్టీ మీటింగ్ ముఖ్యంగా రొటేషనల్ సీఎం ఒప్పందంపై చర్చించుకునేందుకే నన్నది అందరికీ తెలిసిన విషయమే. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకే ఇరువురు నేతలు టీపార్టీ మీటింగ్ పేరిట కలుసుకుని మాట్లాడుకున్నట్టు సమాచారం. ఇలా ఉండగా, 2023లో కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎవరు రాష్ట్రానికి సీఎం కావాలన్న ప్రశ్న ఉదయించింది. అయితే, అధిష్టానం సూచన మేరకు ఇరువురు నేతలు రొటేషనల్ ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రిగా వ్యవహరించలన్న ఒప్పందం జరిగింది. దీంతో సిద్దారామయ్య సిఎంగా, శివకుమార్ డిప్యూటీగా నియమితులయ్యారు. ఇప్పుడు, ఆయా కాలం పూర్తయ్యే సమయంలో, ఈ ఒప్పందం మళ్లీ తెరమీదకి వచ్చింది. ప్రజల ఎన్నికల తీర్పు ప్రకారం 2028 వరకు పూర్తి కాలంపాటు సీఎంగా వ్యవహరిస్తానని సీఎం సిద్ధరామయ్య పలు సందర్భాల్లో వ్యాఖ్యనించారు. అయితే, అదే సమయంలో పార్టీ హై కమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పుకొస్తున్నారు. దీంతో ఈ ఇప్పుడు ఈ అంశం మీద అందరి దృష్టీ పడింది. మరోవైపు, ఢిల్లీలో సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీలతో స్ట్రాటజీ గ్రూప్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఇరువురు నేతలు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ సమావేశంలో పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయం కర్నాటక రాజకీయాల్ని కొత్త మలుపు తిప్పవచ్చు. దీంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. కెసి వేణుగోపాలు ఆదేశంతో తాము ఇద్దరం భేటీ అయ్యామని డిప్యూటి సిఎం డికె శివకుమార్ చెప్పారు. తాము 2028 ఎన్నికల గురించి చర్చించామని సిఎం సిద్దరమాయ్య అన్నారు. ఈ భేటీ అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామని అన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్దరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు.

# 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించ నున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలపై చర్చకు విపక్షం కసరత్తు చేస్తోంది. సర్‌తో సహా ఢిల్లీ కాలుష్యం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇకపోతే కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా 10 కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి. పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ది ఆటకమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసి)-2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బిట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, ది హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు-2025, ది మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు-2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2025 ఉండనున్నాయి. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం-1992, డిపాజిటరీస్ చట్టం-1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) చట్టం-1956లను విలీనం చేసేందుకు 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు-2025'ను కేంద్రం తీసుకువస్తోంది. జాతీయ రహదారుల విస్తరణ, పొడిగింపుకోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగంగా, అత్యంత పారదర్శకంగా జరిగేందుకు వీలుగా నేషనల్ హైవేస్ (సవరణ) బిల్లును తెస్తోంది. చేయని తప్పులకు కంపెనీ డైరెక్టర్లు బాధ్యులు అవుతున్నందున అవాంఛనీయ దర్యాప్తు, విచారణల నుంచి రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్బిట్రేషన్, కాన్సిలేయేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టనుంది. దీనిపై సూచనల కోసం కమిటీకి సిఫారసు చేసే అవకాశం ఉంది. కాగా, ది హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లుతో ఏకీకృత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకురానుంది. కాగా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 240వ అధికరణ పరిధిలోకి తెచ్చే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని అనుకున్నప్పటికీ అలాంటి ఆలోచన ఏదీ లేదని ఇటీవల కేంద్రం ప్రకటించింది. కాగా, ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలను లేవనెత్తేందుకు విపక్షాలు కసరత్తు చేస్తున్నాయి. ప్రధానంగా ఎస్ఐఆర్ ఓటర్ల సవరణ జాబితా, అదానీ అంశం, ఢిల్లీ పొల్యూషన్ వంటి అంశాలను లేవనెత్తే అవకాశాలున్నాయి. దీనికి సంబంధించిన విపక్ష నేత రాహుల్ ఇప్పటికే ప్రకటన చేశారు.

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..

మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమీకి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్ చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. 2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు.. 2020- 2021 నుంచి 5.44 గ్రోత్, 2024- 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడించారు. 2025 నుంచి 34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 8.50 గ్రోత్ ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం.. తెలంగాణలో 2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది..

# స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్! బిజెపి పార్టీల వైపు ప్రజలు మొగ్గుచూపేనా!

**మంచిర్యాలరూరల్ నవంబర్29(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వందలాది హామీలను అమలు చేయకుండా ప్రజా ధనాన్ని అనాలోచిత ప్రాజెక్టులపై వృథా చేసిందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అభివృద్ధి పేరిట అమలు చేసిన పలు భారీ ప్రాజెక్టులు ఆర్థిక లాభం ఇవ్వకపోగా,రాష్ట్ర అప్పులను భారీగా పెంచాయి.

– బిఆర్ఎస్ పాలనలో పెరిగిన రాష్ట్ర అప్పుల గణాంకాలే నిజానిజాలు

– 2014లో తెలంగాణ రాష్ట్రానికి మొత్తం అప్పు: 63,000 కోట్లు

–2023 నాటికి రాష్ట్ర మొత్తం అప్పు: 3.32 లక్షల కోట్లు

అప్పు పెరుగుదల: 5 రెట్లు

వడ్డీ చెల్లింపుల పెరుగుదల: –2014లో 7,500 కోట్లు ? 2023లో 21,000 కోట్లు

అభివృద్ధి కంటే ఎక్కువగా అప్పులు పెంచిన పరిపాలన ఆర్థిక నిపుణుల అభిప్రాయం ఇదే.

– అనాలోచిత ప్రాజెక్టులపై వందల కోట్ల వృథా

పలువురు నిపుణులు పేర్కొన్న ప్రధాన అభ్యంతరాలు కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం 80,000 కోట్లు కానీ అధికారిక & అసాధికార సమాచారం ప్రకారం ఖర్చు: 1.20 లక్షల కోట్లు దాటినట్లే నిర్మాణ లోపాలు,డిజైన్ తప్పిదాలు కారణంగా పలు పంప్‌హౌస్‌లు పనిచేయక నిలిచిపోయాయి. ఈ ప్రాజెక్టు వల్ల సంవత్సరానికి 7,000 కోట్ల పైగా నిర్వహణ భారం.ప్రయోజనం తక్కువ – వ్యయం ఎక్కువ.. ఇదే ప్రజా అభిప్రాయం.

–కేంద్రంలోని బీజేపీ కుట్ర రాజకీయాలు

దేశవ్యాప్తంగా బీజేపీ పార్టీ కేంద్రంలోని అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, ప్రాంతీయ పార్టీ ప్రభుత్వాలను పడగొట్టి అధికారంలోకి రావడంపై తీవ్ర విమర్శలు ఉన్నాయి.మహారాష్ట్రలో రెండు సంవత్సరాల్లో రెండు ప్రభుత్వాలు పడగొట్టారు.ఎంపీల, ఎమ్మెల్యేల కొనుగోలు రాజకీయాలు బహిరంగ రహస్యంగా మారాయి.ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదం కలిగించే చర్యగా రాజ్యాంగ నిపుణులు అభివర్ణించారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ – దేశ ఆర్థిక భద్రతకు ముప్పు బీజేపీ ప్రభుత్వం దేశ ఆర్థిక మూల స్తంభాలైన ప్రభుత్వ రంగ సంస్థలను క్రమంగా ప్రైవేటీకరణ చేయడం పెద్ద సంస్థల లాభాల కోసమేనని ఆర్థిక విశ్లేషకులు చెబుతున్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల స్థితిగతులు! : రైల్వే: మౌలిక సేవలలో ప్రైవేట్ ప్రవేశంతో టికెట్ ఛార్జీలు పెరుగుతాయనే భయం. ఎల్ఐసి: 2022లో జరిగిన ఐ. పి.ఓ తర్వాత ప్రభుత్వ వాటా తగ్గింపు–భవిష్యత్ పాలసీహొల్డర్ల భద్రతపై ప్రశ్నలు.

బీఎస్ఎన్ఎల్: 4జి, 5జి లలో పెట్టుబడులు తగ్గడంతో పోటీకి రాలేక కష్టాల్లో. ఏరోస్పేస్, డిఫెన్స్: ప్రైవేటీకరణతో వ్యూహాత్మక భద్రతపై సందేహాలు.ప్రైవేటు లాభాల కోసం ప్రజల ఆస్తులను అమ్మేస్తున్నారనే ఆరోపణలు పెరుగుతున్నాయి.

2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ? – యువతను మోసం చేసిన వాగ్దానం2014లో చేసిన ప్రధాన హామీ:"ప్రతి సంవత్సరం 2 కోట్లు ఉద్యోగాలు అందిస్తాం" వాస్తవానికి 2014–2023 వరకు సృష్టించిన కొత్త ప్రభుత్వ ఉద్యోగాలు: 5.5 లక్షల కన్నా తక్కువ (అన్ని రాష్ట్రాలు, కేంద్రం కలిపి) నిరుద్యోగుల సంఖ్య: 3.1 కోట్లు 4.8 కోట్లకు పెరిగింది.దేశవ్యాప్త నిరుద్యోగం : 7.5% సగటు ఉన్నట్టు తెలుస్తుంది.వాగ్దానం మాటల్లోనే యువత నమ్మకం మోసపోయింది. నల్లధనం తిరిగి తెస్తామని ఇచ్చిన మాట – వాస్తవంలో శూన్యం! 2014లో బీజేపీ చేసిన బిగ్ ప్రామిస్:"విదేశాల్లోని నల్లధనం తెప్పించి ప్రతి పేద కుటుంబ జన్ ధన్ ఖాతాలో ?15 లక్షలు జమ చేస్తాం."10 సంవత్సరాల తర్వాత పరిస్థితి:కేవలం 0.1% నల్లధనం మాత్రమే ట్రాక్ చేయబడింది. జన ధన్ ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదు – ప్రజలు మర్చిపోలేని మోసం.బిఆర్ఎస్, బీజేపీ వంటి పెద్ద పార్టీలు ఎన్నికల సమయంలో మాయమాటలు, గాలిపట వాగ్దానాలు చేసి ప్రజల్ని నమ్మబలికుతున్నాయి.అధికారం వచ్చిన తర్వాత ప్రాజెక్టులే కాదు, ప్రజల భవిష్యత్తే రాజకీయాల బలయ్యే పరిస్థితి ఏర్పడింది.ప్రజలు ఓటు వేసే ముందు వాగ్దానాలు కాదు.వాటి అమలుపై గత రికార్డులు చూసుకోవాల్సిన సమయం వచ్చిందని ప్రజలు గ్రామాలలో చర్చించుకుంటున్నారు.

# ప్రజలకు కుష్టి వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించాలి

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ జాన్ బాబు**



**మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 29 ప్రజాజ్యోతి :** మంచిర్యాల జిల్లాలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ జాన్ బాబు మంచిర్యాల జిల్లాలోని మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను శనివారం సందర్శించి జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం, జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా అందిస్తున్న వైద్య సేవల పైన సమీక్ష చేయడం జరిగినది ఈ సందర్భంగా ఆరోగ్య ఆశా కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది కుష్టు వ్యాధి మైక్రో బాక్టీరియం లైబ్రరీ అని బ్యాక్టీరియా వల్ల వచ్చు వ్యాధి కుష్టు వ్యాధి ముఖ్యంగా చర్మానికి నరాలతో సోకుతుంది కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చును దీనికి వయసు లింగ బేధం లేదు కుష్టు వ్యాధి వంశపార్యపర్యం కాదు మరియు శాపము పాపము అంతకన్నా కాదు కావున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించినారు కుష్టురోగులు పూర్తి సమాధిక జీవితం గడపవచ్చు కావున ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా తెలిసిన వివరములు ప్రకారం మంచిర్యాల జిల్లా ఎండమిక్ లో ఉన్నందున కుష్టు వ్యాధిని గుర్తించడం అవగాహన కార్యక్రమం చేపట్టడం రికార్డులు నమోదు చేయడము అలాగే ఎండిటి చికిత్స ద్వారా నయం చేయవచ్చును కావున ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించినారు. అదేవిధంగా 2027 వ సంవత్సరం నాటికి పూర్తిగా రాష్ట్రంలో కుష్టి వ్యాధి నిర్మూలనలో ముందుండాలని అదేవిధంగా అవగాహన కార్యక్రమాలు తెలియజేయాలని జిల్లాలో సుమారు 87 కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సలు అందిస్తున్నట్లు తెలియజేసినారు డాక్టర్ ఎస్



అనిత గారి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారినీ ఆధ్వర్యంలో జిల్లాలో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్ నాయక్, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మానస, స్టేట్ టీం నుండి శ్రీ చారి, శ్రీ సకల రెడ్డి, రాఘవయ్య ,డిపి ఏమోలు నాందేవ్, సత్తయ్య, సిహెచ్ఓలు బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రిటైర్ అయిన ఉద్యోగులు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలి

**గుర్తింపు సంఘం ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముష్కే సమ్మయ్య**



**మంచిర్యాల, 29, నవంబర్ (ప్రజాజ్యోతి) :** రిటైర్ అయిన ఉద్యోగులు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముష్కే సమ్మయ్య కోరారు . ఎస్ఆర్పి–3 గనిలో శనివారం గుర్తింపు సంఘం నాయకత్వంలో రిటైర్ అయిన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ, కార్మికుల ఐక్యత, కార్మిక సంఘాల పోరాటం, యాజమాన్య, ప్రభుత్వాల సహకారంతో కార్మికులకు ప్రభుత్వ పై అధికారులకు కూడా రానంతగా పర్మినల్ బెనిఫిట్స్ వస్తున్నాయని తెలిపారు .సీఎంపిఎఫ్, గ్రాట్యుటీ, పెన్షన్, సిపిఆర్ఎంఎస్ కార్డు ద్వారా వైద్యం తదితర హక్కులు సౌకర్యాలు వస్తున్నాయని , అందువల్ల ఉద్యోగులు చివరి అంకంలో ఆరోగ్యాలు కాపాడుకుంటూ జీవితాన్ని సంపూర్ణంగా ఆస్వాదించాలని కోరారు.ఈ గనిలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులు అయిన సపోర్ట్ మెన్ కార్మికులు కుదిరి శ్రీనివాస్, చల్లబాపు, కోల్ ఫిల్లర్ కొండ రాములు, ట్రామర్ బండపాట రాజిరెడ్డి, కోల్ కట్టర్ తోట మొగిలి కార్మిక దంపతులను పూలమాలలు, శాలువాలతో ఈ సందర్భంగా ఘనగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కే సమ్మయ్య, పిట్ కార్యదర్శి మురళి చౌదరి, పిట్ ఉపాధ్యక్షులు తౌటం మల్లేష్, షిఫ్ట్ ఇన్చార్జిలు రామ్టెంకి సుధాకర్, బట్టారి శ్రీకాంత్, రాచర్ల రవీందర్, ఆడెపు సురేష్ లతోపాటు మైన్స్ కమిటీ సేఫ్టీ కమిటీ గుడి కమిటీ మెంబర్లు, ఇతర నాయకులు ప్రభాకర్, విక్కీ దామరమేష్, ఈర్లపోషం, సారయ్య, సంఘ శ్రీహరి,కాల్వ ఐలయ్య, బొజ్జం రమేష్, ప్రనిల్ కుమార్, జాల నరేష్, కారుకూరి నాగేష్, వై సంపత్ కుమార్, రమేష్, రామ్టెంకి రాజయ్య,బొజ్జ రాజయ్య, గడప రవికుమార్, ప్రకాష్, రాజకుమార్, చంద్రశేఖర్, తదితర నాయకులు పాల్గొన్నారు.


# బొగ్గు అన్వేషణ, మైనింగ్ ప్రణాళిక, రూపకల్పనలో ప్రైవేట్ కంపెనీలకు అనుమతి

**– 18 కంపెనీలకు అధికారం ఇస్తూ నోటిఫికేషన్ జారీ చేసిన బొగ్గు మంత్రిత్వ శాఖ**

**– తెలంగాణలో జిఎంఎంసిఓ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్, హైదరాబాద్**

**మంచిర్యాల, 29, నవంబర్ (ప్రజాజ్యోతి) :** బొగ్గు అన్వేషణ,మైనింగ్ ప్రణాళిక,రూపకల్పనలో ప్రైవేట్ కంపెనీలు ఇకనుంచి పాల్గొంటాయి. ఈ ప్రయోజనం కోసం 18 కంపెనీలకు అధికారం ఇస్తూ బొగ్గు మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.కోల్ ఇండియా అనుబంధ సంస్థ సెంట్రల్ మైన్ ప్లానింగ్ అండ్ డిజైన్ ఇన్స్టిట్యూట్ , దేశంలో బొగ్గు అన్వేషణ, మైనింగ్ ప్రణాళిక రూపకల్పనకు బాధ్యత వహించే ఏకైక ప్రభుత్వ సంస్థ.సిఎం పిడిఐ 1973 లో స్థాపించబడింది.ఈ సంస్థ భారతదేశంలోని అన్ని రకాల భూభాగాలు,భౌగోళిక నిర్మాణాలలో అన్వేషణ అవకాశాలను కలిగి ఉంది. ఇది ఒక వెయ్యి బొగ్గు అన్వేషణ ప్రాజెక్టులను పూర్తి చేసింది, ఫలితంగా 95 బిలియన్ టన్నుల బొగ్గును కనుగొన్నారు. సిఎంపిడిఐతన సేవలను మాంగనీస్, ఇనుప ఖనిజం మరియు రాక్ ఫాస్ఫేట్‌లను చేర్చడానికి విస్తరించింది. ఇది టాంజానియాలో కూడా అన్వేషణను నిర్వహించింది. భారతదేశంలోని ఏడు రాష్ట్రాలలో విస్తరించి ఉన్న 18 డ్రిల్లింగ్ శిబిరాల ద్వారా మరియు అవుట్‌సోర్సింగ్ ద్వారా ఏటా 50 లక్షాల మీటర్లు తవ్వుతుంది. సిఎంపిడిఐ యొక్క ఐ పి ఓ కూడా త్వరలో రాబోతోంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ప్రైవేట్ రంగాన్ని ఈ రంగంలోకి ప్రవేశించడానికి అనుమతించింది.గనులు మరియు ఖనిజాలు (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టం, 1957లోని సెక్షన్ 4లోని ఉప–సెక్షన్ (1)కి రెండవ నిబంధన కింద ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా – నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ద్వారా







సక్రమంగా గుర్తింపు పొందిన ప్రైవేట్ సంస్థలను 26, నవంబర్, 2025 నుంచి అమలులోకి వచ్చేలా గుర్తింపు పొందిన ప్రాస్పెక్టింగ్ ఏజెన్సీలుగా నోటిఫై చేశారు.

దీని వలన బొగ్గు మరియు లిగ్నైట్ అన్వేషణ కార్యక్రమానికి మరో 18 ఏజెన్సీలు జోడించబడతాయి, బొగ్గు బ్లాక్ కేటాయింపుదారులకు బొగ్గు, లిగ్నైట్ అన్వేషణ కోసం ఈ ఏజెన్సీలను నియమించడంలో ఎక్కువ ఎంపిక లభిస్తుంది. బొగ్గు గనిని నిర్వహించడానికి అన్వేషణ, భౌగోళిక నివేదికల తయారీ ముందస్తు అవసరాలు ఈ అన్వేషణ ఏజెన్సీలను చేర్చడం వలన ఏజెన్సీ లైసెన్స్ పొందడానికి గతంలో పట్టిన సుమారు ఆరు నెలలు తగ్గుతాయి.అధీకృత ప్రాస్పెక్టింగ్ ఏజెన్సీల సమూహాన్ని విస్తరించడం ద్వారా, ప్రభుత్వం ప్రైవేట్ రంగ వనరులను ఉపయోగించుకోవడానికి, అన్వేషణలో సామర్థ్యం, పోటీతత్వం, సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తుంది.

**ఈ కంపెనీలు గుర్తింపు పొందాయి.....** బొగ్గు అన్వేషణ,మైనింగ్ ప్రణాళిక,రూపకల్పనలో గుర్తింపు పొందిన ప్రైవేట్ కంపెనీల వివరాలు ఇవి . 1. ఇండియన్ మైన్ ప్లానర్స్ అండ్ కన్సల్టెంట్స్, కోల్‌కతా, పశ్చిమ బెంగాల్, 2. మ్యాట్రిక్స్ మైనింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, గుర్గావ్, హర్యానా, 3. యునైటెడ్ ఎక్స్‌ప్లోరేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, కోల్‌కతా, పశ్చిమ బెంగాల్, 4. మహేశ్వరి మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్, కోల్‌కతా, పశ్చిమ బెంగాల్, 5. నేచురల్ రిసోర్సెస్ డివిజన్ – టాటా స్టీల్ లిమిటెడ్, తూర్పు సింగ్‌భూమ్, జార్ఖండ్, 6. మైనింగ్ అసోసియేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, బుర్ద్వాన్, పశ్చిమ బెంగాల్, 7. జెమ్కో కాటి ఎక్స్‌ప్లోరేషన్ పి లిమిటెడ్, చంద్రపూర్, 8. సౌత్ వెస్ట్ పిన్నకిల్ ఎక్స్‌ప్లోరేషన్ లిమిటెడ్, గుర్గావ్, హర్యానా, 9. జియోటెక్నికల్ మైనింగ్ సొల్యూషన్స్, ధర్మపురి, తమిళనాడు, 10. నోబోమైన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, తూర్పు ఖాసీ హిల్స్, మేఘాలయ, 11. సుర్మైన్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఢిల్లీ, 12. కార్తికే ఎక్స్‌ప్లోరేషన్ అండ్ మైనింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, నాగ్‌పూర్, మహారాష్ట్ర, 13. మైనింగ్ టెక్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, అహ్మదాబాద్, గుజరాత్, 14. జెమ్స్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, రాంచీ జార్ఖండ్, 15. రెవాల్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, అహ్మదాబాద్, గుజరాత్, 16. జిఎంఎంసిఓ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్, హైదరాబాద్, తెలంగాణ, 17. సినర్జీ జియోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, నాగ్‌పూర్, మహారాష్ట్ర, 18. ఎపిసి డ్రిల్లింగ్ & కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్, నమ్మకల్, తమిళనాడులు ఉన్నాయి.

## నిమ్స్‌లో జర్నలిస్ట్ రవీందర్‌ను పరామర్శించిన మాజీమంత్రి అల్లోల

**త్వరగా కోలుకుని తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్ష**





**నిర్మల్, నవంబర్ 29 (ప్రజాజ్యోతి) :** ఆంధ్రజ్యోతి నిర్మల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మోకాలి చిప్ప శస్త్రచికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకున్నమాజీ మంత్రి అలోల్ల ఇంద్రకరణ్ రెడ్డి నిమ్స్ ఆసుపత్రిని సందర్శించి రవీందర్‌ను పరామర్శించారు. రవీందర్ ఆరోగ్య పరిస్థితి, శస్త్రచికిత్స వివరాల గురించి ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని, అడిగి తెలుసుకున్నారు. నిర్మల్ జిల్లాలో సీనియర్ జర్నలిస్టుగా, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడిగా రవీందర్ పాత్ర, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు.ఈ అయనమాట్లాడుతూ రవీందర్ త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షించారు.

## సోమవారం నుండే డిఇడ్ పరీక్షలు



**నిర్మల్, నవంబర్ 29 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు సోమవారం డిసెంబర్ 1 నుండి బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో డిఇడ్ మొదటి సంవత్సర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు. ఈ పరీక్షల కొరకు నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కస్బా యందు పరీక్ష కేంద్రాన్ని ఏర్పరచినట్టు వెల్లడించారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహించబడతాయని ఆలస్యమైతే అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఈ పరీక్ష నిర్వహణ గాను చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్, సిట్టింగ్ స్క్వాడ్ లతోపాటు ఇన్విజిలెటర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని వెల్లడించారు. పరీక్ష నిర్వహణ సమయంలో పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ,సమీపంలోని జిరాక్స్ సెంటర్లన్నీ మూసి వేయబడి ఉంటాయని తెలిపారు .సీసీటీవీ పోలీస్ బందోబస్తు మధ్య ఈ పరీక్షలు జరగనున్నాయని వెల్లడించారు.

## తొలి దశ నామినేషన్ల ప్రక్రియ ముగింపు

**మామడ నవంబర్ 30 (ప్రజాజ్యోతి) :** మామడ మండల వ్యాప్తంగా స్థానిక ఎన్నికల నామినేషన్ చివరి రోజు కావడం వల్ల శనివారం 5 లకు ముగియడంతో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి ఈ కార్యక్రమంలో నామినేషన్ స్వీకరణ ప్రారంభమైంది. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మద్దతుదారులు పెద్ద సంఖ్యలో చేరడంతో ఆ ప్రాంతాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. పలువురు అభ్యర్థులు మొదటి రోజునే నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ కి ఆఖరి రోజు కావడంతో అభ్యర్థుల అవసరమైన పత్రాలు, అఫిడవిట్, ఫీజులు పూర్తిచేసి సమర్పించడంలో కాస్త ఇబ్బందులను ఎదుర్కొన్నారు , సరైన సమయానికి బ్యాంకు ఖాతా, మొదలగు ధృవపత్రాలు అందుబాటు లేక కాస్త ఇబ్బందులు ఎదురైనప్పటికీ, అభ్యర్థులు అవసరమైన పత్రాలను సమర్పించి నామినేషన్ వేశారు. నిష్పక్షపాతమైన వాతావరణం ఉండేలా పోలీసు అధికారులు భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఓటు విలువైనదని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని అధికారులు, స్థానిక నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## శ్రీరాంపూర్ ఏరియాలో పదవీ విరమణ కార్మికులకు ఐఎన్టీయూసీ ఘన సన్మానాలు










**మంచిర్యాల, 29, నవంబర్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని మైన్స్, డిపార్ట్‌మెంట్స్‌లో శనివారం పదవి విరమణ పొందిన కార్మికులను ఐఎన్టీయూసీ యూనియన్ నాయకులూ ఘనంగా సన్మానించారు. ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు యూనియన్ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు నేతృత్వంలో కేంద్ర నాయకులు, బ్రాంచ్ నాయకులు, పిట్ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పదవీ విరమణ పొందుతున్న ప్రతి కార్మికునికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, స్వీట్ బాక్సులు అందజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెట్టి శంకర్రావు మాట్లాడుతూ, సుమారు 35 నుంచి 40 సంవత్సరాలపాటు తోటి కార్మికులతో కలిసి పనిచేసిన అనుబంధాన్ని, కలిసి నడిచిన అనుభవాలను, పరస్పర సహకారాలను, స్నేహబంధాలను ప్రేమతో స్మరించారు. సంస్థ అభివృద్ధిలో ప్రతి కార్మికుడు పోషించిన పాత్రను ఆయన ప్రశంసించారు. పదవీ విరమణ సమయంలో సహోద్యోగులను సన్మానించే ఈ మంచి సంప్రదాయాన్ని కార్మికులు కొనసాగించడం అభినందనీయమని, ఈ కార్యక్రమాలను శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్‌లో నిర్వహించిన యూనియన్ కేంద్ర కమిటీ, బ్రాంచ్ కమిటీ, పిట్ కమిటీ నాయకులు, సభ్యులకు శుభాభినందనలు తెలిపారు.

## ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో దీక్షా దివస్ వేడుకలు







**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 29 ప్రజాజ్యోతి :** కుమురం భీం ఆసిఫాబాద్ పట్టణంలోని తెలంగాణ భవన్‌లో, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం "దీక్షా దివస్" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొన్నారు. నాయకులు ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కె.సి.ఆర్. చిత్రపటానికి పాలాభిషేకం చేసి దీక్షా దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కె.సి.ఆర్. చేసిన నిరంతర ఉద్యమం, ప్రజలను ఏకం చేసి సాగించిన పోరాటం గురించి నాయకులు ప్రసంగించారు. కె.సి.ఆర్. చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రాష్ట్ర నిర్మాణంలో కీలక మలుపుగా నిలిచిందని వారు గుర్తుచేశారు. ఉద్యమంలో పాల్గొని బలిదానాలు చేసిన కుటుంబాలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా స్మరించారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శాసనబద్ధమైన గ్రామ పంచాయతీ ఎన్నికల దిశగా పటిష్ఠ అడుగులు

మహబూబ్ నగర్ నవంబర్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పి.ఓ (ప్రిజైడింగ్ ఆఫీసర్లు), ఓపి.ఓ (అసిస్టెంట్ ప్రిజైడింగ్ ఆఫీసర్లు)



నియామక ఉత్తర్వులను సంబంధిత అధికారులకు అందించి, కలెక్టర్ వారికి అక్‌నాలెడ్జ్‌మెంట్ తీసుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.
మొదటి ర్యాండమైజేషన్ ద్వారా పి.ఓ మరియు ఓపి.ఓల నియామక ఉత్తర్వులు రూపొందించామని, వాటితో పాటు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు ఫారం%–%14ను జత చేసి అందించాలని అధికారులు సూచించారు. అలాగే, పూరించిన ఫారం%–%14లను డిపిఓ కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈఓ మరియు ఇంచార్జి డిపిఓ వెంకట రెడ్డి, ఆర్డీ ఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్‌ల పరిశీలనలో వేగం

- క్లస్టర్ జీపీలను సందర్శించిన కలెక్టర్
- పద్ధతిగా ప్రక్రియ సాగాలని సూచనలు

మహబూబ్ నగర్ నవంబర్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత నామినేషన్‌ల దాఖలుకు శని వారం చివరి రోజు కావడంతో అభ్యర్థులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ నేపథ్యంలో నామినేషన్ కేంద్రాల పరిశీలన కోసం జిల్లా కలెక్టర్ ఫీల్డ్‌లో పర్యటించారు. శనివారం



మహబూబ్ నగర్ రూరల్ మండల పరిధిలోని ఫతేపూర్ క్లస్టర్ జి.పి.లో నామినేషన్‌ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఫతేపూర్, భవాని తండా, లాల్యా నాయక్ తండా, తువ్వగడ్డ తండా గ్రామాల సర్పంచ్ మరియు వార్డు సభ్య పదవుల కోసం అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించబడుతున్న పరిస్థితిపై రిటర్నింగ్ అధికారులతో మాట్లాడారు. తరువాత నవాబ్ పేట్ మండలంలోని క్లస్టర్–5లోని నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, నవాబ్ పేట్, పల్లె గడ్డ, దాయపంతులపల్లి, యన్మన్ గండ్ల గ్రామాల నుండి వచ్చిన అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణను సమీక్షించారు. నామినేషన్ కేంద్రంలో గుంపులుగా రాకుండా క్రమబద్ధమైన విధానంలో వ్యవహరించాలని రిటర్నింగ్ అధికారులు మరియు సహాయక అధికారులకు సూచనలు చేశారు. అనంతరం నవాబ్ పేట్ ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ సామాగ్రి నిల్వ, స్ట్రాంగ్ రూమ్ ను కూడా కలెక్టర్ పరిశీలించారు.

## 35 ఏళ్ల సేవకు గౌరవవందనం

- ఐఏఎస్ఐ మల్లయ్యకు పోలీసు శాఖ ఘన సన్మానం
- సేవకు మర్యాద.. నిబద్ధతకు నమస్కారం

మహబూబ్ నగర్ నవంబర్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) పోలీసు శాఖలో 35 సంవత్సరాల నిబద్ధతతో సేవలు అందించిన ఐఏఎస్ఐ మల్లయ్య రిటైర్మెంట్ సందర్భంగా



మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘన సన్మానం జరిగింది. జిల్లా ఎస్పీ దరావత్ జానకి స్వయంగా మల్లయ్యకు శాలువా అర్పించి, ఆయన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి మల్లయ్య కుటుంబ సభ్యులు కూడా హాజరై ఆయనను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆనందభాష్పాలు పెట్టిన మల్లయ్య, "ఈ గౌరవం నా జీవితంలో మరచిపోలేని క్షణం" అని చెప్పారు.
జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "రిటైర్మెంట్ అనేది ముగింపు కాదు, కొత్త జీవన అధ్యాయం మొదలు. కుటుంబంతో సమయాన్ని ఆస్వాదించాలి. ఆరోగ్య పరిరక్షణ కోసం వాకింగ్, యోగా, ధ్యానం రోజువారీ జీవితంలో భాగం కావాలి. శాఖ కోసం మీరు చూపిన నిజాయితీ, నిబద్ధత ప్రశంసనీయం" అని పేర్కొన్నారు. మల్లయ్య సేవలను గుర్తిస్తూ అదనపు ఎస్పీ ఎన్బీ రత్నం, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణా రెడ్డి, ఏఓ రుక్మిణి భాయి, డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ మగ్దూమ్ అలీ తదితర అధికారులు ఆయన భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.

# జై వీరాంజనేయ.. చలో మద్దిమడుగు క్షేత్రానికి

**కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా నామకరణం**
**ప్రకృతి ఒడిలో మద్దిమడుగు అంజన్న క్షేత్రం**
**వేలాదిగా తరలిరానున్న భక్తజనం**
**నేటి నుంచి బ్రహ్మోత్సవాలు నేటిప్రారంభోత్సవం**

నాగర్ కర్నూల్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
తెలంగాణ రాష్ట్రంలోనే నల్లమల్ల లోతట్టు ప్రాంతంలో స్వయంభుగా వెలసిన మహిమానితమైన మద్దిమడుగు అంజన్న క్షేత్రం నల్లమల్ల అంటేనే ప్రకృతికి పెట్టిన పేరు.. ఇదిలా ఉండగా నాగర్ కర్నూల్ జిల్లా లోని శ్రీశైలం –హైదరాబాద్ ప్రధాన రహదారిలో దట్టమైన నల్లమల్ల మన్ననూర్ గ్రామం నుంచి 52 కిలోమీటర్ల దూరంలో దివ్య మహిమాన్విత స్వయంభుగా వెలసిన, మద్దిమడుగు క్షేత్రం పక్షుల కిలకిల రావాల సవ్వడిలో అడవి తల్లి సోయగాల మధ్య పురుడు పోసుకున్న కృష్ణమ్మ నది చింతన, పచ్చని చెట్టు ఎత్తైన కొండలు అనేక జంతువుల పక్షుల దృశ్యాల సవ్వడి.. మధ్య భక్తులకు ఆకట్టుకునే ప్రకృతి రమణీయ దృశ్యాల మధ్య అంజన్న స్వామి స్వయంభుగా కొలువుదీరి,.. భక్తులకు కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా ప్రసిద్ధి గావించిన మద్దిమడుగు పుణ్యక్షేత్రం పై ప్రత్యేక కథనం అందిస్తున్న ప్రజా జ్యోతి జాతీయ దినపత్రిక





బ్రహ్మోత్సవాల ప్రత్యేకతలు ఇలా నవంబర్ 30 నుంచి డిసెంబర్ 4 వరకు అంగరంగ వైభవంగా జరిగే మద్దిమడుగు బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజు ఉదయం సాయంత్రం వివిధ ఆకర్షణలతో సంస్కృతిక కార్యక్రమాలతో పాటు పూజలు అంకురార్పణ, రుద్ర హోమం, చండీ యాగం,మహా మంగళహారితో పాటు వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం దివ్య వైవిధ్యమైన లాంటి కార్యక్రమాలు ఆచరింపబడతాయి. రెండవ తేదీన కనుల పండుపండువగ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం మూడవ తేదీన సీతారాముల కళ్యాణ వైభోగం అంగరంగ వైభవంగా జరపడం నాలుగో తేదీ నాడు హనుమాన్ మహాపొడి పూజ తదనంతరం అంజనేయ స్వామికి 108 కలశములచే శతకల స్నానం గావించడం ప్రత్యేకతలుగా భావించవచ్చు
ప్రత్యేకతలుగా భావించవచ్చు అంజన్న మహిమల విశిష్టతలు ఎంతో నిష్టతో అంజన్న స్వాములు అర్ధమండలం మండలం మాలధారణ చేయడం.. మాలధరణ చేసిన స్వాములకు అంజన్న భక్తులు కోరిన తమ కోరికలను తీర్చే కొంగుబంగారంగా అంజన్న మహిమల విశిష్టతలుగా భావించవచ్చు. భక్తులకు దీర్ఘకాలంగా ఉన్న వివిధ రకాల రోగాలు కూడా మటుమాయడం అవుతాయని భక్తులు మద్దిమడుగు అంజన్న మహిమాలని విశ్వసిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు మౌలిక వసతుల కల్పన బ్రహ్మోత్సవాల సందర్భంగా దర్శనానికి 60 వేల నుండి 70 వేల వరకు భక్తులు రానున్నారని ఆలయ ఈవో బి రంగాచార్యులు, ఆలయ మాజీ చైర్మన్ డి రాములు నాయక్ పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం మొబైల్ టైలయిడ్స్ త్రాగునీళ్ళ కోసం ప్యూరిఫైడ్ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి గంటకు 1000 లీటర్ల నీళ్లను శుద్ధి చేసే సామర్థ్యం గల ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వచ్చిన స్వాములకు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయడం





జరిగిందన్నారు. భక్తులకు క్యూలో నిలబడే విధంగా వసతులు . భక్తులు అన్ని సౌకర్యాలను వినియోగించుకోవాలని ఆలయ ఈవో బి రంగాచార్యులు భక్తులకు స్వాములకు విజ్ఞప్తి చేశారు.

## దివ్యాంగులను ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారు:అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల నవంబర్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
దివ్యాంగులు మనోధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో ఉంటారని,వారిని ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శనివారం మహిళా,శిశు, దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గద్వాల ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు.దివ్యమైన అవకాశం ఉన్నవారే దివ్యాంగులని, భగవంతుడు తమకు ఏదో లోటు ఇచ్చాడని భావించకూడదన్నారు. అంతర్జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన దివ్యాంగుల జీవిత చరిత్రల పుస్తకాలు చదివితే,స్ఫూర్తినిచ్చే వీడియోలు చూడడం ద్వారా ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ క్రీడలను తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని దివ్యాంగులను సైతం ప్రోత్సహిస్తూ ఈ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో శారీరకంగా దృఢంగా ఉండడమే కాక,మానసికంగా చురుగ్గా ఆలోచించేందుకు అవకాశం ఉ ఒదన్నారు.ఉత్సాహంగా ఉన్నవారికి మంచి ఆలోచనలు వస్తాయని,ఫలితంగా వారి విధుల్లో ప్రతిభ చాటడమే కాక సమాజ అభివృద్ధికి కృషి చేస్తారన్నారు. జిల్లాలో మూడు నైబర్హుడ్ కేంద్రాలు ఏర్పాటు



చేశారని ఇక్కడ శారీరకంగా,మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యక్తులకు అవసరమైన చికిత్స అందించటమే కాక ఇతర సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు.దివ్యాంగులు ఏ విషయంలోనూ తక్కువ కాదని ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు అభ్యసించాలని,అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడల్లో ప్రతిభ చాటినవారు రాష్ట్రస్థాయిలోనూ గెలుపొంది జోగులాంబ గద్వాల ఖ్యాతిని ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు.అనంతరం క్యారమ్స్,చెస్,జావిలిన్ త్రో,షాట్ పుట్,రన్నింగ్ పోటీలను అధికారులు ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో డిఎస్పి మొగిలయ్య,జిల్లా సంక్షేమ అధికారిని సునంద,విద్యా శాఖ అధికారిని విజయలక్ష్మి,డివైఎస్ఓ కృష్ణయ్య,డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి,డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాసులు,డిసిపిఓ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సంస్థల పదవుల వేలంపాట నిరోధించేందుకు ప్రజలకు అవగాహన

గద్వాల నవంబర్ 29(ప్రజా జ్యోతి ప్రతినిధి):
గ్రామ పంచాయతీ సంస్థల ఎన్నికల్లో ఆయా పదవుల వేలంపాటతో ఏకగ్రీవాలను నిరోధించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కొన్ని గ్రామపంచాయతీలలో నామినేషన్ వేసేందుకు ముందుకు వచ్చే అభ్యర్థులను కొందరు ప్రలోభాలకు గురిచేయడం,బల ప్రయోగం చేయడం ద్వారా ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఎన్నుకోవాలనుకోవడం చట్టరీత్యా నేరమన్నారు.మొదటి విడత ఎన్నికలు జరిగే ఆయా మండలాల్లోని కొన్ని గ్రామాల్లో సర్పంచి పదవులకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు మీడియాలో కథనాలు వచ్చాయన్నారు.ఈ నేపథ్యంలోనే ఎన్నికల చట్టం, భారతీయ శిక్షాస్మృతి కింద



ఇలాంటి చర్యలను ఎన్నికల నేరాలుగా పరిగణిస్తూ అనైతిక చర్యల నిరోధానికి తగిన యంత్రాంగాన్ని నియమించి ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా మండలాల్లోనీ ఎంపీడీవోలు,ఎమ్మార్వోలు,పోలీస్ శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి అనైతిక ఏకగ్రీవాలను నిరోధిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడత ఎన్నికలు జరిగే గద్వాల,ధరూర్,కేటీ దొడ్డి, మల్దకల్ మండలాల్లోనీ పలు గ్రామాల్లో ఇప్పటికే కొంతమంది స్వప్రయోజనాల కోసం ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసేలా వేలంపాటల ద్వారా సర్పంచి పదవులను నిర్ణయించడం అనేది తీవ్రమైన చర్యగా



కలెక్టర్ పేర్కొన్నారు.ఆయా గ్రామ పంచాయతీల్లో పలుకుబడి కలిగిన అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజెంట్లు లంచాలను ఇవ్వడం,తమ పలుకుబడి ఉ పయోగించడం వంటి సంఘటనలను జిల్లా ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణిస్తున్నట్లు చెప్పారు.ఇప్పటికే గద్వాల మండలం పరమాల,నల్ల దేవునిపల్లి,కొండపల్లి గ్రామ పంచాయతీలతో పాటు మల్దకల్ మండలం నీలిపల్లి,గట్టు మండలం మిట్టదొడ్డి,కేటీ దొడ్డి మండలం చింతలకుంట,రంగాపురం, ఉమిత్యాల తండా గ్రామపంచాయతీలకు సర్పంచ్ పదవులను వేలంపాట ద్వారా అమ్ముకున్నట్లు వచ్చిన ఆరోపణలను దృష్టిలో ఉంచుకొని ఆయా మండలాల ఎన్నికల అధికారులు వివిధ గ్రామాల్లో పర్యటించినట్లు తెలిపారు.అక్కడ ఓటర్లు,గ్రామ పెద్దలతో ఏకగ్రీవ వేలంపాట విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారనీ పేర్కొన్నారు.అభ్యర్థులను భయపెట్టడం,వేలంపాట ద్వారా పదవులను ఎన్నిక చేయడం వంటివి తమ గ్రామ పంచాయతీలలో చేయలేదని గ్రామస్తులు ఎన్నికల అధికారులకు తెలిపినట్లు చెప్పారు. అప్రజాస్వామికంగా వ్యవహరించిన ఘటనలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మరో రెండు విడతల్లో జిల్లాల్లోనీ పలు మండలాలకు సంబంధించి గ్రామపంచాయతీలలో ఎన్నికలు జరగాల్సి ఉన్నందున ఆయా గ్రామాల పెద్దలు,ఓటర్లు వేలం పాట పదవులను ప్రోత్సహించరాదన్నారు.
ఎమ్మార్వోలు,ఎంపీడీవోలు, ఎస్ఐలతో కూడిన తమ ఎన్నికల యంత్రాంగం ఇటువంటి అనైతిక పదవుల ఎంపికపై నిఘా ఉంచుతుందని,బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.సర్పంచ్ పదవుల వేలంపాట ఏకగ్రీవాలకు ప్రోత్సహించిన వారికి అపరాధంగా జరిమానా విధించడమే కాక ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష లేదా రెండు విధించవచ్చు అన్నారు.అపరాధము చేసిన వ్యక్తి ఆరు సంవత్సరాలపాటు ఎన్నికలలో పోటీ చేయడానికి కూడా అనర్హులు అవుతారని తెలిపారు.

## యువత భద్రతపై పోలీసుల దృష్టి

- జడ్చర్లలో భారీ అవగాహన కార్యక్రమం
-సైబర్ మోసాలు, మత్తుపదార్థాలు, బాల్యవివాహాలపై విద్యార్థులకు కీలక సూచనలు

మహబూబ్ నగర్ నవంబర్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు జడ్చర్లలో యువత రక్షణ, సామాజిక భద్రత లక్ష్యంగా ఒక విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జడ్చర్ల పద్మావతి కాలనీ సన్‌రైజ్ హైస్కూల్‌లో సురక్ష కళాబృందం, ఏ హెచ్ టి యు , షి టీం, థర్మో కేబుల్ లిమిటెడ్ మరియు శ్రీరామ్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జడ్చర్ల ఎస్సై అక్షయ్ దీప్ మాట్లాడుతూ "చదువు, క్రమశిక్షణ, అవగాహన ం ఇవే భవిష్యత్తు బాట" అని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. సైబర్ నేరగాళ్ల పద్ధతులు, క్యూ ఆర్ కోడ్ కోడ్ మోసాలు, ఓ టీ పీ




మోసాలు, లక్కీ డ్రా పేరుతో జరుగుతున్న వంచనలపై విద్యార్థులకు అవగాహన కల్పించి, బాధితులు వెంటనే 1930 లేదా 8712659360కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కళాబృంద సభ్యులు మత్తుపదార్థాల దుష్ప్రభావాలను నాటికల రూపంలో వివరించారు. మహబూబ్ నగర్‌ను గంజాయి రహిత జిల్లాగా మార్చాలన్న జిల్లా ఎస్పీ లక్ష్యంను విద్యార్థులకు తెలియజేశారు. అనుమానాస్పద సమాచారం కోసం %ఎతీబస్త్రటతీవవఎఎతీ.జూశీశ్రీఱఎవఎస్త్రఖఱశ్రీ.ఎశీఎ% లేదా 8712659360కి సమాచారం ఇవ్వాలని కోరారు. షి టీం సభ్యులు మాట్లాడుతూ బాల్యవివాహాలు, మహిళలపై వేధింపులు, అత్యాచారాలపై జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తున్నామని, ఫిర్యాదులకు 1098 లేదా 8712659365 నెంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. ఏ హెచ్ టి యు ఇన్‌చార్జి సుజాత మాట్లాడుతూ మాయమాటలతో జరిగే మానవ అక్రమ రవాణా ప్రమాదాలపై హెచ్చరిస్తూ, వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కుమార్, పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల భద్రతపై నిఘా పెంచిన పోలీసులు

- సమస్యాత్మక కేంద్రాల్లో ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణ
- శాంతియుత ఎన్నికలకే ప్రాధాన్యం

మహబూబ్ నగర్ నవంబర్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ) స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల చివరి రోజు నేపథ్యంలో, మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి రూరల్ మండల పరిధిలోని గాజులపేట, కోడూరు గ్రామాల నామినేషన్ కేంద్రాలు మరియు సమస్యాత్మకంగా గుర్తించబడిన పోలింగ్ స్టేషన్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది విధినిర్వహణ, ప్రజల రాకపోకలను పరిశీలించి, కేంద్రం వద్ద గుంపులు ఏర్పడకుండా కఠినంగా వ్యవహరించాలని



సూచించారు. ఎస్సై విజయ్ కుమార్‌కు ఎస్పీ కీలక సూచనలు చేశారు. కేంద్ర పరిసరాల్లో నిరంతర పర్యవేక్షణ, అనుమానాస్పదులపై ఇంటెలిజెన్స్ సేకరణ, బలగాల సమర్థ వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించాలని సూచించారు. గ్రామాల్లో స్థానికులతో మాట్లాడిన ఎస్పీ, ఎన్నికల ప్రక్రియలో పోలీసుల పాత్రపై వారి అభిప్రాయాలు, అంచనాలు తెలుసుకున్నారు. "ప్రతి ఓటరు భయం లేకుండా ఓటు వేయాలన్నదే మా లక్ష్యం" అని ఆమె స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రాల్లో డ్యూటీలో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ "శాంతి భద్రతలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి" అని సూచించారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ సాఫీగా, నిష్పక్షపాతంగా సాగేందుకు జిల్లా పోలీసులు నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## వాగ్దేవి కాలేజిలో అవేర్నెస్ ఆన్‌హెచ్‌పివి వ్యాక్సిన్ అండ్ వ్యాక్సిన్ డ్రైవ్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 29, (ప్రజాజ్యోతి) :** హన్మకొండ నగరంలోని ప్రముఖ వాగ్దేవి విద్యాసంస్థల వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో "అవేర్నెస్ ఆన్‌హెచ్‌పివి వ్యాక్సిన్ అండ్ వ్యాక్సిన్ డ్రైవ్" 29 నవంబర్ 2025న నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కే.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్, వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ అధ్యక్షతన ప్రముఖ డాక్టర్ సుమిత్ర తిప్పని గారు, ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, ఆరేపల్లి,వరంగల్ రిసోర్స్ పర్సన్‌గా హాజరై విద్యార్థులకు వివిధ రకాల క్యాన్సర్లు, అందులో సర్వికల్ క్యాన్సర్, హెచ్‌పివి వ్యాక్సిన్ విద్యార్థులలో ఎందుకు అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటుందో ఎంతో విపులంగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించినందుకు ఫార్మా.డీ విభాగాధిపతి డాక్టర్ బి.ఎస్. శరవణభవ, ఫార్మకాలజీ విభాగాధిపతి డా.ఇ.వెంకటేశ్వ ర్లును వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చిరంజీవి, డాక్టర్ ఎస్. పావని, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ పి. గిరిజ, డాక్టర్ ఎం.మాధవి, ఎం.సుమలత, శృతి డాక్టర్ స్నేహప్రియ, డాక్టర్ మేఘన మరియు ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులను మరియు ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ఆరేపల్లి వరంగల్‌లో సేవలందిస్తున్న బ్రాహ్మణి, తేజస్వి, ఇతర సిబ్బందిని డా. కె.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్, వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, వాగ్దేవి విద్యాసంస్థల సెక్రటరీ కం కరస్పాండెంట్ డాక్టర్ సి.హెచ్. దేవేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సి.హెచ్. వాహినీ దేవిలు అభినందించారు.

# బాల్య వివాహాలు చట్ట విరుద్ధం

- పురోహితులకు అవగాహన కార్యక్రమం
- జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి
- తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగుల జేఏసి చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ




**హనుమకొండ నవంబర్ 29 (ప్రజాజ్యోతి) :** బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, బాల్య వివాహ నిర్మూలనలో పురోహితుల పాత్ర కీలకమని జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అన్నారు, శనివారం రోజున హన్మకొండలోని బ్రాహ్మణ భవన్ లో బాల్య వివాహాల నిర్మూలన కోసం జిల్లా బాలల పరిరక్షణ విభాగం (మిషన్ వాత్సల్య) షేర్ స్వచ్ఛంద సంస్థ, జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ సమన్వయంతో అవగాహన కార్యక్రమం జిల్లా బాలల పరిరక్షణ ఇంచార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి హాజరైన జయంతి పద్దెనిమిది సంవత్సరాలలోపు ఉన్న అమ్మాయికి,ఇరవై ఒకటి సంవత్సరాలలోపు వారికి పెళ్లి చేస్తే ఇరువురు కుటుంబాల వారికి బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం చట్ట పరమైన చర్యలుంటాయని అన్నారు.ఆడపిల్లలకు మూడు ముళ్ళతో భవిష్యత్ నాశనం చేయవద్దని, చదువు, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో వారు రాణించుటకు కృషి చేయాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగుల జేఏసి చైర్మన్,వేయి స్థంభాల దేవాలయం ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిర్మూలన కోసం అర్చక సమాఖ్యతో పాటు పురోహితులు అనేక విధాలుగా అవగాహన సదస్సులు నిర్వ హిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాలలోని పురోహితులు సైతం సహరిస్తున్నారని అయితే వయసు దృవీకరణకు చాలా మంది ఆధారు కార్డు తీసుకువస్తే నిరాకరించి, పుట్టిన తేది సర్టిఫికెట్ మాత్రం సంబంధిత జనన మరణ అధికారి, లేదా సంబంధిత పాఠశాల హెడ్ మాస్టర్ ఇచ్చిన వాటిని మాత్రమే పరిగణలోకి తీసుకొని వివాహాలు చేయాలని, ఆ దిశలో కృషి చేయుటకు దేవాదాయ శాఖ దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్ మాట్లాడుతూ బాల్య వివాహ నిర్మూలన కోసం హనుమకొండ జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని పురోహితులు, పాస్టర్లు, ఖాజిలు మత పెద్దలతో కలిసి బాల్య వివాహాల నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, హనుమకొండ తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు వరయోగుల శ్రీనివాస స్వామి, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, షేర్ స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ టి శిరీష, సోషల్ వర్కర్ ఎం శ్రీనివాసులు, షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బి జ్ఞానేశ్వరి, బి జమున, ఈ చామంతి, బి జగన్ పలు దేవాలయాల ప్రధాన అర్చకులు పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని

- 30 మంది లబ్ధిదారులకు రూ.11,59,500/-





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 29, (ప్రజాజ్యోతి) :** సీఎం సహాయ నిధి కింద ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఉపశమనంగా ప్రభుత్వం అందిస్తున్న సహాయంలో భాగంగా శనివారం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 30 మంది లబ్ధిదారులకు రూ.11,59,500 చెక్కులను అందజేశారు. చికిత్స ఖర్చులు, అత్యవసర ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, ఆర్థిక భారాలు వంటి కారణాలతో దరఖాస్తు చేసిన వారికి ప్రభుత్వం ఈ సహాయాన్ని మంజూరు చేసిందని. లబ్ధిదారుల ప్రతి ఫైల్‌ను వ్యక్తిగతంగా పరిశీలించి, త్వరితగతిన మంజూరు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ప్రభుత్వం అండగా నిలబడటమే ముఖ్యమని చెప్పారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం, గృహ భద్రత వంటి అంశాల్లో చిన్న సహాయం కూడా పెద్ద మార్పు తీసుకురాగలదని అన్నారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల పరిష్కారానికి మరింత శ్రద్ధ చూపుతున్నామని, అవసరమైన వారందరికీ ఈ నిధి సకాలంలో చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

## కేసీఆర్ ఆమరణ దీక్షకు 16 ఏండ్లు

- తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజు
- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 29, (ప్రజాజ్యోతి) :** దీక్షా దివాస్ సందర్భంగా హన్మకొండలోని కాలేజీ సెంటర్ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కాసేపు మౌనం వహించి అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళర్పించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కాళోజీ నారాయణ రావు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాటాడుతూ దీక్షా దివాస్ తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన చారిత్రక రోజు కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే పోరు రణ నినాదంతో తెలంగాణ స్వరాష్ట్రం కోసం 16 ఏళ్ల క్రితం ఉద్యమ నేత, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధకుడు, కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష దిగిన రోజు నేటి ఈ దీక్షా దివాస్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

గుంపెల్లి మునీశ్వర్ : సివిల్ సప్లై రాష్ట్ర అధ్యక్షులు




**నర్సంపేట నవంబర్ 29 (ప్రజాజ్యోతి) నవంబర్ 29 :** 2025 శనివారం రోజున సివిల్ సప్లై గోదాము ప్రాంగణ0 లో బక్కెర కిషోర్ అధ్యక్షతన హమాలి కార్మికుల సమావేశం ఏర్పాటు చేయగా సివిల్ సప్లై రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని సివిల్ సప్లై అమాలి కార్మికులను ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రేట్లు పెంచే ఆనవాయితిగా 2025 డిసెంబర్ తో ముగుస్తున్నందున రేట్లు అగ్రిమెంట్ అమాలి కార్మికులకు క్వింటానికి 45 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ప్రభుత్వ డిమాండ్ చేశారు అదేవిధంగా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పని టైం లోపల ప్రమాదాలు జరిగినట్లయితే కార్మికుల యొక్క కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉన్నందున ప్రభుత్వాన్ని కోరడమైనది.కార్మికులు రాష్ట్ర మొత్తం మీద నూతన గోదాము నిర్మించి అమాలి కార్మికులకు పని భద్రత కలిగించాలని వారికి గుర్తింపు కార్డులు ప్రభుత్వం కల్పించాలని అదేవిధంగా కార్మికులను పనిచేసే చోట మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు ఖమ్మంలో జరిగే సిపిఐ పార్టీ 100 సంవత్సరాల శ్వేత జయంతి ఉత్సవాలకు కార్మికులు మరి ప్రజలు పార్టీ అభిమానులు పాల్గొని శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ ఇల్లందుల సాంబయ్య, నర్సంపేట సివిల్ సప్లై గోదాం మేస్త్రి బక్కెర కిషోర్ తుప్పది వీరస్వామి బయటి ఐలయ్య కావడి మల్లయ్య తుప్పది కుమార్ రాయరాకుల సతీష్ దేవుళ్ల పెల్లి అనిల్ ముద్ర బోయిన మహేందర్ కొలువుల సాంబయ్య గండమాలయాక స్వామి చిలువేరు బాబు తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితుల సమస్యలపై కిషన్ రెడ్డికి వినతిపత్రం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 29, (ప్రజాజ్యోతి) :** కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారంపై కీలక అభివృద్ధి చోటుచేసు కుంది. భూ నిర్వాసితుల సంఘం నాయకులతో కలిసి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి, ఇప్పటి వరకు నెరవేరని భూ నిర్వాసితుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బిజెపి రాష్ట్ర నాయకులు, పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ డా. పగడాల కాళీ ప్రసాద్ రావు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డా. కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ "టెక్స్టైల్ పార్క్ పేరుతో తమ భూములన్నీ అప్పగించిన రైతులు ఇప్పటికీ న్యాయం కోసం ఎదురు చూస్తున్నారు. వీరి కోరికలు, హక్కులు అమలు కావడం ప్రభుత్వ బాధ్యత. రైతులకు పరిహారం మరియు వాగ్దానాలన్నీ నెరవేర్చాలని కేంద్రం తరఫున చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం" అని పేర్కొన్నారు.కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు బూర్గుల యుగేందర్, హంగీరిగే నర్సింగరావు, పాకిడే నరసింగరావు తదితర రైతులు కూడా భూ సమస్యల తీవ్రతను వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్, జిల్లా కార్యదర్శి కూతురు రాజు, జక్క చేరాలు మాధవరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)సంపత్ రావు





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని ములుగు జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంపత్ రావు అన్నారు. ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. రిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలన్నారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి మండలంలోని గ్రామ పంచాయతీలను క్లస్టర్లను ఏర్పాటుచేసి ఒక రిటర్నింగ్ అధికారి,సహాయ రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకత్వాలు రిటర్నింగ్ అధికారుల కరదీపికలో సవివరంగా ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దానికనుగుణంగా విధులు నిర్వర్తించాలన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని, నామినేషన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డుపై స్వీకరించిన అభ్యర్థుల నామినేషన్ పత్రాల జాబితా, స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని,నామినేషన్ పత్రాల పరిశీలన,ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల కారణం తెలపాలని, నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని,అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని,పోటీ చేయు జాబితా,గుర్తులుకేటాయింపు, ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందన్నారు.ఏరోజుకు ఆరోజు టి పోల్ సాఫ్ట్ వేర్‌లో ఆర్ఓలు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు,మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీక్ష దివాస్ తెలంగాణ అమరవీరులకు నివాళులు

- కెసిఆర్ త్యాగమే నేటి తెలంగాణ.
- బిఆర్ఎస్ నాయకులు





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 29, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకమైన 2009 కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షను పురస్కరించుకుని, హనుమకొండ నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహం వద్ద దీక్షాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన చారి, రాజ్యసభ మాజీ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంత రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకులు అమరవీరులకు నివాళులర్పించి, తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పోషించిన త్యాగం, నాయకత్వాన్ని స్మరించారు. మధుసూదన చారి మాట్లాడుతూ "తెలంగాణ కోసం ప్రాణాలకే తెగించి పోరాడిన వీరుడు కేసీఆర్ 14 ఏళ్ల ఉద్యమంతో స్వరాష్ట్రాన్ని సాధించారు" అన్నారు. కెప్టెన్ లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ "కేసీఆర్ పోరాటం వల్లనే తెలంగాణ వాస్తవమైంది. 2009 దీక్ష తెలంగాణ ప్రజలను ఒక్కటిచేసింది" అన్నారు. వినయ్ భాస్కర్ మాట్లాడుతూ"కేసీఆర్ నేతృత్వం వల్లే తెలంగాణ అభివృద్ధి దిశగా దూసుకెళ్లింది. నేటి కాంగ్రెస్ పాలన ప్రజలకు ఇబ్బందులు మాత్రమే తెస్తోంది" అని విమర్శించారు. దీక్షాదినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నాయకులు మరోసారి ప్రజల్లో నాటారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్,వార్డు మెంబర్ల పదవులను వేలం వేయడం వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలను పూర్తిగా స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల్లో నామినేషన్ సమయంలో బెదిరింపులు, దౌర్జన్యం, లంచాలు, సర్పంచ్/వార్డు పదవులకు ఏకగ్రీవాలకు వేలం వంటి అనైతిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని,ఎన్నికలు నిస్పక్ష పాతంగా నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 171-ఏ ప్రకారం ఎన్నికలలో అక్రమప్రవర్తనలు, సెక్షన్ 171-బి ప్రకారం లంచ గొండితనం,సెక్షన్ 171-సి ప్రకారం ఓటర్లపై అనుచిత ప్రభావం లేదా బెదిరింపులు ఎన్నికల నేరాలుగా పరిగణించబడతాయని అన్నారు. వీటికి సెక్షన్ 171-ఈ, 171-ఎఫ్ ప్రకారం ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించవచ్చు, అలాగే అనైతిక చర్యలకు పాల్పడిన వారు ఆరు సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనరులవుతారని తెలిపారు. పదవులను వేలం వేయడం, లంచగొండితనం, అనుచిత ప్రభావం వంటిది ఎవరైనా నామినేషన్ లేదా ఉపసంహరణ సమయంలో అడ్డంకులు సృష్టించినా, బెదిరింపులు చేసినా, డబ్బు లేదా ఇతర ప్రలోభాలకు గురిచేసిన లేదా పదవులను వేలం వేస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. అలాగే సంబంధిత ఎన్నికల అధికారులు ఇలాంటి చర్యలపై నిఘా ఉంచాలని అన్నారు.రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలను ఖచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు భయపడకుండా, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఇద్దరు మహిళా నేతలపై వెటు వేసిన కాంగ్రెస్ పార్టీ

**నర్సంపేట నవంబర్ 29 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి తక్కళ్లపెల్లి ఉమా -లను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ గత కొన్ని రోజులుగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజినీ భారతి, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి మాజీ వార్డు సభ్యులు తక్కళ్లపెల్లి ఉమా లను, నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి నేడు బహిష్కరిస్తున్నట్టు ప్రకటించిన నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మాట్లాడుతూ నేటి నుండి వీరికి కాంగ్రెస్ పార్టీతో గాని, పార్టీ కార్యకలాపాలకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమ నేత కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టిన చారిత్రక దినం..



**నర్సంపేట నవంబర్ 29 (ప్రజాజ్యోతి) :** బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో" అని నినదించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు ఇది. తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన ఒక అపూర్వ ఘట్టం, యావత్ తెలంగాణ ప్రజలని, తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలను ఏకం చేసిన దీక్ష తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్ష దివస్ నిలుస్తుంది.

### తెలంగాణ ఉద్యమం మలుపు తిప్పిన రోజు

2009 నవంబర్ 29వ తేదీన భారత రాష్ట్ర సమితి (అప్పటి టీఆర్ఎస్) అధ్యక్షులు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి, స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసింది. దీక్షకు వెళ్లే ముందు "తెలంగాణ వచ్చుడో – కేసీఆర్ సచ్చుడో" అనే తెగింపుతో చేపట్టిన ఈ దీక్ష సబ్బండ వర్గాల తెలంగాణ ప్రజలను ఏకం చేసింది. సమగ్ర భారత దేశ రాజకీయ వ్యవస్థను కదిలించి, దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చింది.కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి, మెప్పించి.. కులాలకు, మతాలకు అతీతంగా అందరినీ కలిపిన సందర్భం దీక్షా దివస్ ప్రత్యేక తెలంగాణ కళ కలగానే మిగిలిపోతుందేమో అన్న సమయంలో, అమరవీరుల నెత్తురుతో వారి త్యాగాలతో తెలంగాణ నేల తడిసి



ముద్దవుతున్న సమయంలో ఎత్తిన జెండా విడవకుండా, పదవులను గడ్డి పోచాల్లా విసురుతూ తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర నినాదం ఇంకా బలంగానే ఉందని అనేకసార్లు నిరూపించి త్యాగాలకు త్రొవ్వచూపిన తీరు చరిత్ర పుటల్లో పదిలం పదిలం.. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్,పట్టణ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,జిల్లా నాయకులు, మాజీ కాన్సిలర్లు,పట్టణ కమిటీ బాధ్యులు,అనుబంధ సంఘాల నాయకులు,యూత్ నాయకులు,మహిళా అధ్యక్షురాలు,మహిళా కమిటీ బాధ్యులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్ధులను గెలిపించండి

## సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగారపు పాండు

**హుజూర్ నగర్, నవంబర్ 29(ప్రజాజ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు పిలుపునిచ్చారు. శనివారం అమరవీరుల స్మారక భవనంలో మండల కమిటీ సమావేశానికి విచ్చేసి ఆయన మాట్లాడారు ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం నిరంతరం అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించిన వారు అవుతారని అన్నారు. ఇండ్లు ఇండస్థలలు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర బోనస్ చెల్లించాలని వ్యవసాయ సీజన్లో రైతులకు కావలసిన



ఎరువులన్నీ సొసైటీల ద్వారా అందుబాటులో నుంచి విపత్తులు ఏర్పడినప్పుడు నష్టపోయినటువంటి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని గ్రామాలలో ప్రజల మధ్య సోదరి ఐక్యభావం ఏర్పడాలని గ్రామాల అభివృద్ధి జరగాలని గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం ఆర్టిసి బస్సులను గ్రామంలోకి వచ్చే విధంగా వీటితోపాటు ప్రజల సౌకర్యాలు కొరకు నిరంతరం పోరాటం చేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను ఆదరించాలని ప్రజలను కోరినారు ఉపాధి హామీ ఉన్న ప్రతివారికి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని రోజువారి కూలి 700 రూపాయలు ఇవ్వాలని ప్రతి గ్రామంలో ప్రభుత్వ వైద్యశాలలు మరియు పశువుల వైద్యశాలలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను ఆదరించి గెలిపించవలసిందిగా కోరినారు వాతావరణం పరిస్థితులకు అధిక వర్షాలకు పంటలు నష్టాలు వాటిల్లినప్పుడు రైతులకు రైతు భరోసా కల్పించే పంటల భీమా పథకాన్ని ప్రభుత్వమే భీమా చెల్లించి నష్టపోయిన సమయంలో సాగులో ఉన్న రైతులకు వెంటనే అందేటట్లు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం మండల కార్యదర్శి పోసనబోయిన ,హుస్సేన్ మండల కమిటీ సభ్యులు తంగెళ్ల .వెంకట చంద్ర పిన్నపరెడ్డి .వెంకటరెడ్డి చందాల. బిక్షం షేక్ .ఖాసిం సిద్దుల. వెంకటయ్య ఎల్లంశెట్టి. వీరస్వామి మాదూరి. నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా ప్రజావాణి రద్దు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, నవంబర్ 29(ప్రజాజ్యోతి ప్రతినిధి):**



గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 17 వరకు గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని అప్పటివరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని, అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదులు సమర్పించేందుకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.

# మారుజోడు సిద్దేశ్వరును గెలిపించాలి

## సీపీఐఎంఎల్ జిల్లా కార్యదర్శి జనార్ధన్

**ఆలేరు, నవంబర్ 29, ప్రజాజ్యోతి:** ప్రజలను మభ్యపెట్టి అనేక ఆశలకు ప్రలోభాలకు గురిచేసి అంగు ఆర్భాటంతో హల్చల్ చేస్తూ గెలవాలని చూస్తున్నారని ప్రజలు వీరి ఆశలకు




గురి కావద్దని తాత్కాలిక ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇలాంటి మోసాలకు అవినీతి అక్రమాలకు పాల్పడని గ్రామ అభివృద్ధి చేయంగా పనిచేసే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థి కామ్రేడ్ మారుజోడు సిద్దేశ్వరుని గెలిపించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సారాజిపేట గ్రామంలో టంగుటూరు గ్రామ సర్పంచ్ సిపిఐ ఎంఎల్ అభ్యర్థిగా మారిజోడు సిద్దేశ్వర్ నామినేషన్ వేసి ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సహదేవ్ అడివయ్యా మాజీ సర్పంచ్ సమరసింహారెడ్డి, సీత, పద్మ సుదర్శన్, నాగరాజు ,సిద్ధులు, ఉదయ్, వీరమల్లు, చంద్రయ్య, నర్సింగారావు, బాలరాజు ,కుమార్ శ్రీను రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు

**తుంగతుర్తి, నవంబర్ 29,(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో తుంగతుర్తి మండల కేంద్రం నుండి భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మల్లెపాక సాయిబాబా వార్డు సభ్యుల



నామినేషన్ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వర రావు బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రావు, సంకినేని వరుణ్ రావు హాజరయ్యారు. సందర్భంగా సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి బిజెపి పార్టీతో నరేంద్ర మోడీ నాయకత్వంలో సాధ్యమవుతుందని అన్నారు. పేద కుటుంబానికి చెందిన మల్లెపాక సాయిబాబాకు ఓటు వేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు తుంగతుర్తి గ్రామ ప్రజలు, గ్రామ బిజెపి నాయకులు, కార్యకర్తలు, సంకినేని అభిమానులు నామినేషన్ ర్యాలీలో పాల్గొని భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి మద్దతు తెలిపారు.

# సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలి

## పరిపాలనలో మహిళా శక్తి సమర్ధత ఏ స్థాయిలో ఉందో అందరికీ తెలియజేస్తా

## ధరావత్ ఝాన్సి రాణి, సైదులు

**అనంతగిరి,నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామానికి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని ధరావత్ ఝాన్సి రాణి,సైదులు ఓ ప్రకటన ద్వారా కోరారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అడుగుజాడల్లో,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నేతృత్వంలో సర్పంచ్ గా ఆదర్శవంతమైన పాలన అందిస్తానని అన్నారు.10 సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో అనేక అవమానాలు ఎదుర్కొనీ,కేసులు పాలైన నమ్ముకున్న జెండాను విడవకుండా అనేక సేవలు అందించామని తెలిపారు.కాంగ్రెస్ నాయకులుగా ఎన్నో సంవత్సరాలు అనుభవాన్ని ప్రస్తావిస్తూ,గ్రామంలో సమర్ధవంతమైన నాయకత్వంతో మహిళా శక్తి ఏ స్థాయిలో ఉంటుందో చూపిస్తానని అన్నారు.ఈసారి సర్పంచ్‌గా అవకాశం ఇస్తే అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, గ్రామ ప్రజలు నమ్మకం ఉంచి ఆశీర్వదించాలని కోరారు.



# అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి ప్రీ మెట్రిక్, పోస్టుమట్రిక్ ఉపకార వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ నవంబర్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి ప్రీ మెట్రిక్,



పోస్టుమట్రిక్ ఉపకార వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ప్రి మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల విషయమై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లు పొందే విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని, ఇందుకుగాను తక్షణమే ఎంఈఓ లు హెడ్మాస్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని, హెడ్మాస్టర్లు తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి స్కాలర్షిప్ ల విషయాన్ని తెలియజేసి స్కాలర్షిప్ పొందేందుకు అవసరమైన ఆధార్, బ్యాంకు ఖాతా, కులము, ఆదాయ ధ్రువపత్రాలు వంటివి సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్కాలర్షిప్ ల మంజూరు విషయంలో బ్యాంకు ఖాతా ప్రారంభించేందుకు బ్యాంక్ అధికారులతో మాట్లాడాలని, అదేవిధంగా కులము, ఆదాయ ధ్రువపత్రాల జారీ విషయంలో



తహసిల్దార్ తో మాట్లాడిన తర్వాత సమస్య ఉంటే నేరుగా రెవెన్యూ అదనపు కలెక్టర్ కు తెలియజేయాలన్నారు. ఎంఈవోలు ఒక చెక్ లిస్టు ను తయారు చేసుకొని చెక్ లిస్ట్ ప్రకారం అన్ని ధ్రువపత్రాలు, ఫోటోతో సహా ఆన్లైన్ చేయాలని, స్కాలర్షిప్ లు పొందడం విద్యార్థుల హక్కు అని అన్నారు. స్కాలర్షిప్ ల విషయమై మండల విద్యాశాఖ అధికారులు తక్షణమే హెడ్మాస్టర్లతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. వారం రోజుల్లో ఉపకార వేతనాల దరఖాస్తుల అప్లోడింగ్ లో పురోగతి కనిపించాలని ఆమె ఎంఈఓ లను ఆదేశించారు. స్కాలర్షిప్ ల పై ప్రతిరోజు తనకు నివేదిక సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతిని ఆదేశించారు. ఎంఈఓ లు స్కాలర్షిప్ ల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. గ్రామాలలో బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేయాలని చెప్పారు. మండల విద్యాశాఖ అధికారులు, హెడ్ క్వార్టర్ లోనే ఉండాలని ఆదేశించారు. ఎంఈఓల సమావేశానికి ఆలస్యంగా వచ్చిన ఎంఈఓ లకు సోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, సాంఘిక సంక్షేమ డిడి శశికళ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రునాయక్, ఎల్ డి ఎం శ్రామిక్, తదితరులు హాజరయ్యారు.

# పాటిమట్లలో బిజెపి కార్యకర్తల సమావేశం

## సర్పంచ్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను నిలబెట్టి ప్రజల్లోకి వెళ్లాలని సూచన

**మోత్కూర్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలోని పాటిమాట్ల గ్రామంలో బీజేపీ మోత్కూర్ మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరగబోయే సర్పంచ్ ఎలక్షన్లలో జనరల్ రిజర్వేషన్లలో బీసీలు గ్రామాలలో పోటీచేయాలని సర్పంచ్లుగాను, వార్డ్ మెంబర్లు గాను ప్రతి బూతులలో కేంద్ర ప్రభుత్వం మోడీ నాయకత్వంలో, గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తున్నారు. అదేవిధంగా ప్రతి ఇందిరమ్మ ఇళ్లలో కూడా 1,50,000 రూపాయలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇస్తున్నాం, మనిషికి ఐదు కేజీల రేషన్ బియ్యం ఇస్తుంది. పీఎం కిసాన్ సమ్మె నిధి ద్వారా సన్నాసిన్న



కారు రైతులకు సంవత్సరానికి మూడు విడతగా 6000 రూపాయలు రైతులకు అందిస్తుంది. గ్రామాలలో వీధి దీపాలకు, స్మశాన వాటిక లకు, డంపింగ్ యార్డులకు, రైతు వేదికలకు, పచ్చదనం పరిశుభ్రత కొరకు మొక్కలు నాటడం, ప్రతి గ్రామంలో 100% మరుగుదొడ్లు నిర్మించటం చెత్త వెస్ట్ తీసివేయటం కొరకు గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు గ్రామ పంచాయతీలకు ఏర్పాటు చేయటం గ్రామాలలో ఉపాధి హామీ పనులకు నిధులు అందించడం అన్ని కూడా కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. కాబట్టి వీటిని ప్రతి ఇంటికి మనము చెప్పుకొని ఓట్లు అడిగి ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అదేక్షులు, గుదే మధుసూదన్ యాదవ్, ఉపాధ్యక్షులు, గుంటి సతీష్,నార్సింగ్ మహేష్, బండ నర్సిరెడ్డి, ఇట్టబోయిన ఆంజనేయులు, బత్తిని సతీష్, నల్ల పోగుల వెంకన్న, బండ నరసింహ, నాయిని ఉపేందర్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# మంత్రి కోమటి రెడ్డి ని ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు

**నల్గొండ నవంబర్ 29 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** నల్గొండ పట్టణంలో అత్యంత ప్రాముఖ్యత



చెందిన బొట్టుగూడ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణాన్ని కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టడం పట్ల బొట్టుగూడ పాఠశాల పూర్వ విద్యార్థులు నేడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలసి ఘనంగా సన్మానించారు. దాదాపు ఏడు దశాబ్దాల చరిత్ర గలిగి జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు, ఎందరో ప్రముఖ ఉపాధ్యాయులు బోధించిన బొట్టుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్నేళ్ళుగా ప్రయివేటు భవనంలో కొనసాగుతోంది. ఈ పాఠశాలకు శాశ్వత భవనం కావాలని మంత్రికి పూర్వ విద్యార్థులు విజ్ఞప్తి చేయగా ప్రకాశం బజార్ సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో రూ. 8 కోట్ల వ్యయంతో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టారు. కార్పొరేట్ స్థాయి సౌకర్యాలతో డిజిటల్ క్లాసులు, కంప్యూటర్ విద్య, ఇంగ్లీష్ మరియు ఉర్దూ మీడియం బోధనకు ప్రాధాన్యత ఇస్తూ నిర్మాణం చేపట్టారు. ఇందుకు కృతజ్ఞతగా, బొట్టుగూడ పాఠశాల పూర్వ విద్యారులైన నల్గొండ జిల్లా వక్ఫ్ బోర్డు ప్రసిడెంట్ హఫీజ్ ఖాన్, జీహెచ్ఎంసీ అడిషనల్ కమీషనర్ ఎన్. రఘుప్రసాద్, అడిషనల్ ఎస్.పి. పూర్ణ చందర్, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్



కన్నెకంటి వెంకట రమణ, అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ హలీం, గొట్టిపర్తి వేణుగోపాల్, ఏ. విశ్వేశ్వర్ రావు తదితరులు మంత్రి వెంకట రెడ్డిని కలసి ఘనంగా సన్మానించారు. కాగా, నూతనంగా నిర్మిస్తున్న బొట్టుగూడ పాఠశాల నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యాయని త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీద దీన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి కోమటి రెడ్డి వెల్లడించారు.

# కొనసాగుతున్న అన్నప్రసాద వితరణ

**అనంతగిరి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో తెలంగాణా శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు



నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ యాభై నాల్గవ (54) రోజు సుమారుగా 150 మందికి పైగా భిక్ష స్వీకరించినారు. శనివారం అన్నదాతలుగా అనంతగిరి వాస్తవ్యులు పాలిక శ్రీనివాస్, జానకమ్మ దంపతులు వ్యవహరించినారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామి,పందిరి వీరయ్య,కొండపల్లి కిషన్ రావు,సంగబోయిన అంతయ్య,పాలిక నరసింహారావు,కొమెర వెంకన్న,గాదం శ్రీను,పోలిశెట్టి నరసింహారావు,గాదం చిన లింగయ్య,మొగరపు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి మండలం లో సర్పంచ్ నామినేషన్ల హెూరాహెూరి

## ముగిసిన సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల పర్వం.. వేడెక్కిన గ్రామాలు

**తుంగతుర్తి, నవంబర్ 29,(ప్రజా జ్యోతి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తుంగతుర్తి మండలం లోని గ్రామాలన్నింటిలో శనివారం ఆఖరి రోజు కావడంతో నామినేషన్లు ఉత్సాహంగా జరిగాయి.నామినేషన్ సమర్పణ చివరి రోజు వరకు ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బి, బిజెపి మరియు స్వతంత్ర అభ్యర్థుల మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. కొన్ని గ్రామాలలో ముందస్తుగా నామినేషన్ వేసిన అభ్యర్థులు తర్వాత ఖర్చులకు భయపడి ఉపసంహరించుకున్న దాఖలాలు సైతం నెలకొన్నాయి. తుంగతుర్తి మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో ఉదయం నుంచే అభ్యర్థులు, మద్దతుదారులు, పార్టీ




నాయకుల హాజరు తో నామినేషన్ కేంద్రాలు సందడి వాతావరణాన్ని సంతరించుకున్నాయి. డ్రమ్స్,ర్యాలీలు, పూలహారాలతో కొంత ప్రాంతాల్లో నామినేషన్ పర్వం పండగలా కనిపించింది.తహసీల్దార్, ఎంపీడీవో, రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో నామినేషన్ ప్రక్రియను అధికారులు సజావుగా పూర్తి చేశారు. కొందరు స్వతంత్ర అభ్యర్థులు నిశ్శబ్దంగా నామినేషన్లు వేయగా, ప్రధాన పార్టీల అభ్యర్థులు శక్తి ప్రదర్శనగా భారీగా మద్దతుదారులతో వచ్చి నామినేషన్ పత్రాలను సమర్పించారు.అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో కొన్నిచోట్ల తలపోటు, మాటల తాకిడి చోటుచేసుకుంది. అయితే పోలీసులు, అధికారులు వెంటనే పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఇక త్వరలోనే పరిశీలన, ఉపసంహరణ అనంతరం తుద జాబితా విడుదల కానుంది.ఈ ఎన్నికల్లో అభివృద్ధి, శుద్ధి నీరు, రోడ్లు, డ్రైనేజ్, సంక్షేమ పథకాలు వంటి అంశాలు ప్రధాన చర్చావిషయాలుగా ఉన్నాయి. అభ్యర్థులపై ప్రజల్లో ఆసక్తి నెలకొన్నది.గ్రామీణ ప్రజాస్వామ్యానికి ఓటు వేయడం ఒక పౌర ధర్మమని అధికారులు, ప్రజా సంఘాలు తెలియజేస్తున్నాయి. నామినేషన్ల ముగింపుతో ఇప్పుడు గ్రామాల్లో ఎన్నికల వేడి మరింత పెరిగింది.

# అంగన్వాడి కేంద్రంలో ఈసీసీఈ డే



**కమ్మర్ పల్లి నవంబర్ 29,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలంలోని ఉప్లూర్ గ్రామంలోని 245 అంగన్వాడి కేంద్రంలో శనివారం పూర్వ బాల్య దశ సంరక్షణ, విద్య( ఎర్లీ చైల్డ్ హుడ్ అండ్ కేర్ ఎడ్యుకేషన్) దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కేంద్రానికి విచ్చేసిన తల్లిదండ్రులకు, చిన్నారుల ప్రతిభను గురించి వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ సరిత మాట్లాడుతూ 2030 సంవత్సరం నాటికి దేశవ్యాప్తంగా నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య, పిల్లల సమగ్ర అభివృద్ధి, సంరక్షణ అందరికీ సాధ్యమైనంత తొందరగా అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తద్వారా చిన్నారులు ఒకటవ తరగతిలో చేరేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. అన్ని అభివృద్ధి క్షేత్రాలతో గరిష్ట ఫలితాలను సాధించడమే పూర్వ బాల్య దశ సంరక్షణ, విద్య( ఈసీసీఈ) యొక్క సమగ్ర లక్ష్యం అన్నారు. సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో చిన్నారులను ఆకర్షించేలా రకరకాల బొమ్మలు వస్తువులతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా పసుపుల లక్ష్మి, చిన్నారుల తల్లిదండ్రులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# కమ్మర్‌పల్లిలో ఆసరా పెన్షన్ పై విఓలకు అవగాహన



**కమ్మర్ పల్లి నవంబర్ 29,ప్రజా జ్యోతి** కమ్మర్‌పల్లి మండల కేంద్రం లోని ఐకేపీ భవనంలో శనివారం రోజున మండల సమాఖ్య ఈసీ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఏపీఎం గోపు కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా నుండి నాన్ ఫామ్ డీపీఎం రాచయ్య, ఆసరా పెన్షన్ డీపీఎం రాజేశ్వర్, లు ముఖ్య అతిథులు గా హాజరుకావడం జరిగింది, ఆసరా పెన్షన్ ల పై మరియు నాన్ ఫామ్ అంశాల పై అన్నీ గ్రామాలవిఓ ప్రతినిధుల కు వివరించి మండలం ను అన్ని అంశాల ల లో ముందుంచాలని తెలియ జేయడం జరగింది, ఈ కార్యక్రమంలో జిల్లా నాన్ ఫామ్ ఏపీఎం రవి, సీసీ లు సుంకరి.నవీన్ కుమార్,%+%.భాగ్యవతి, పీర్యానాయక్, ఆడెల్లి.రవి, కొత్తపల్లి.అలేఖ్య, గంగాలలిత, సిబ్బంది అకౌంటెంట్ ధనలక్ష్మి, ఆపరేటర్,అనసూయ, అటెండర్ సత్తెమ్మ పాల్గొన్నారు.

# నామినేషన్లు వేయడానికి సర్వం సిద్ధం






**ధర్పల్లి: నవంబర్ 30 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని 22 గ్రామపంచాయతీల కు సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ల నామినేషన్ల స్వీకరణకు రేపు 30 వ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు నామినేషన్లు తీసుకోబడతాయి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రేపు 30 తేదీ నుండి రెండవ దశ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు 7 నామినేషన్ సెంటర్లు ఉన్నాయి 22 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు ల నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని 14వ తేదీ పోలింగ్ ఉంటుంది పోటీ చేసే అభ్యర్థులు వారి గ్రామాలకు సంబంధించిన ధర్పల్లి, రామడుగు, దుబ్బాక, హొనాజీపేట్ , సీతయ్ పేట్, దమ్మన్నపేట్, గోవింద్ పల్లి నామినేషన్లు స్వీకరిస్తారు ఎవరెవరు ఏ సెంటర్ కు వెళ్లి నామినేషన్ వేయాలో వివరాలు ఎమ్మార్వో కార్యాలయంలో, పోలీస్ స్టేషన్లో ఉంచడం జరిగింది ఇంకా గ్రామాల గ్రూపులలో పెట్టడం జరిగింది నామినేషన్ వేసే వ్యక్తుల ఆధార్ కార్డు, ఎలక్షన్ కార్డు, జిపి నుంచి నో డ్యూ, బ్యాంక్ అకౌంట్ కొత్తది తీసుకోవాలి,అధికారులు సూచించిన పత్రాలను సమర్పించి నామినేషన్లు వేసుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా రెండవ విడత ఎన్నికలు జరుగుతున్నయి. నామినేషన్ రేపు ఎల్లుండి, మూడో తారీకు స్క్రూటీని జరుగుతది సాయంత్రం లిస్టు ప్రకటించడం జరుగుతుంది ఎవరైనా అభ్యర్థి విడ్రా చేసుకోవడానికి సాయంత్రం వరకు ఉంటుంది. రెండవ విడత 14వ తేదీ ఎన్నికలు జరుగుతాయి అదే రోజు సర్పంచ్ ఎన్నిక ప్రకటించి వార్డ్ మెంబర్ల ఫలితాలు ప్రకటించి ఉప సర్పంచ్ ఎన్నికలు కూడా అదే రోజు జరుగుతుంది ఈ ఎన్నికలకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

# ఎన్నికల హడావిడిలో గడ్కోల్ క్రాసింగ్ కట్టుదిట్ట నిఘా కేంద్రంగా మారింది

– ఫ్లయింగ్ స్క్వాడ్ భారీ తనిఖీలు – అక్రమాలపై భద్రత పెంపు



**నిజామాబాద్ రూరల్ :నవంబర్, 29 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం గడ్కోల్ క్రాసింగ్ శనివారం ఉదయం నుంచే పంచాయతీ ఎన్నికల సందడి మధ్య కట్టుదిట్ట తనిఖీలకు వేదికైంది. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేసే అక్రమ రవాణా, డబ్బు పంపిణీ, మద్యం సరఫరా వంటి చట్టవిరుద్ధ చర్యలను అరికట్టేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ పూర్తి స్థాయి సన్నాహాలు చేసి తనిఖీలను ముమ్మరం చేసింది. డిప్యూటీ తాసిల్దార్ గంగాధర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ తనిఖీల్లో ప్రతి వాహనం ఆపి పరిశీలిస్తూ ఎలాంటి అనుమానాస్పద వస్తువులు ఉంటే వెంటనే ఎన్ఫోర్స్‌మెంట్ చర్యలు తీసుకునేలా ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. రోడ్డుపై గంటలకొద్దీ నిలిచిన స్క్వాడ్ కారణంగా ఆ ప్రాంతం ఎన్నికల నిఘా కేంద్రంలా మారిపోయింది. తనిఖీ చర్యల్లో ఐకెపి సీసీ సత్యానంద్, పోలీస్ కానిస్టేబుల్ దత్తాద్రి కూడా కీలక భూమిక పోషించారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, ఓటర్లకు ప్రలోభాలు చూపే ఏ వ్యక్తినైనా వదిలిపెట్టబోమని అధికారులు హెచ్చరించారు. పక్క గ్రామాల నుంచి వచ్చే వాహనాలను కూడా అదుపులో ఉంచి క్లీన్ ఎలక్షన్ కోసం కఠిన చర్యలు చేపట్టారు. స్థానికులు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తం కావడం మంచి సంకేతమని అభినందించారు. అక్రమ రవాణా, పార్టీ ఫండింగ్, ఓటు కొనే ప్రయత్నాలను అరికట్టడంలో ఈ తనిఖీలు ప్రభావవంతంగా మారతాయని అధికారులు నమ్ముతున్నారు. గడ్కోల్ క్రాసింగ్ వద్ద నడిచిన ఈ విస్తృత తనిఖీలు మొత్తం ప్రాంతాన్ని ఎలక్షన్–జోన్‌గా మార్చాయి.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది సమావేశం

**బిక్కనూరు, నవంబర్ 29 (ప్రజాజ్యోతి)** మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని ఉప కేంద్రాలలోని సిబ్బందితో వైద్యాధికారి దివ్య ఆధ్వర్యంలో సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నవంబర్ నెల మొదటి తేదీ నుండి ఇప్పటివరకు చేసిన కార్యక్రమాలను గురించి విశ్లేషణ చేశారు. అంతర్జాతీయ కార్యక్రమాల లక్ష్యాల సాధనను గురించి మాట్లాడడం జరిగింది. సిబ్బంది అంతా సమయపాలన పాటించాలని, రికార్డు వివరాలను సరిగ్గా నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను వీలైనంతగా ప్రజల్లోకి తీసుకు వెళ్ళేది కదా ఆరోగ్య వైద్య సిబ్బంది కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమాన్ని మండల ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ పర్యవేక్షణలో జరిగింది సమావేశంలో ఏఎన్ఎంలు,ఎమ్మెల్సీ హెచ్, సూపర్వైజర్స్, ఫార్మాసిస్ట్, లాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్లతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పాలెంలో పౌర హక్కుల దినోత్సవం



**మోర్తాడ్ నవంబర్29(ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి ఉన్న హక్కుల గురించి మరియు చట్టాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి సాయికుమార్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ పోలీస్ కానిస్టేబుల్ బాలాజీ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ విశ్వవిద్యాలయ

# పరిధిలోని డిగ్రీ పరీక్షలో ఇద్దరూ డిబార్

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 29 (ప్రజాజ్యోతి)** తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ- సీ బీ సీ ఎస్-ఒకటవ,మూడవ,ఐదవ, సెమిస్టర్ (రెగ్యులర్) మరియు రెండవ, నాల్గవ, ఆరవ, సెమిస్టర్ (2021, 2022, 2023, 2024, 2025 బ్యాచ్‌ల) బ్యాక్ లాగ్ థియరీ పరీక్షలు ఉమ్మడి జిల్లా వ్యాపితంగా 30 సెంటర్లలో జరుగుచున్నవి. తొమ్మిదవ రోజు ఉదయం జరిగిన పరీక్షలకు 5317 మంది విద్యార్థులు ఉండగా 5068 మంది విద్యార్థులు హాజరు అయ్యారు 249 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 5799 మంది విద్యార్థులు ఉండగా 5314 మంది విద్యార్థులు హాజరు కాగా 483 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆర్మూర్ లో ఇద్దరూ డిబార్ అయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంటా చంద్రశేఖర్ తెలిపారు.

# ఎన్నికల స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాట్ల పరిశీలన

స్ట్రాంగ్‌రూమ్ భద్రతా చర్యలు పర్యవేక్షించిన అధికారులు




**కమ్మర్‌పల్లి న్యూస్,నవంబర్ 29, ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు శనివారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల సంబంధిత అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్సై అనిల్ రెడ్డి, ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ సంయుక్తంగా స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలించారు. భద్రపరచిన బ్యాలెన్స్ బాక్సులు, వాటి సీల్స్,భద్రతా వ్యవస్థలను పూర్తిగా పరిశీలించరు. గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నామని తెలిపారు.భద్రత, పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు.

# హైకోర్టు జడ్జిని

## మర్యాదపూర్వకంగా కలిసిన నిజామాబాద్ సిపి



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 29 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ నందు శనివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ శ్రీమతి మాధవి దేవి మేడమ్ ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య మర్యాదపూర్వకంగా కలిసి పువ్వుల మొక్కను అందజేశారు.

## వరి కొనుగోలు

# కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

– ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 29. (ప్రజాజ్యోతి)** జిల్లా కేంద్రంలోని చిన్న మల్లారెడ్డి లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం సందర్శించారు. వరి కొనుగోలు పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి కొనుగోలు ను వేగవంతం చేయాలని, అవసరమైన టార్పాలిన్ షీట్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని,రోజువారీగా ఎన్ని క్వింటాళ్ల వరి లోడింగ్ జరుగుతున్నది అన్న దాని పై పర్యవేక్షణ పెంచాలని ఐకెపి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. వరి కొనుగోలు ప్రక్రియను



వేగంగా పూర్తి చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, డిఎం శ్రీకాంత్, ఏపీఎం మెప్మా శ్రీధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# మియాపురం శశికాంత్ సేవతోనే పేరు సంపాదించిన ప్రజానాయకుడు

– గ్రామ అభివృద్ధి కొరకే పాటు పడుతా – నిస్వార్థంగా పనిచేస్తా: మియాపురం శశికాంత్



**బాన్సువాడ ఆర్.సి., నవంబర్ 29 (ప్రజా జ్యోతి)** సేవకు సంపాదనను పక్కన పెట్టి, ప్రజల కోసమే పని చేయాలని సంకల్పించిన నాయకులు ఈ కాలంలో అరుదు. అలాంటి అరుదైన వ్యక్తుల్లో మియాపురం శశికాంత్ ఒకరు అని బీర్కూర్ గ్రామ ప్రజలు గర్వంగా చెబుతున్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల క్షేమం, ప్రత్యేకంగా బడుగు బలహీన వర్గాల శ్రేయస్సే తన ధ్యేయమని భావించి చేసే సేవలతో ఆయన పేరు గ్రామం నిండా మార్మోగుతోంది. గ్రామంలో వైద్య అత్యవసరాలు, ఆర్థిక సమస్యలు తలెత్తినప్పుడు ఎలాంటి పరిస్థితులున్నా వెనుకడుగు వేయకుండా యువకుల సహకారంతో ముందుకు రావడం, అవసరమైన సాయం అందించడం శశికాంత్ మనసులో నిస్వార్థత ఎంత ఉందో చెప్పకనే చెబుతోంది. “సేవే నా లక్ష్యం, ప్రజల నవ్వే నా బలం” అని ఆయన అన్నారు. అన్నట్లుగా, ఆయన చేసే ప్రతి పని ప్రజల సమస్యలను తగ్గించేదే కావడం గ్రామస్థుల గుండెల్లో ఆయనకు స్థానం కలిగించింది. యువతకు ఆదర్శంగా, ప్రజలకు అండగా నిలుస్తున్న శశికాంత్ నాయకత్వ లక్షణాలు బీర్కూర్‌లో చర్చనీయాంశం అయ్యాయి. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి విశ్వాసపూర్వక సహచరుడిగా, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సేవా భావాన్ని మార్గదర్శకంగా తీసుకొని నడుస్తున్న నాయకుడిగా ఆయనను గ్రామస్థులు అభివర్ణిస్తున్నారు. ఈ సేవా పంథాను కొనసాగించేందుకు శశికాంత్ గ్రామ సర్పంచ్ బాధ్యతలు స్వీకరించాలి అనే అభిప్రాయం గ్రామంలో బలంగా వ్యక్తమవుతోంది. ప్రజల సమస్యలకు పరిష్కారాలు చూపగల నాయకత్వం ఆయనలో ఉందని గ్రామస్థులు స్పష్టంగా చెబుతున్నారు. ఈ సందర్భంలో గ్రామాభివృద్ధి కోసం శశికాంత్‌ను ముందుకు తేవాలని పలువురు కోరుతూ గ్రామంలో చర్చలు వేగం పుంజుకున్నాయి. సేవతోనే నాయకత్వం సంపాదించవచ్చని నమ్మకంగా రుజువు చేస్తున్న శశికాంత్ ప్రజల ఆశీర్వాదంతో మరింత ముందుకు సాగుతారా అని గ్రామం ఆసక్తిగా ఎదురు చూస్తోంది.


# బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**రాజంపేట నవంబర్ 29 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని పెద్దయ్యపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త శంభు గళ్ల కమలవ్వ అనారోగ్యంతో మరణించిన నేపథ్యంలో, ఆమె అంత్యక్రియల నిమిత్తం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తరఫున రూ.10,000 ఆర్థిక సహాయాన్ని రైతు బంధు మండల కన్వీనర్ జూకంటి మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాంసెట్టి భాస్కర్, గ్రామ కమిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు ఈ. నర్సింహులు, మైలారం సిద్ధరాములు, మాజీ సర్పంచ్ సిద్ధవ, ప్రభు, లింగం, బోయ నర్సింహులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి దశ దిశ మార్చింది కేసీఆర్ మాత్రమే

– మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 29 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర సాధన దశ, దిశ మార్చిన ఘనత కేసీఆర్ కు మాత్రమే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. 16 ఏళ్ళ క్రితం నవంబర్ 29న తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడు నినాదంతో దీక్ష దివస్ ప్రారంభమైన రోజు అని గుర్తు చేశారు. దీక్షా దివస్ సందర్భంగా శ నివారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అంతకుముందు బీఆర్ఎస్ కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ లేదని, తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్ళీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో అన్ని రకాలుగా విఫలమైందని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అమలు కాని హామీలన్నీ ఇచ్చి ప్రస్తుతం చేతులెత్తేసిందని అన్నారు. కేసీఆర్ బాన్సువాడకు ఇచ్చినన్ని నిధులు ఏ నియోజవర్గానికి ఇవ్వలేదని తెలిపారు. రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రూ. 2.50 లక్షల కోట్లు అప్పులు చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు అంజి రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్, మోచి గణేష్, సాయిబాబా, రమేష్ యాదవ్, నాయిని మొగులయ్య, బోడ చందర్, శివ సూరి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది సమావేశం



**బిక్కనూరు, నవంబర్ 29 (ప్రజాజ్యోతి)** మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని ఉప కేంద్రాలలోని సిబ్బందితో వైద్యాధికారి దివ్య ఆధ్వర్యంలో సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నవంబర్ నెల మొదటి తేదీ నుండి ఇప్పటివరకు చేసిన కార్యక్రమాలను గురించి విశ్లేషణ చేశారు. అంతర్జాతీయ కార్యక్రమాల లక్ష్యాల సాధనను గురించి మాట్లాడడం జరిగింది. సిబ్బంది అంతా సమయపాలన పాటించాలని, రికార్డు వివరాలను సరిగ్గా నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను వీలైనంతగా ప్రజల్లోకి తీసుకు వెళ్ళేది కదా ఆరోగ్య వైద్య సిబ్బంది కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమాన్ని మండల ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ పర్యవేక్షణలో జరిగింది సమావేశంలో ఏఎన్ఎంలు,ఎమ్మెల్సీ హెచ్, సూపర్వైజర్స్, ఫార్మాసిస్ట్, లాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్లతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గెలుపు ఓటముల మధ్య నామినేషన్ ప్రక్రియ





**భిక్కనూరు, నవంబర్ 29 (ప్రజాజ్యోతి)** బిక్కనూరు మండలం భాగిర్తి పల్లి గ్రామానికి చెందిన సంతోష్ గుప్తా సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశాడు. అదేవిధంగా ఇసన్నపల్లి గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదగౌడ్, తిరుమల స్వామి, శివరాములు వార్డ్ మెంబర్ గా నామినేషన్ దాఖలు చేశారు.

### బీఆర్ఎస్ పార్టీ మండల
## అధ్యక్షుడుగా ఇమాంపూర్ శేఖర్ గౌడ్



**మనోహరాబాద్, నవంబర్ 29 ( ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. శనివారం, కమిటీలు వేస్తూ బి ఆర్ ఎస్ మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడిగా ఇమాంపూర్ శేఖర్ గౌడ్ ను ఎన్నుకున్నారు. శేఖర్ గౌడ్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీకి సేవలందిస్తాను కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ సూచనల మేరకు క్రమశిక్షణతో నడుచుకుంటానని ఇమామ్ పూర్ శేఖర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు పూల అర్జున్, మాధవ రెడ్డి, బొడ్డు వెంకటేశ్వర్లు, మెదక్ జిల్లా ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మాజీ ఉపసర్పంచ్ రేణు కుమార్, కొండాపూర్ మాజీ ఉపసర్పంచ్ నూకల వెంకటేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పేటలో సాయంత్రం వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

– నామినేషన్ దాఖలు చేసేందుకు అభ్యర్థుల ఉత్సాహం





**పెద్ద శంకరంపేట(ప్రజా జ్యోతి)** గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ శనివారంతో ముగియనుంది. పెద్ద శంకరంపేట మండలంలోని పలు గ్రామాల సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థుల నామినేషన్ ప్రస్తుతం కొనసాగుతుంది. సుమారు 100 మందికి పైగా సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ పత్రాలను సమర్పించేందుకు ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. 5 గంటల సమయం ముగియకముందే అధికారులు అభ్యర్థులకు టోకెన్ లు అందించారు. ఈ నామినేషన్ 8 గంటల వరకు కొనసాగునున్నట్లు అధికారులు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది.

## పదవీ విరమణ సహజం సేవలు శాశ్వతం

– తమ జీవిత కాలాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన వ్యక్తి అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసరావు

– పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి





**మెదక్ (ప్రజాజ్యోతి ) 29 నవంబర్:** ఉద్యోగ నిర్వహణలో పదవీ విరమణ సహజమని, వారి అందించిన నిస్వార్థ సేవలు శాశ్వతంగా నిలిచిపోతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్ ఉద్యోగి విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే పదవీ విరమణ పొందుతున్న ఏడి సర్వే ల్యాండ్ శ్రీనివాసరావు మెదక్ టీఎన్జీవో భవన్లో ఏర్పాటుచేసిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ డిఆర్ఓ భుజంగరావు, తెలంగాణ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ యూనియన్ సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీనివాసరావును శాలువాతో కలెక్టర్ సన్మానించి, ఆయన సేవలను కొనియాడారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఉద్యోగులు తమ జీవిత కాలం వివిధ చోట్ల విధులు నిర్వర్తిస్తారని వివరించారు. ఆ సమయంలో ఉద్యోగులు అందించే సేవలు మంచి గుర్తింపు ఇస్తాయన్నారు. జిల్లా అభివృద్ధిలో వారు చేసిన నిస్వార్థ సేవ ఎప్పటికీ ప్రజలు, గుర్తుంచుకుంటారని కొనియాడారు. తమ జీవిత కాలాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన వీరికి రాష్ట్రం ఎప్పటికీ రుణపడి ఉంటుందని కలెక్టర్ చెప్పారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఉత్తమమైన భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పదవీ విరమణ శేష జీవితం గడపాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఎడి సర్వే ల్యాండ్ శ్రీనివాసరావు డిఆర్ఓ భుజంగరావు, కలెక్టరేట్ జిల్లా అధికారులు, రెవిన్యూ సిబ్బంది శాలువాలు మెమొంటోలు, పూలమాలలు అందించి ఘనంగా సత్కరించారు.

## పంట వ్యర్థాలతో భూసారం పెరుగుతుంది

– దుబ్బాక డివిజన్ ఏడిఏ కాంపాటి మల్లయ్య

– పంట వ్యర్థాలపై రైతులకు అవగాహన కల్పించిన ఏడిఏ



**తొగుట నవంబర్ 29,(ప్రజాజ్యోతి):-** వరి కొయ్యలను కాల్చితే రైతులకు నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని, పంట వ్యర్థాలతో భూసారం పెరుగుతుందని వ్యవసాయ శాఖ దుబ్బాక డివిజన్ ఏడిఏ కాంపాటి మల్లయ్య సూచించారు. శనివారం ఎల్లారెడ్డిపేట గ్రామంలో రైతులకు పంట వ్యర్థాల పై అవగాహన కల్పించిన అనంతరం ఏడిఏ మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చితే విపరీతమైన వేడితో నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుందని, పంటలకు అవసరమైన ఖనిజ, లవణాలు దెబ్బతింటాయన్నారు. పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు, తొండల్లాంటి అనేక రకాల జీవరాశులు చనిపోయే ప్రమాదం ఉందని, ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందన్నారు. పొలాన్ని కలియ దున్నితే ఎన్నో లాభాలు ఉంటాయని, వరి కొయ్యలను నేలలో కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బనశాతం పెరిగి దిగుబడులు 5 నుంచి 10 శాతం వరకు అధికంగా వచ్చే అవకాశముందన్నారు. దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్పేట్ కానీ వేస్ట్ డీకంపోజర్ చల్లితే వరి కొయ్యల అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయన్నారు. సూపర్ ఫాస్పేట్ చల్లితే భూమి చౌడు బారడం నుంచి తప్పించడమే కాకుండా భూమిలో సేంద్రియ పదార్థాల స్థాయిని పెంచుతుందని, కలియ దున్నడం వల్ల ఎకరాకు టన్ను వరకు ఎరువు తయారవుతుందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని ఏఈఓ నాగార్జున రైతులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.

## 16 ఎకరాల్లో 'హరిత' సంపద

– రైతులకు ఆదర్శంగా తండ్రి, తనయుడు – మండల వ్యవసాయ అధికారిని దీపిక

**నర్సాపూర్ నవంబర్29 (ప్రజా జ్యోతి)** రైతులకు అధిక లాభాల కోసం ప్రోత్సహిస్తున్న ఆయిల్ ఫామ్ సాగును అందిపుచ్చుకొని నర్సాపూర్ మండలంలోని మూసాపేట్ గ్రామానికి చెందిన రైతు కుటుంబం ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని మండల వ్యవసాయ అధికారిని దీపిక అన్నారు. సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకొని గ్రామానికి చెందిన విట్టల్ తన కుమారుడు విక్రమ్ ఇరువురు కలిసి 16 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటను సాగు చేస్తున్నారు. రైతు విటల్ తన వ్యవసాయ క్షేత్రంలో ముందుచూపు ప్రదర్శిస్తూ దాదాపు రెండు సంవత్సరాల క్రితం ఆయిల్ ఫామ్ సాగును ప్రారంభించారని తెలిపారు. ఆమె వెంట లీఫామ్ రిసోర్సెస్ టెక్నికల్ అజయ్, వ్యవసాయ విస్తరణ అధికారులు రుతు, దుర్గాప్రసాద్ వ్యవసాయ క్షేత్ర రైతులు పాల్గొన్నారు.



# రైతాంగానికి సేవ చేయాలి

– జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ – విత్తన ఎరువుల డీలర్లకు ఆత్మ సౌజన్యంతో శిక్షణ





**మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 29:** హవేలీఘన్పూర్ మండలం రైతు వేదిక నందు మెదక్ జిల్లాలో గల పురుగుమందుల మరియు ఎరువుల విత్తన డీలర్లకు 48 వారాలపాటు వ్యవసాయ విస్తరణ సేవల విభాగంపై సర్టిఫికెట్ ప్రోగ్రాం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆత్మ సౌజన్యంతో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో డీలర్లకు విత్తన మరియు పురుగుమందులు ఎరువుల చట్టాలపై అవగాహన మరియు వ్యవసాయానికి సంబంధించి విత్తన దశ నుంచి మొదలుకొని పంట కోత వరకు జరిగే వివిధ అంశాలలో సమగ్ర పోషక యాజమాన్యం సమగ్ర సస్యరక్షణ చర్యలు సమగ్ర వ్యవసాయ విధానాలపై డీలర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో నమోదుచేసు కున్న అటువంటి డీలర్లు అందరూ 48 వారాలపాటు తప్పనిసరిగా విధిగా హాజరు అవుతూ విత్తనాల పురుగుమందులు ఎరువుల చట్టాలపై అవగాహన పెంచుకుంటూ వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో వస్తున్నటువంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు రైతుల యొక్క ఆదాయ పెంపుకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి మరియు పంట కోత అనంతరం ఉత్పత్తుల నుండి ఉప ఉత్పత్తులను విలువ ఆధారిత ఉత్పత్తులను తయారుచేసి అధిక ఆదాయం పొందే విధంగా తీసుకోవాల్సిన చర్యలు గూర్చి తాము నేర్చుకొని రైతాంగానికి సేవ చేయాలని డీలర్లకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నలభై ఎనిమిది వారాల పాటు సమన్వయకర్తగా నరేందర్ పెండ్యాల వ్యవహరిస్తారు. అన్నారు. 2023 .24 సంవత్సరానికి ఈ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన డీలర్లకు సర్టిఫికెట్లను జిల్లా వ్యవసాయ అధికారి చేతులమీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు టెక్నికల్ విన్సెంట్ వినయ్ ,సహాయ వ్యవసాయ సంచాలకులు మెదక్ డివిజన్ శ్రీమతి విజయ నిర్మల ఇన్చార్జి, సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ నారాయణ మరియు మండల వ్యవసాయ అధికారులు టెక్నికల్ యాదగిరి నాగ మాధురి, మండల వ్యవసాయ అధికారి బాల్ రెడ్డి మరియు డీలర్లు పాల్గొన్నారు.

## పోటీ చేసే అభ్యర్థులను వత్తిడి చేసి భయభ్రాంతులకు గురిచేసిన నేరమే



**మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 29 :** రామాయంపేట, నిజాంపేట మండల కేంద్రంలోనీ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత నామినేషన్ శనివారం పూర్తవుతుందని , జిల్లాలో 492 గ్రామ పంచాయతీల మొదటి విడతగా 27 నవంబర్ నుంచి 29 నవంబర్ వరకు నామినేషన్ ప్రక్రియ మొదలైంది అన్నారు. మొదటి విడతలో 160 గ్రామ పంచాయ తీలకు, 1402 వార్డులకు నామినేషన్ చివరి రోజు కావడం తో అధికార్లు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి నామినేషన్ స్వీకరించాలన్నారు. రేపటి నుంచి రెండో విడతగా 8 మండలాలలో 149 గ్రామ పంచాయతీలకు,1290 వార్డులకు నామినేషన్ ప్రక్రియ మొదలు కాబోతుందన్నారు . రేపటినుండి డిసెంబర్ రెండు వరకు నామినేషన్ ప్రక్రియ ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందన్నారు. పోటీ చేసే అభ్యర్థులు అర్హత గల అన్ని పత్రాలు సమర్పించాలన్నారు. రిజర్వేషన్ అభ్యర్థులకు కుల సర్టిఫికెట్లు త్వరగా ఇవ్వాలని మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. రిజర్వేషన్ అభ్యర్థులు సర్టిఫికెట్లు ఆలస్యం అయితే నామినేషన్ ఫామ్ లో పార్ట్ 3 లో అభ్యర్థుల వివరాలు పొందుపరిచే అవకాశం కూడా ఉందన్నారు. అభ్యర్థు లందరూ నూతన బ్యాంక్ అకౌంట్ తీయాలని ఎన్నికల ఖర్చులన్నీ నూతన బ్యాంక్ అకౌంట్ తోనే లావాదేవీలు జరగాలన్నారు. బ్యాంక్ అధికారులకు పోస్టల్ అధికారులకు కూడా ఒక్కరోజులోనే బ్యాంక్ అకౌంట్,పోస్టల్ అకౌంట్ ఇవ్వాలని ఆదేశించమన్నారు. సర్పంచి, వార్డులకు పోటీ చేసే అభ్యర్థులు గ్రామపంచాయతీలకు ఎలాంటి బకాయి ఉండకుండా నోడ్యూ సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. సర్పంచు వార్డు పదవులకు లాంటి వేలం పాటలు పెట్టరాదు అన్నారు. పోటీచేసిన అభ్యర్థులను వత్తిడి తెచ్చి, భయభ్రాంతులకు గురి చేస్తే క్రిమినల్ కేసులు బుక్ చేస్తామన్నారు. ప్రజాస్వామ్యం లో పోటీ అవసరమని, పోటీ ద్వారానే నిజమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పవచ్చని తెలిపారు. పోటీచేసే అభ్యర్థులకు ఎలాంటి పర్మిషన్లు అయినా సభలు, సమావేశాలు, వాహన పర్మిషన్లు స్థానిక సహాస్ర కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలో తూచా తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు కొనసాగించాలి

– టిబిఈఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసి రామ్ రాథోడ్

– లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే ఆదివాసుల డిమాండ్ అర్థరహితం: మంజ్యా నాయక్



**అందోలు, నవంబర్29, (ప్రజాజ్యోతి):** ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు కొనసాగించాలని తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసీరామ్ రాథోడ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంజ్యా నాయక్ లు డిమాండ్ చేశారు. అందోలు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు టిబిఈఎస్ఎస్ అందోలు-జోగిపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రాథోడ్ ఆధ్వర్యంలో, గౌరవ అధ్యక్షులు ఎం.చందర్ నాయక్ అధ్యక్షతన శుక్రవారం రాత్రి జరిగిన డివిజన్ సర్వసభ్య సమావేశంలో తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ ఎదుర్కొంటున్న సమస్యల గురించి రాష్ట్ర, జిల్లా బాధ్యులు ఇరువురు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతులలో రిజర్వేషన్లు కొనసాగించాలని జీవోఎంఎస్ నెంబర్2 లో ఉన్న అడిక్వసి అనే పదాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదివాసులు చేస్తున్న డిమాండ్ అర్థరహితమన్నారు. ఆనాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ బి.ఎన్ లోకూర్ కమిషన్ ఆధారంగా తెలంగాణ ప్రాంతంలోని లంబాడాలను ఎస్టీ జాబితాలో పార్లమెంటులో చట్టం ద్వారానే చేర్చినట్లు తెలిపారు. ఇప్పుడు ఆదివాసీలు లంబాడాల హక్కులను హరించే విధంగా డిమాండ్ లేవనెత్తడం సహేతుకం కాదన్నారు. ఈ చర్యను తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం అందోల్-జోగిపేట డివిజన్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. లంబాడాలంతా ఈ విషయంపై తమ గళం విప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రంజిత్ నాయక్, జిల్లా కోశాధికారి సర్దార్, నారాయణఖేడ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాములు రాథోడ్, మైనారిటీ గురుకుల(బాలుర) పాఠశాల ప్రిన్సిపాల్ తారా సింగ్, సంఘం సభ్యులు వి.దేవి సింగ్, నరేష్ రాథోడ్, కే.దేవి సింగ్, రాథోడ్అనూష, సునీత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు

– టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ







**సిద్దిపేట, నవంబర్ 29(ప్రజాజ్యోతి):-** తెలంగాణ ప్రజాకవి అందెశ్రీ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు అని, తెలంగాణ ఉద్యమ కాలంలో ప్రజా గొంతుకై ప్రజల పక్షాన నిలబడి, కొట్లాడి తెలంగాణ సాధనకు కృషిచేసిన వ్యక్తిని మరువలేమని ప్రముఖ కవి డాక్టర్ తైదల అంజయ్య అన్నారు .శనివారం నాడు టీ పీటీఎఫ్ సిద్దిపేట జోన్ ఆధ్వర్యంలో జోన్ కన్వీనర్ ఏ. సత్యనారాయణ అధ్యక్షతన అందెశ్రీ, కె నారాయణ స్మరణ సభ నిర్వహించారు .ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన తైదల అంజయ్య, ప్రముఖ కవి డాక్టర్ పొన్నల బాలయ్యలు మాట్లాడుతూ తెలంగాణ, సామాజిక ఉద్యమాలలో తెలంగాణ రాష్ట్ర గీతం వ్రాయడంలో అందెశ్రీ ఎంతో చొరవ చూపారని ,తెలంగాణ సమాజం వారిని ఎల్లప్పుడు గుర్తుపెట్టుకోవాలన్నారు. జీవిత కాలం మొత్తం తెలంగాణ సమాజం పట్ల , మానవ విలువల కోసం ప్రజల కోసం ఎలుగెత్తి చాటి , గొంతెత్తి పాడాడని ,వారికి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. కే.నారాయణ మృతి ఉపాధ్యాయ లోకానికి తీవ్ర లోటని టి పి టి ఎఫ్ రాష్ట్ర సొసైటీ అధ్యక్షులు జి తిరుపతిరెడ్డి అన్నారు. సిరిసిల్ల జిల్లాలో సామాన్య కుటుంబంలో పుట్టి ఆదిలాబాద్ జిల్లాలో ఎస్జిటి ఉపాధ్యాయులుగా నియమింపబడి ఏపీటీఎఫ్ 1983 లో తెలంగాణకు విస్తరించే క్రమంలో విశేష కృషి చేశారని అన్నారు. సమాజంలో మౌలిక మార్పులు ,విద్యారంగా అభివృద్ధి ,కామన్ స్కూల్ విధానం కోసం నిరంతరం తపన పడ్డ వ్యక్తి నారాయణ అని, ఆయన మరణం విద్యారంగానికి, సామాజిక ఉద్యమాలకు తీవ్ర లోటని అన్నారు. వారి మృతికి నివాళులర్పిస్తూ వారి ఆశయ సాధన కోసం టి పి టి ఎఫ్ ఎల్లవేళలా కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ నాయకులు తిరుపతి, జానకి రాములు, రాంరెడ్డి, హత్య కృష్ణ, చంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి ,నరేష్, సుధాకర్ ,కనకయ్య, శ్రీనివాస్ గౌడ్ ,అనిల్ కుమార్ ,బైరా రెడ్డి శ్రీకాంత్, పోన్నమల రాములు ,ఇంద్రసేనారెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించండి

**సిద్దిపేట,నవంబర్ 29(ప్రజాజ్యోతి):-** చేనేత సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ అన్నారు. శనివారం నాడు సిద్దిపేటలోని మార్కండేయ దేవాలయంలో చేనేత ఐక్యవేదిక జిల్లా సమావేశం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చేనేత కార్మికులకు మాత్రమే జియో టాగ్ వర్తింపజేయడం తగదన్నారు వెంటనే జియో టాక్స్ రద్దుచేసి చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి వర్తించే అన్ని పథకాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు నేత వృత్తి తో సంబంధం లేకుండా ప్రతి పద్మశాలికి యాభై సంవత్సరాలకే ఆసరా పెన్షన్ ఇవ్వాలని కోరారు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముదిగొండ శ్రీనివాస్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కాముని రాజేశం మాట్లాడుతూ చేనేత సంఘాలకు క్యాష్ క్రెడిట్ అందించి నేత కార్మికులకు చేతినిండా పని కల్పించి వారు తయారు చేసిన వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేసి తెలంగాణ రాష్ట్రమంతా టెస్కో షోరూములు విస్తరింప చేయాలన్నారు. ప్రతి నేత కార్మికునికి లక్ష రూపాయల బ్యాంకులోను మంజూరు చేసి జాకార్డ్ మొగ్గాలకు సబ్సిడీలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక సభ్యులు సిరిగది బాలరాజ్, సూరం ప్రసాద్, ఉష కోయిల గణేష్, మచ్చ పురుషోత్తం, ఎల్లారం శ్రీనివాస్ ,శ్రీహరి మహేష్, రామ్మోహన్ ,ప్రకాష్ మల్లికార్జున్, సంగీత, యువజన సంఘం అధ్యక్షులు బైరి మురళి, ఉపాధ్యక్షులు మెరుగు అజయ్, బింగి సాయికుమార్ , పెద్ది సాయి దేవసాని, స్వస్తిక్ ఇరుకుల స్వామి, కైరంకొండ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# బహార్ పేట్ చౌరస్తాలో పెరిగిన ట్రాఫిక్..
# జీబ్రా క్రాసింగ్ కనిపించక ప్రమాద అంచున పాదచారులు

– పాఠశాలలు, కాలేజీల వెళ్లే విద్యార్థులకు రోడ్డు దాటడంలో ఇబ్బందులు – బస్టాండ్–టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కూడళ్లలో కూడా ఇదే పరిస్థితిపై ప్రజల ఆందోళన






**పరిగి, నవంబర్ 29 ప్రజాజ్యోతి :** పరిగి పట్టణ నడిబొడ్డున ఉన్న బహార్ పేట్ చౌరస్తా వివేకానంద విగ్రహం వద్ద వాహనాల రద్దీ రోజు రోజుకు పెరుగుతూ పెద్ద సమస్యగా మారింది. బస్ డిపో సమీపంలో ఉండటం, మార్కెట్ యార్డ్‌కు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో ఈ కూడలి ఎప్పుడూ వాహనాలతో రద్దీగా వుంటుంది. ఈ మార్గం ద్వారా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల రాకపోకలు అధికంగా ఉండటం వల్ల సమస్య మరింత తీవ్రమైంది. ఇటు వైపు నుండి ఒక జూనియర్ కాలేజ్, మూడు ప్రైవేట్ స్కూల్లు, మూడు ప్రభుత్వ పాఠశాలలు ఈ రూట్‌లో ఉండటంతో ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు ఈ రోడ్డును దాటుతున్నారు. వేగంగా వెళ్తున్న వాహనాల మధ్య రోడ్డు దాటే సమయంలో విద్యార్థులు భయపడుతున్నారని వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో జీబ్రా క్రాసింగ్ ఉన్నప్పటికీ, పూర్తిగా మసకబారిపోయి పాదచారులకు ముఖ్యంగా వాహనదారులకు కనిపించని స్థితి ఏర్పడింది. దీని కారణంగా వాహనాలు ఆగకుండా వెళ్లిపోవడం, పాదచారులు ప్రమాదంలో పడే అవకాశం వుందని స్థానికులు చెప్పారు. వెంటనే జీబ్రా క్రాసింగ్‌ను స్పష్టంగా కనిపించే విధంగా పునఃరంగు చేయాలని, దానికి సంబంధించిన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇక శుక్రవారం, శనివారం అంగడి రోజులు కావడంతో మార్కెట్ యార్డ్ వైపుకు భారీగా వాహనాలు, బండ్లు, ట్రాక్టర్లు, లారీలు చేరుతుండటంతో రద్దీ మరింత రెట్టింపవుతోంది. రోడ్డు పక్కన అనధికారిక పార్కింగ్ ఈ మార్గాన్ని అత్యంత ప్రమాదకర ప్రాంతంగా మార్చేశాయి. పరిగి పట్టణంలో బస్టాండ్ సమీపంలో, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వద్ద కూడలి, ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే సమస్య కొనసాగుతుందని ప్రజలు చెబుతున్నారు. ఈ ప్రధాన కూడళ్లలో జీబ్రా క్రాసింగ్‌లు ఉన్నా స్పష్టంగా కనిపించకపోవడం, పాదచారుల భద్రతపై పూర్తిగా నిర్లక్ష్యం అని వారు అభిప్రాయపడుతున్నారు. జాతీయ రహదారి కావడంతో జీబ్రా క్రాసింగ్ పునఃరంగు, స్పీడ్ కంట్రోల్ మార్కింగ్‌లు, ట్రాఫిక్ బోర్డులు, పాఠశాల సమయాల్లో ట్రాఫిక్ పోలీస్ డ్యూటీ వంటి చర్యలు అత్యవసరమని స్థానికులు, వ్యాపారస్తులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# "కేవలం పదవి కాదు...
# జీవితాన్నే పణంగా పెట్టిన నాయకుడు కేసీఆర్"

– మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి
– 2009 నవంబర్ 29ను చరిత్ర మలుపు తిప్పిన రోజు




**పరిగి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి) :** "పదవి త్యాగంతో ప్రారంభించి, అవసరమైతే ప్రాణ త్యాగానికైనా సిద్ధమైన నాయకుడు ఒకరే : కే.సీ.ఆర్ " అని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. 2009 నవంబర్ 29ను చరిత్ర మలుపు తిప్పిన రోజుగా గుర్తుచేసుకున్న ఆయన, మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచిన అమరణ నిరాహార దీక్షను ప్రత్యేకంగా ప్రస్తావించారు. అని త్యాగమే తెలంగాణకు పునాది. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ "పదవులకు రాజీనామా చేయకుంటే, ఉద్యమాన్ని స్వయంగా నడిపించకుంటే, ఉధృతం చేయకుంటే, చావు నోట్లో తలపెట్టకుంటే తెలంగాణ వచ్చేదా? కేసీఆర్ చేసిన త్యాగమే ఈ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రధాన శక్తి" అని అన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగానికి సిద్ధమైన నాయకుడు మహేష్ రెడ్డి మాట్లాడుతూ.."అమరణ నిరాహార దీక్ష సమయంలో కేసీఆర్ చూపిన ధైర్యం, అంకితభావం భారత రాజకీయ చరిత్రలో అరుదైన ఉదాహరణ. ఆ దీక్షే తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి నాంది అయింది" అని తెలిపారు. ఉద్యమ కార్యకర్తలకు సన్మానం : ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పలు కార్యకర్తలను ఆయన సన్మానించారు. ఉద్యమ జ్ఞాపకాలు, ప్రజల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని చెప్పారు.

# అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ & చిల్డ్రన్ హైదరాబాద్


– ఏవో హెచ్–ఏపీ బ్రాంచ్‌తో కలిసి పనిచేస్తూ ప్రివెంటివ్ హెల్త్‌పై విజయవంతమైన సిపిడి ప్రోగ్రామ్‌ను నిర్వహించింది



**శేరిలింగంపల్లి,నవంబర్ 29 (ప్రజాజ్యోతి) :** అసోసియేషన్ ఫర్ ఆక్యుపేషనల్ హెల్త్ ఆంధ్రప్రదేశ్ బ్రాంచ్‌తో కలిసి హైదరాబాద్ లోని అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ & చిల్డ్రన్, నవంబర్ 23, 2025న బంజారా హిల్స్‌లోని మెర్క్యూర్ హైదరాబాద్ కెసిపిలో గర్భం నుండి పనిప్రదేశానికి నివారణ ఆరోగ్య సంస్కృతిని నిర్మించడం అనే కార్పొరేట్ నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది.ఈ కార్యక్రమం జీవిత దశలలో, తల్లి, పిల్లల ఆరోగ్యం నుండి కార్యాలయ భద్రత,ఉద్యోగుల ఆరోగ్యం వరకు నివారణ ఆరోగ్య సంరక్షణ యొక్క కీలక పాత్రను నొక్కి చెప్పింది,అంకురా హాస్పిటల్స్ నుండి ప్రముఖ వృత్తిపరమైన ఆరోగ్య నిపుణులను, ప్రముఖ వృత్తిపరమైన ఆరోగ్య నిపుణులను ఆహ్వానించింది.తెలంగాణ ప్రభుత్వ ఫ్యాక్టరీల డైరెక్టర్ వై.మోహన్ బాబు ముఖ్య అతిథిగా ఈ చొరవను ప్రశంసిస్తూ, నివారణ ఆరోగ్య సంరక్షణను జీవితంలోని ప్రతి దశలోనూ మరియు ప్రతి పనిప్రదేశంలోనూ పొందుపరచాలి. ఈ సిపిడి కార్యక్రమం వంటి ప్రయత్నాలు అవగాహనను పెంపొందించడంలో శ్రామిక శక్తికి సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణాలను నిర్ధారించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ప్రత్యేక అతిథులుగా ఎన్ ఎఫ్ సి & ఐఏఓహెచ్ జాతీయ వైద్య విభాగం మాజీ అధిపతి డాక్టర్ జె. విజయ్ రావు,హైదరాబాద్ బిర్లాను,హెచ్ ఎస్ ఈ అధిపతి డాక్టర్ ఎస్.పి.వివేక్ చంద్రరావు & అంకురా హాస్పిటల్స్‌లోని క్లస్టర్ మెడికల్ డైరెక్టర్ & పిల్లల వైద్యుడు డాక్టర్ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. ఏవో హెచ్–ఏపీ బ్రాంచ్ లీడర్‌షిప్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.ఆర్.నంద కిషోర్,కార్యదర్శి డాక్టర్ సుధా బాలా ప్రారంభ వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ నంద కిషోర్ ఇలా అన్నారు. ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు వృత్తిపరమైన ఆరోగ్య సంస్థల మధ్య బలమైన సహకారం ఈ కాలపు అవసరం. ఇలాంటి కార్యక్రమాలు పరిశ్రమ, క్లినికల్ నైపుణ్యం,ప్రజారోగ్య ప్రాధాన్యతలను సమలేఖనం చేయడంలో సహాయపడతాయి. డాక్టర్ సుధా బాలా ఇలా అన్నారు.నిరంతర అభ్యాసానికి సిపిడి వేదిక చాలా ముఖ్యమైనది.కార్పొరేట్ వ్యవస్థలలో నివారణ ఆరోగ్యాన్ని సమగ్రపరచడం ఉద్యోగుల శ్రేయస్సును కాపాడటానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటి. అంకురా హాస్పిటల్స్ నుండి ముఖ్య సెషన్లు డాక్టర్ అంజుల్ దయాల్, కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్: డెంగ్యూ నివారణ & నిర్వహణ – వృత్తిపరమైన ఆరోగ్యం కోసం కొత్త అంతర్దృష్టులు డాక్టర్ పారిజాత్ రామ్ త్రిపాఠి,కన్సల్టెంట్ పీడియాట్రిక్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ పీడియాట్రిక్ జిఐ & లివర్ హెల్త్‌పై వృత్తిపరమైన & పర్యావరణ ప్రభావాలు డాక్టర్ కవిత సకమురి,కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఎండోక్రినాలజిస్ట్ రెఫరల్స్ మేటర్, ఎండోక్రైన్ ఫలితాలను మార్చడంలో వృత్తిపరమైన ఆరోగ్య లింక్ డాక్టర్ బి.వి.లత, కన్సల్టెంట్ ప్రసూతి వైద్యుడు & గైనకాలజిస్ట్ వృత్తిపరమైన ఆరోగ్య ఇంటిగ్రేషన్ ద్వారా పెరినాటల్ కేర్‌ను మెరుగుపరచడం డాక్టర్ దుర్గా ప్రసాద్ కె.కె.కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ & క్లస్టర్ మెడికల్ డైరెక్టర్ ముగింపు క్లినికల్ అంతర్దృష్టులు డాక్టర్ ఎస్.పి.వివేక్ చంద్రరావు, హెడ్ – హెల్త్, సేఫ్టీ & ఎన్విరాన్‌మెంట్, హైదరాబాద్,బిర్లాను లిమిటెడ్ ఎల్డుమ్ము నుండి డేటా వరకు నాలుగు దశాబ్దాలు ఆక్యుపేషనల్ హెల్త్ ప్రోగ్రెస్ డాక్టర్ ఎస్.రాజ కేశవ ప్రసాద్,రిటైర్డ్ సీనియర్ జనరల్ మేనేజర్ మెడికల్ & ఆక్యుపేషనల్ హెల్త్ సర్వీసెస్, రాంకో సిమెంట్స్ లిమిటెడ్ వర్క్‌ప్లేస్ హెల్త్ మేనేజ్‌మెంట్‌లో ఉత్తమ పద్ధతులు అడ్మినిస్ట్రేటివ్, క్లినికల్ దృక్పథాలు డాక్టర్ శ్రీధర్ కోడిగంటి, హెడ్, ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ వెల్నెస్, డాక్టర్ రెడ్డిస్ లాబొరేటరీస్, హైదరాబాద్ కెమికల్ ఇంజురీల నివారణ వ్యూహాలు డాక్టర్ సునీల్ కుమార్ కల్లు,మెడికల్ ఆఫీసర్,సీనియర్ మేనేజర్,మహీంద్రా & మహీంద్రా లిమిటెడ్ ఈ కార్యక్రమంలో ప్రముఖ పరిశ్రమల నుండి చీఫ్ మెడికల్ ఆఫీసర్లు మరియు సీనియర్ వైద్య నిపుణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. హాజరైనవారు తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ద్వారా గుర్తింపు పొందిన 1 సిపిడి క్రెడిట్ పాయింట్‌ను పొందారు.అంకురా హాస్పిటల్స్ గ్రూప్ హెడ్ & విపి మార్కెటింగ్, అజయ్ రావత్,కార్పొరేట్‌లకు నివారణ ఆరోగ్య సంరక్షణను ముందుకు తీసుకెళ్లడానికి,సమగ్ర ఉద్యోగి కుటుంబ శ్రేయస్సును ప్రోత్సహించడానికి ఆసుపత్రి అంకితభావాన్ని నొక్కి చెప్పారు. ప్రభావవంతమైన సహకార మైలురాయిని జరుపుకుంటూ, ధన్యవాదాలతో కార్యక్రమం పూర్తయిందని అన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

– కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని ప్రజల కోరిక




**బోయిన్‌పల్లి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి) :** ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్‌లో దీక్ష దివస్ సందర్భంగా శనివారం హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేసీఆర్ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తెలంగాణ కోసం పోరాడిన మహోన్నత నాయకుడు కేసీఆర్. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత దశాబ్దం పాటు దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టిన ఘనత ఆయనదే. భావితరాలకు కేసీఆర్ చేసిన త్యాగం తెలియజేయడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, సెక్రటరీ హరినాథ్, మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మన్నే ఉదయ్ యాదవ్, సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, మహిళా నాయకులు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 160 వారం అన్నదాన కార్యక్రమం

– హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్




**శేరిలింగంపల్లి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి) :** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని,సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పధంతో అన్నదానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్బంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్థానిక ప్రజలు అన్నారు.ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 160వ వారం అన్న ప్రసాదం స్థానికుల తో కలిసి కొండ విజయ్ కుమార్ వడ్డించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుందాని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్‌తో పాటు సభ్యులను అభినందించారు... ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్తారు

– మెజారిటీ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు గెలవబోతున్నారు..
– పైలెట్ రోహిత్ రెడ్డి




**యాలాల్ నవంబర్ 29 ప్రజాజ్యోతి :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పబోతున్నారని పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల చివరి రోజైనా శనివారం నాడు తాండూర్ నియోజకవర్గ పరిధిలోని యాలాల్ మండలం అగ్గనూర్, దేవనూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల నామినేషన్ దాఖలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెజారిటీ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు గెలవబోతున్నారు.. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు కోహర్ శ్రీనివాస్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాలాల మండలం జుంటుపల్లిలో నామినేషన్లు దాఖలు వేయడానికి ఎడ్ల బండి పై వస్తున్న వార్డు మెంబర్లు



**యలాల్ నవంబర్ 29 ప్రజాజ్యోతి :** ఎడ్ల బండి పై నామినేషన్లు వేయడానికి బయలుదేరుతున్న వార్డు మెంబర్లు యాలల.. నామినేషన్ల దాఖలు పర్వంలో వార్డ్ మెంబర్లు వినూతన పద్ధతిలో నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చారు. ఎడ్ల బండి పై వచ్చి నామినేషన్లు వేయడంతో పలురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. జుంటుపల్లి గ్రామ సర్పంచ్ బిసి జనరల్ గా కేటాయించారు. గ్రామంలోని 9, వా 10 వా వార్డ్ మెంబర్లు ఎస్సీలకు రిజర్వ్ చేశారు. దీంతో 9 వ వార్డు నెంబర్ అభ్యర్థిగా గౌరీ సంతోష, పదవ వార్డ్ మెంబర్ అభ్యర్థి కోసం బల్ల శ్రీనివాసులు ఎడ్ల బండి పై వచ్చి నామినేషన్ దాఖలు చేశారు.

## దీక్షా దివస్ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

– దీక్షా దివస్ ప్రతి తెలంగాణ వాసిలో కొత్త స్ఫూర్తి" – మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సాధనలో చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిన 2009 నవంబర్ 29న జరిగిన అమరణ నిరాహార దీక్షను స్మరించుకుంటూ, దీక్షా దివస్ సందర్భంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధ్యక్షుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు "తెలంగాణ వచ్చాడో – కేసిఆర్ సాచ్చుడో" అనే నినాదంతో చేపట్టిన చారిత్రాత్మక నిరాహార దీక్షను స్మరించుకోవడం కోసం ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌతాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా సృజన



**తాండూరు నవంబర్ 29 ప్రజాజ్యోతి :** తాంద్ర మండలం గౌతాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా జెన్నే సృజన తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నే నాగప్ప మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో సర్పంచ్ అభ్యర్థిగా సృజన నామినేషన్ వేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రాజు రెడ్డి,పలువురు గ్రామ పెద్దలు కార్యకర్తలు ఉన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

– మహిళల భద్రత కు అండగా షీ టీమ్
– పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు





**దోమ నవంబర్ 29 (ప్రజాజ్యోతి) :** మహిళల భద్రత కోసమే షీ టీమ్ నిరంతరం పనిచేస్తుందని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు తెలిపారు.శనివారం దోమ పోలీస్ స్టేషన్ పరిధిలోని కెజిబివి పాఠశాలలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో, ముఖ్య అతిథులు ఎంతో వెంకట్, ఎస్ఐ వసంత్ కుమార్ జదేవ్, కళాబృంద ఇంచార్జ్ అశోక్ సమక్షంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ మాట్లాడుతూ..మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పరిచిన టోల్ ఫ్రీ 8నెంబర్లు 100, 181 ను సంప్రదించాలని అన్నారు. అదేవిదంగా మొబైల్ వాడకందారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్ లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అంతే కాకుండా మహిళలు బాలికలు టి–సేఫ్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలన్నారు. ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్,యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ అలాగే ఉపాధ్యాయులతో పాటు షీ టీం సభ్యులు సావిత్రి,శోభ తదితరులు పాల్గొన్నారు.

# దత్తత పై అవగాహన సదస్సు

**కరీంనగర్ టౌన్, నవంబర్ 29 (ప్రజాజ్యోతి)**

దత్తత మాసం సందర్భంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ లో గల సంక్షేమ ట్రస్ట్ కపిల్ కుటీర్ శిశు సంరక్షణ కేంద్రంలో దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు, దత్తతకు దరఖాస్తు చేసుకున్న తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి



మాట్లాడుతూ శిశువులను, పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే తల్లిదండ్రులు, రక్తసంబంధికులనుండి ఎవరినైనా దత్తత తీసుకోవాలనుకునేవారు చట్టబద్ధమైన దత్తత మాత్రమే తీసుకోవాలని సూచించారు. దత్తత కోసం జెడ్పీ కార్యాలయంలోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. దత్తత తీసుకున్న వారికి, దరఖాస్తు చేసుకున్న వారికి పిల్లల చదువు ఆరోగ్యం తో పాటు పలు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సి డబ్ల్యు సి చైర్ పర్సన్ శ్రీరామోజు ధనలక్ష్మి, డిసిపిఓ పర్వీన్, సంరక్షణ కేంద్రం ఉపాధ్యక్షుడు వకులా రాజారెడ్డి. శిశుగృహ మేనేజర్ తేజస్వి, పూదరి శాంత, జోగు తిరుపతి, రాజు, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ , మాదుగుల రమేష్, మాదాసు కవితా దేవి, మునిగంటి రాజకుమార్, సాదినేని రమేష్, నాయిని స్వప్న, సుందరగిరి సాయి కిరణ్ గౌడ్, కడే మహేష్, ఎడ్ల ప్రియాంక, సంరక్షణ సిబ్బంది శ్రీనివాస్, కృష్ణవేణి, బాల సదన్ సూపరిండెంట్ సంతోషిని, శ్రీలత, లక్ష్మి, సరస్వతి, ప్రతాప్ తదితరులు, పాల్గొన్నారు.

## అయ్యప్ప పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల టౌన్, నవంబర్ 29,ప్రజాజ్యోతి:**

జగిత్యాల మాజీ మున్సిపల్ ఛైర్మెన్ గిరి నాగభూషణం స్వగృహం లో అయ్యప్ప పడి



పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు మెట్టబట్టి అడువల జ్యోతి లక్ష్మణ్ స్తానిక నాయకులు అయ్యప్ప దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.

## కృత్యాధార బోధనలతో సత్ఫలితాలు సాధించాలి

జిల్లా విద్యాధికారి కె.రాము

**జగిత్యాల టౌన్, నవంబర్29, ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వీక్లీ బజార్ జగిత్యాల 2025 నవంబర్ 25 నుండి 2025 నవంబర్29 వరకు ఐదు రోజులపాటు పూర్వ



ప్రాథమిక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ కృత్యాధార బోధనలతో సత్ఫలితాలు సాధించాలి. తద్వారా విద్యార్థుల సంఖ్యను పెంచాలి అని అన్నారు. పూర్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన పూర్వ ప్రాథమిక విద్యపై నూతన నియామకం పొందిన టీచర్లకు వివిధ అంశాలపై లో కాస్ట్ నొ కాస్ట్ బోధనోపకరణములు తయారు చేయు విధానం, ఐదు రకాల డొమైన్ కృత్యాలు, 8 బ్లాక్ ఆటలు, పాటలు ,కృత్యాధార బోధనల గురించి అవగాహన కల్పించారు. పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆటలు పాటలు కృత్యాదర బోధన ద్వారా గుణాత్మకమైన విద్యను అందించడానికి కావలసిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తద్వారా ప్రైవేట్ పాఠశాలకు దీటుగా విద్యను అందించి పాఠశాలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని అని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె.రాము ,కోర్సు డైరెక్టర్, సెక్టోరల్ ఆఫీసర్ కొక్కుల రాజేష్ , ప్రభుత్వ ఉన్నత పాఠశాల వీక్లీ బజార్ జగిత్యాల హెచ్ఎం ఎం. విజయ కుమారి, ఎస్ఆర్పి గుండు విజయ్ కుమార్, జిల్లా రిసోర్స్ పర్సన్లు జూపాక సుదర్శన్, చింతకుంట వేణుగోపాల్, కొదాది శ్రీనివాస్, నీలం సంపత్ , సుంకవర రాజేష్, మామిడి శెట్టి సాగర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడువిద్యుత్ సరఫరా నిలిపివేత

**జగిత్యాల టౌన్, నవంబర్ 29,ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణంలో రానున్న రోజులలో నిరంతర విద్యుత్ సరఫరా చేయడం కొరకై 2025 నవంబర్30 ఆదివారం రోజున జగిత్యాల పట్టణం లో గల జగిత్యాల టౌన్-1 లో మధ్యాహ్నం 03:00 నుండి 04:30 గంటల వరకు 11 కె వి టౌన్ 5 ఫీడర్ పై చెట్ల కొమ్మల తొలగించుట కోరకు ఈ క్రింది ఏరియా లలో అరవింద్ నగర్, కృష్ణా నగర్, బైపాస్ రోడ్, సాయిరాం నగర్, వీక్లీ బజార్ స్కూల్ ఏరియాలో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుంది. వినియోగదారులు గమనించి సహకరించ గలరు అని కె గంగారాం డివిజనల్ ఇంజినీర్ జగిత్యాల వారు వినియోగదారుల ను కోరారు.

# విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు పెంచుకోవాలి

### స్థానిక సమస్యల పరిష్కారం దిశగా విద్యార్థుల ఆలోచనలు సాగాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 29(ప్రజాజ్యోతి):**

విద్యార్థులు ప్రకృతితో మమేకమవుతూ సమాజానికి మేలు




చేసే ఆవిష్కరణలు, ప్రాజెక్టులు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో 2025-26 సంవత్సర జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్ అవార్డ్స్ మనాక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా క్రమం తప్పకుండా మన జిల్లా నుండి సైన్స్ ఎగ్జిబిట్ లు రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం, అక్కడి నుండి జాతీయస్థాయికి ఎంపిక కావడం అందరికి గర్వకారణమన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా కరీంనగర్ లో సైన్స్ మ్యూజియం ఉందని, ప్రభుత్వ, ప్రైవేట్ పిల్లలు ఎవరైనా మ్యూజియం సందర్శించవచ్చని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా విద్యార్థులు బాలశాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని కాబట్టి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలియజేశారు. మన దేశం కోసం, మన ప్రజల కోసం ఏం మంచి చేయగలుగుతామో ఆ దిశగా ఆలోచించడమే ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ లక్ష్యమన్నారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు కావున




ఇప్పటి విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలు, విలువలే భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. వ్యవసాయాభివృద్ధి, ప్లాస్టిక్ నివారణ, పునరుత్పాదక శక్తి, శాస్త్ర సాంకేతికత, నీటి సంరక్షణ, ఆరోగ్యం - పరిశుభ్రత, గణిత నమూనాలు మొదలైన అంశాలలో ఈ విజ్ఞాన మేళ నిర్వహిస్తున్నామన్నారు. మన వనరులను కాపాడుకోవడం, నీరు, ఆహారం, విద్యుత్ శక్తి మొదలైన వాటిని వృధా చేయకపోవడం మన నిత్యజీవితంలో భాగం కావాలన్నారు. విద్యార్థుల విజ్ఞాన శాస్త్ర ఆలోచనలు ప్రపంచ స్థాయిలోనే ఉండాలని ఏమీ లేదని, మన చుట్టూ ఉన్న స్థానిక సమస్యల గురించి ఆలోచించడం, వాటిని గుర్తించడం, వాటి పరిష్కారం దిశగా ఆవిష్కరణలు చేయడం విద్యార్థుల ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. సమస్య పెద్దది కాకముందే గుర్తించి, దాన్ని తొలి దశలోనే పరిష్కరించడం వల్ల దానివల్ల ఏర్పడే దుష్పరిణామాలని తొలగించుకోగలుగుతామని స్పష్టం చేశారు. ప్రకృతిని తల్లిలాగా చూసుకుంటే, ప్రకృతి కూడా మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. ప్రకృతితో మానవ జీవితం అనుసంధానించబడినప్పుడే నూతన ఆవిష్కరణలకు శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి సార్థకత ఉంటుందని ప్రకృతికి అనుగుణంగా జీవన విధానం ఏర్పరచుకొని భవిష్యత్ తరాలకు నూతన ఆవిష్కరణలను అందించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలన్నింటి నుంచి ఈ ప్రదర్శనలో భాగస్వామ్యం ఉండడం సంతోషదాయకమని పేర్కొన్నారు.




విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని, ఆలోచనల్,లో ప్రవర్తనలో వైజ్ఞానికత ఉండాలన్నారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలల్లోని విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలను వినియోగిస్తూ విద్యార్థుల్లో శాస్త్రపరమైన ఆలోచనలు పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి, వారిని బాల శాస్త్రవేత్తలుగా రూపొందించడానికి ఇన్స్పైర్ పురస్కారాల పేరుతో అధిక నిధులు వెచ్చిస్తున్నదని, దానిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజం మొత్తం ఇంజనీరింగ్ వైపు, వైద్యరంగం వైపు మాత్రమే కాకుండా విజ్ఞాన శాస్త్రం వైపు కూడా దృష్టి సారించాలని, తద్వారా శాస్త్రవేత్తలుగా ఎదిగి భారతదేశ శాస్త్ర సాంకేతికతను మరింత ఉన్నత దిశకు తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి,జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఎస్.భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపారాణి, కొత్తపల్లి మండల విద్యాశాఖాధికారి ఆనందం, అన్ని మండలాల మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శని 2025

**జగిత్యాల టౌన్, నవంబర్ 29,ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఓల్డ్ హై స్కూల్ లో రెండు రోజులుగా




జరుగుతున్న వైజ్ఞానిక ప్రదర్శన నేటితో ముగి ముగిశాయి. ఇట్టి ప్రదర్శనలో 450 మంది బాల శాస్త్రవేత్తలు తమ నూతన ఆవిష్కరణలు ప్రదర్శించారు. వివిధ పాఠశాలల నుండి సుమారు 3400 మంది విద్యార్థులు సందర్శించించారు.

శనివారం రోజు జరిగిన ముంగింపు సమావేశానికి జిల్లా విద్యాధికారి కె.రాము ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రయోగాలను పరిశీలించడం ద్వారా మనలో కూడా ప్రయోగాలు చేయాలనే ఆలోచన కలుగుతుందని చుట్టూ సమస్యలకు పరిష్కారం కనుగొనే ఆలోచనలు కలుగుతాయని, శాస్త్రభిరుచి పెరిగి శాస్త్రవేతలుగా ఎదగటానికి దారి తీస్తుందని తెలుపుతూ విజేతలను అభినందించారు. ఈ పదర్శనకు అతిథులుగా విచ్చేసిన జెఎన్టీయు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. వినోద్ మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలే వారిని శాస్త్రవేత్తలుగా మారుస్తాయని కృషి చేస్తే అద్భుతాలు చేయవచ్చని పేర్కొనారు. అతిథులుగా హాజరైన జగిత్యాల మండల విద్యాధికారి చంద్రకళ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని సోషల్ మాధ్యమాలతో సమయాన్ని వృధా చేసుకోకుండా మంచి భవిష్యత్తుపై క్రమశిక్షణతో కృషి చేయాలని కోరారు. జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కార దిశగా ఆలోచించాలని అప్పుడే సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే ప్రయోగాలు చేయగలుగుతారని తెలిపుతూ ఇట్టి




ప్రదర్శనలో హై స్కూల్, ఉన్నత ప్రాథమిక స్థాయిల్లో వివిధ అంశాల వారీగా మొదటి, ద్వితీయ బహుమతులు ప్రధానం చేశారు. బాల వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న 350 ఎగ్జిబిట్స్ కు ఏడు ఉప అంశాలకు జిల్లా నుండి రాష్ట్ర స్థాయి కి జూనియర్ విభాగం లో ఏడు సీనియర్ విభాగం లో ఏడు ఎంపికయ్యాని తెలిపారు. ఎంపికయిన విద్యార్థుల వివరాలు వెల్లడించారు. పాల్గొన్న 111 ఇన్ స్పైర్ ప్రదర్శనాలు కు గాను 11 ప్రదర్శనలు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జీవో 46పై భగ్గుమన్న బిజెపి శ్రేణులు

**కరీంనగర్ టౌన్, నవంబర్ 29( ప్రజాజ్యోతి)**

బీసీ రిజర్వేషన్ల్లు తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 46 పై కరీంనగర్ బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి



వ్యతిరేకంగా నినాదాలు చేసి , జీవో 46 ప్రతులను దహనం చేశారు. ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ , ఓబీసీ రాష్ట్ర నాయకులు అడిచర్ల రాజు లు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ చేసిన వాగ్దానాలన్నీ నీటి మూటలేనని స్పష్టంగా బీసీ సమాజానికి అర్థమైందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్ ఇన్నాళ్లు రాజకీయ డ్రామాలు చేసిందని , నేడు జీవో 46 జారీ చేసి బీసీలకు రిజర్వేషన్లను తగ్గించి కాంగ్రెస్ సర్కార్ బీసీ ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేసిందన్నారు . 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రస్తుతం స్థానిక సంస్థల్లో బీసీలకు కేవలం 22 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం దారుణం అన్నారు. దీంతో ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. జీవో 46 ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేకపోతే జరగబోయే ఎన్నికల్లో బీసీలు రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుజ్జ శ్రీనివాస్, బండ రమణారెడ్డి ,ఎన్నం ప్రకాష్ , నరహరి లక్ష్మారెడ్డి ,గుంజేటి శివకుమార్, శానగొండ వాసు, నాంపల్లి శ్రీనివాస్, మాసం గణేష్, అవదుర్తి శ్రీనివాస్ ,తిరుపతి సుధాకర్ పటేల్ ,హరి ప్రసాద్ పటేల్ ,ఎడ్ల ప్రసన్న , రంగు సంపత్ గౌడ్, కట్ట రాజు , వొద్నలా కోటేశ్వర్ బోయిని శ్రీనివాస్, పైడి ప్రసాద్ పర్వతం మల్లేశం, బత్తిని మహేష్, అజయ్ ,నారాయణ, తిరుమల్ రెడ్డి, కచ్చకాయల, రాజేంద్రప్రసాద్, గుంటుక శంకర్ లతోపాటు వివిధ మోర్చా బాధ్యులు, కరీంనగర్ జోన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో వరుస దొంగతనాలు

### పట్టణంలో కలకలం

### సీసీటీవీ ఫుటేజ్ సేకరణ దర్యాప్తు వేగవంతం

**కోరుట్ల, నవంబర్ 29 ప్రజాజ్యోతి:**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన వరుస చోరీలు స్థానికంగా కలకలం రేపాయి. పట్టణంలోని రవీంద్ర రోడ్, కాలేజ్ గ్రౌండ్ ల ప్రాంతాల్లో ఒకే రాత్రి రెండు ఇళ్లను లక్ష్యంగా చేసుకున్న దొంగలు తాళాలు పగలగొట్టి విలువైన బంగారు, వెండి నగలను దోచుకెళ్లారు. వివరాలకు వెళ్తే రవీంద్ర రోడ్ కు చెందిన ఇల్లుటప్పు భూమయ్య ఇంటిలోకి గుర్తుతెలియని దొంగలు రాత్రి వేళ తాళం పగులగొట్టి ప్రవేశించినట్లు సమాచారం. ఇంట్లో ఉన్న ఒక బంగారు చైన్, ఒక బంగారు ఉంగరం, వెండి



పట్టగొలుసులు మొత్తం అపహరణకు గురయ్యాయి. కుటుంబసభ్యులు బయటకు వెళ్లిన సమయంలోనే దొంగలు ఈ దొంగతనానికి పాల్పడినట్లు సమాచారం. అలాగే,కాలేజ్ గ్రౌండ్ సమీపంలో మరో చోరీ అదే రాత్రి కాలేజ్ గ్రౌండ్ దగ్గర నివసించే కటకం రాజారాం ఇంటిని కూడా దొంగలు లక్ష్యంగా చేసుకున్నారు. తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి కబోర్డ్‌లో ఉంచిన ఐదు బంగారు ఉంగరాలు, ఒక జత బంగారు చెవి కమ్మలు, ఒక జత వెండి కాళ్ల కడియాలు ఎత్తుకెళ్లారు.

**ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు: ఎస్సై చిరంజీవి**

ఇల్లుటప్పు భూమయ్య, కటకం రాజారాం ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా రెండు వేర్వేరు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి తెలిపారు. పట్టణంలో రాత్రి గస్తీని మరింత బలోపేతం చేస్తున్నామని, త్వరలోనే దొంగలను గుర్తించి అరెస్ట్ చేస్తామన్నారు. దొంగతనాల నేపథ్యంలో రాత్రి వేళ ఇళ్ల తాళాలు బాగా చెక్ చేసుకోవాలని, విలువైన వస్తువులను భద్రపరచాలని పోలీసులు సూచిస్తున్నారు.

## ఎస్సి విద్యార్థులకు రాజీవ్ విద్యా దీవెన పథకం కింద స్కాలర్ షిప్ లకు అవకాశం

**జగిత్యాల టౌన్,నవంబర్29, ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఎస్సి కేటగిరీ కి చెందిన విద్యార్థులకు రాజీవ్ విద్యా దీవెన పథకం కింద ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో 9వ ,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రూ:3500 స్కాలర్షిప్స్ కొత్త పథకం కింద కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో 5తరగతి నుండి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు (బాలికలకు-రూ:1500/- బాలురకు రూ:1000/-) కేటాయించబడినవి ప్రతి పాఠశాలలోనే ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ, ప్రైవేటుకు సంబంధించిన వారు ఆ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు పేరెంట్స్ కి తప్పనిసరిగా కావల సిన కులం, ఆదాయం,పోస్ట్ ఆఫీస్ బ్యాంక్ అకౌంట్,ఆధార్ కార్డు ,పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఆన్లైన్లో telanganaepass.cgg..gov.in సైట్లోఅప్లై చేయించి ప్రతి ఎస్సీ విద్యార్థికి తప్పనిసరిగా స్కాలర్షిప్ పొందేల బాధ్యత వహించాలని పోస్ట్ ఆఫీస్ ఖాతా కొరకు పోస్టల్ బ్యాంక్ మేనేజర్ సెల్ నం: 9000829966, పోస్టల్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ అంజి సెల్ నం: 8500800029 సంప్రదించగలరు అని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపినారు.

# అయ్యప్ప నామస్మరణతో పులకించిన భక్తులు



**సత్తుపల్లి నవంబర్29(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి నందు కొలువై ఉన్న శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నందు 24 రోజులుగా నిర్వహిస్తున్న పడి పూజా కార్యక్రమాలు ముగింపు సందర్భంగా అయ్యప్ప నామస్మరణతో ఆలయ పరిసరాలు పులకించాయి. ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు దోసపాటి అమరలింగేశ్వర రావు, కార్యదర్శి బొంతు శ్రీనివాస్ సారధ్యంలో ఆలయ ప్రధానార్చకులు వెంకట సురేష్ ఆచార్యులు పడిపూజ నిర్వహించగా చింతలపూడి వాస్తవ్యులు డోలక్ సుబ్బారావు గురుస్వామి శిష్య బృందం సంకీర్తనతో భక్తులు పరవశులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కార్యవర్గం పడిపూజ కార్యక్రమానికి సహకరించిన భక్తులను స్వామివారి శేష వస్త్రం తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గుడిమెట్ల సోమేశ్వరరావు, భీమిశెట్టి శ్రీనివాస్,పోలిశెట్టి శివకుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు రాజు, మిరియం సురేష్,హరికృష్ణ, గోదా సురేష్ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## పెంకె ఆరోగ్యం కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి నవంబర్29(ప్రజా జ్యోతి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, నాగుపల్లి గ్రామానికి చెందిన పెంకే ఆరోగ్యం (ఫారెస్ట్ ప్లాంటేషన్ వాచర్)ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని సంతాపం వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. అదేవిధంగా మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి గ్రామానికి చెందిన గాదే సత్యనారాయణరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.నివాళులు అర్పించినవారిలో డాక్టర్ పెంకె విజయ్, శ్రీనివాస్ రెడ్డి,సామ్రాజ్యం, మరియమ్మ, బొబ్బిలి ప్రసాద్ రావు, ధర్మేంద్ర, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## స్టేజి పినపాక సర్పంచ్ అభ్యర్థిగా పెరుగు లక్ష్మీప్రసన్న నామినేషన్ దాఖలు





**తల్లాడ (వైరా), నవంబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్):** లివైరా మండలంలోని స్టేజీ పినపాక గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరుగు వెంకట మోహన్ ప్రసాద్ సతీమణి పెరుగు లక్ష్మీ ప్రసన్న నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు శనివారం తహసిల్దార్ కార్యాలయంలో ఆమె నామినేషన్ పత్రాలను అధికారులకు అందించారు. పినపాక జనరల్ కు కేటాయించడంతో మహిళ అభ్యర్థిగా ఆమె నామినేషన్ వేశారు. గ్రామస్తులందరితో కలివిడిగా ఉండే ఆమె బిసి సామాజిక వర్గానికి చెందినది. ఆమె భర్త వెంకట మోహన్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఆయన రాజకీయాల్లో 20 ఏళ్లకు పైగా ఉంటూ సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నారు. జనరల్ కు కేటాయించడంతో ఆయన సతీమణి బరిలో దింపారు. గ్రామం నుంచి అనేకమంది నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ మహిళా అభ్యర్థిగా ఆమె పోటీలో ఉంటున్నారు. గ్రామంలో మహిళా ఓట్లు కూడా అధికంగా ఉండటంతో పాటు రాజకీయ కుటుంబ నేపథ్యం కలిగిన వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఆమె గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రారంభ దశలో గుర్తింపు చికిత్స కీలకం

డిఎంఎంహెచ్ఓ రామరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కుష్టు వ్యాధి పై నెలసరి సమీక్ష సమావేశంలో, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా.డి.రామరావు మాట్లాడుతూ, కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి ప్రారంభ దశలో గుర్తింపు తక్షణ చికిత్స మరియు నిరంతర ఫాలోఅప్ అత్యంత ముఖ్యం అని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీపీఎంఒ,లేప్రోజీ నోడల్ పర్సన్స్ లు ప్రతి నేల ఆశా సమావేశంలో కుష్టు వ్యాదిపై చర్చించి ఆశాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కుష్టు వ్యాధిపై మానిటరింగ్‌ను మరింత బలోపేతం చేయాలని అనుమానిత కేసులపై సమగ్ర స్క్రీనింగ్ చేపట్టాలి, ఫీల్డ్ స్థాయిలో డేటా సేకరణ,ఫాలోఅప్,ఔషధాలు సమయానికి అందించడంపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలని సూచించారు.వ్యాధి లక్షణలను గురించి వివరించుతూ,చర్మంపై రంగు మారిన లేదా తెల్లటి మచ్చలు, ఆ మచ్చల ప్రదేశాల్లో స్పర్శ, చేమట పట్టక పోవడం చేతులు, కాళ్లు మొద్దుబారడం,నరాలు మందపాటు లేదా నొప్పి లేకుండా గాయాలు కావడం ఇలాంటి లక్షణాలు ఉన్న వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.డా.డి.రామరావు సమాజంలో ఇంకా కుష్టు వ్యాధిపై అపోహలు,తప్పుదోవ పట్టించే అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. వీటిని తొలగించడానికి ఆశా కార్యకర్తల ద్వారా ప్రజల్లో అవగాహన,ఇంటింటి ప్రచారం,గ్రామసభలు,ఆరోగ్య విద్యా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సరైన సమాచారం చేరవేయాలని సూచించారు. కుష్టు వ్యాధి చికిత్సతో పూర్తిగా నయమయ్యేది కాబట్టి భయం లేదా వివక్ష అవసరం లేదని వివరించారు. ఈ సమావేశంలో పి ఎం ఓ భోజ నాయక్, డీపీఎంఒ లు మరియు జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రల నుండి వచ్చిన లె ప్రసి నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను సందర్శించిన డిఎస్పి అబ్దుల్ రహమాన్

– ఎన్నికల నియమాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలి

– నామినేషన్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**చంద్రుగొండ నవంబర్ 29 ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చంద్రుగొండ మండలంలో ఎన్నికల సందడి మొదలైంది. మండల పరిధిలోని చంద్రుగొండ, దామరచర్ల, రావికంపాడు, గానుగపాడు, లో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను శనివారం కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహిమాన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకున్న భద్రతా చర్యలను, బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అలాగే పోలింగ్ నామినేషన్ కేంద్రంలోకి నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు మరో ఇద్దరికి అనుమతి ఉంటుందన్నారు. నామినేషన్ కేంద్రానికి వంద మీటర్ల లోపు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. డీఎస్పీ వెంట జిల్లా ఎన్నికల సహాయ అధికారి బయ్యారపు అశోక్, జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీ లక్ష్మీ, ఎస్సై శివరామకృష్ణ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్









**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 29, ప్రజా జ్యోతి** చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి 'డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ' ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై శనివారం యూనివర్సిటీ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ప్రతిష్టాత్మకంగా, ఎలాంటి లోపాలూ లేకుండా నిర్వహించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు, డిసెంబర్ 2న మధ్యాహ్నం 2 గంటలకు ఐడిఓసి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్‌లో హెలికాప్టర్ ల్యాండింగ్ ఉంటుందని, హెలిపాడ్ పరిసరాల్లో గ్రీన్ రూమ్ వాహనం, భద్రతా చర్యలు, పరిశుభ్రత వంటి అంశాలను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. స్టేట్ చాంబర్ వద్ద కూడా పరిశుభ్రతను నిర్ధారించి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ శిలాఫలకం వద్దకు చేరుకునే వివిఐపీల రవాణా కోసం మినీ బస్సులు ఏర్పాటు చేసి, ఈ ప్రక్రియను పాల్వంచ తాసిల్దార్ పర్యవేక్షించాలని ఆదేశించారు. శిలాఫలకం వద్ద పూల అలంకరణ, గ్రీన్ మ్యాట్ ఏర్పాట్లు, వీఐపీల ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు ఉండేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవంలో భాగంగా నిర్వహించాల్సిన పూజా కార్యక్రమాల ఏర్పాట్లపై కళాశాల ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సింగరేణి మైనింగ్ కాలేజ్ ఏర్పాటుతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా అభివృద్ధి చెందే వరకు జరిగిన చారిత్రాత్మక ఘట్టాలను ప్రతిబింబించేలా ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాట్లు కూడా ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో జరగాలని తెలిపారు. వీఐపీల స్వాగతం ,సన్మాన కార్యక్రమాల్లో పాల్గొనబోయే విద్యార్థులు, ప్రొఫెసర్లు ముందుగానే ఖరారుచేయాలని సూచించారు. ఉదయం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లు కూడా చేయాలని సూచించారు. అగ్నిమాపకశాఖ తగిన సంఖ్యలో ఫైర్ ఇంజిన్లను సిద్ధంగా ఉంచి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు హెలిపాడ్, కాన్వాయ్ మార్గం, సభా ప్రాంగణం వద్ద అంబులెన్స్ సేవలు, అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి తగిన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అంతర్గత రహదారుల మరమ్మత్తులు, అకాడమిక్ బ్లాక్ భవనాల వైట్‌వాష్ వంటి మౌలిక పనులను పంచాయతీ శాఖ అత్యవసరంగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. రహదారులు, వేదిక, సౌండ్ సిస్టమ్ వంటి పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆర్అండ్‌బి శాఖకు ఆదేశాలు జారీ చేశారు. మిషన్ భగీరథ అధికారులు సభా ప్రాంగణం, గ్యాలరీలలో తాగునీటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ శాఖ జనరేటర్లు , నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సూచించారు. సభకు హాజరయ్యే ప్రజలు , విద్యార్థుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక సర్వీసులు నడపాలని సూచించారు. ఇంటర్ కళాశాల, ఐటీఐ, పాలిటెక్నిక్, అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు సభలో విచ్చేలా రవాణా శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు భోజన సదుపాయం మహిళా సంఘాల సభ్యుల సమీకరణ పర్యవేక్షించాల్సిందిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనను ఆదేశించారు. సభా ప్రాంగణం వద్ద పుట్టగొడుగుల పెంపకం, సోలార్ డ్రైయర్, లైవ్లీహుడ్ ప్రాజెక్టులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అనుమతులు రేపటి లోపు పూర్తిచేయాలని, డిసెంబర్ 1 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ సంబంధిత శాఖలను ఆదేశించారు. ప్రోటోకాల్ అమలు, వీఐపి ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పర్యవేక్షణలో వ్యవహరించాలని సూచించారు. సమీక్ష అనంతరం కలెక్టర్, ఎస్పీ, అధికారులు కలిసి శిలాఫలకం పరిసరాలు, సభా ప్రాంగణం, వేదిక, రవాణా మార్గాల ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించి, తగిన సూచనలు జారీ చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి పర్యటన ఓ కీలక మైలురాయిగా నిలుస్తుందని, ఈ పర్యటనను ఘనవిజయవంతం చేయడానికి శాఖలు సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకుగాను భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కార్యక్రమం మొత్తం ప్రోటోకాల్‌కు పూర్తిస్థాయిలో అనుగుణంగా సాగేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని విభాగాల సమన్వయంతో బలమైన భద్రతా ప్రణాళికను సిద్ధం చేసిందని పేర్కొన్నారు. సీఎం కాన్వాయ్ ఆగే ప్రతి స్థలం, మార్గమధ్య ప్రాంతాలు, సభా ప్రాంగణం, శిలాఫలకం వద్ద ఏర్పాటు చేసిన వేదికల వద్ద సిబ్బందిని తగిన బందోబస్తుతో మోహరించామని వివరించారు. అదేవిధంగా వీఐపీల రాకపోకలకు సంబంధించిన ప్రత్యేక వాహన పాసులు, వాహనాల నిల్వ, ప్రవేశ నియంత్రణ, గేటు నిర్వహణ వంటి అంశాలను ఖచ్చితమైన పరిశీలనతో అమలు చేయనున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సమయంలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఇంటెలిజెన్స్ వింగ్, ట్రాఫిక్ వింగ్, లా అండ్ ఆర్డర్ విభాగాలు పరస్పరం సమన్వయంతో పని చేయనున్నాయని చెప్పారు. సభకు భారీగా వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ డైవర్షన్లు, పార్కింగ్ ఏర్పాట్లు ముందుగానే ప్రణాళిక చేసినట్టు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, వేణుగోపాల్ ,స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి – లైటింగ్, గ్రీనరీ, వాల్ పెయింటింగ్ ఏర్పాటుతో కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు

– కళలు, సాంస్కృతిక కార్యక్రమాల అవసరాలకు తగట్టు కళాక్షేత్రాన్ని తీర్చిదిద్దాలి

– భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి, చేపట్టవలసిన ఆధునీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్








**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శనివారం భక్త రామదాసు కళాక్షేత్రాన్ని మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. కళాక్షేత్రం మొత్తం కలియతిరుగుతూ చేయవలసిన పనులను పరిశీలించారు. కళా క్షేత్రంలో చేపట్టవలసిన ఆధునీకరణ పనులపై టాప్ ప్రూఫ్ లీకేజీ, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్, పార్కింగ్, కలర్ వాష్,పరిసరాలలో పచ్చదనం కోసం మొక్కల పెంపు,నిర్వాహణ,మరమ్మత్తు పనులపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కళలకు, కళాకారులకు పుట్టినిల్లయిన ఖమ్మం జిల్లాలో ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆధునీకరించి, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు.భక్తరామదాసు కళాక్షేత్రం ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగు పర్చడం, పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటుకు చర్యలు,గోడలకు సంప్రదాయక వాల్ పెయిటింగ్స్, సీటింగ్ అరేంజ్మెంట్స్, టాప్ ప్రూఫ్ వాటర్ లీకేజీ, కళాక్షేత్రం బయట పరిసరాల్లో గ్రీనరికి చర్యలు, పూర్తి స్థాయి మరమ్మత్తు పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం,కళాక్షేత్రంలో ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, వెనుక ఉన్న ప్రేక్షకులకు డయాస్ స్పష్టంగా కనిపించేలా రూపొందిచాలని అన్నారు. కళాక్షేత్రం సౌండ్ ప్రూఫ్,లోపల ఆడియో మైక్ వ్యవస్థ పక్కాగా ఉండేలా చూడాలని తెలిపారు. ముందు సీట్లలో కూర్చునే ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా స్టేజీ ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ అన్నారు.ఇంజనీరింగ్ అధికారులు తయారుచేసిన మోడల్ డిజైన్ మ్యాప్ లు, ఆర్కిటెక్చర్ రూపొందించి నమూనా వీడియోను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ దీక్షా రైనా,పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమీషనర్ అనిల్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు సైదులు, మునిసిపల్ డిఇ ధరణి కుమార్, ట్లౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక వేధింపులతో పోక్సో కేసు నమోదు

**సత్తుపల్లి నవంబర్29(ప్రజా జ్యోతి)** ఓ మైనర్ బాలికను ప్రేమించమని వెంటపడిన, దాడి చేయడంతో పోక్సో కేసు నమోదు అయిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఎస్ ఐ ప్రదీప్ తెలిపిన వివరాల ప్రకారం ఓ మైనర్ బాలికను ప్రేమించమని, వేధిస్తుండటంతో ఆ బాలిక ఫిర్యాదు మేరకు పటాన్ షాకీర్, షేక్ లాల్ మౌలా అలియాస్ షరీఫ్ అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి కోర్టుకి హాజరు పరిచినారు.

## అభివృద్ధిలో తెలంగాణ నెంబర్ వన్



**ఇల్లందు, నవంబర్ 29, ప్రజాజ్యోతి:** అభివృద్ధిలో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో గల కొమురం భీమ్ భవన్ లో రూ. 24 లక్షలతో డియంఎఫ్టి నిధుల ద్వారా అదనపు పనులు పూర్తి కావడంతో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ద్వారా నిధులు తీసుకువస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వంపై పనికి మాలిన విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలను గెలివడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పీఏసిఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, నాయకులు మడుగు వెంకటలక్ష్మి, పూనెం సురేందర్, పాయం కృష్ణ ప్రసాద్, తాటి బిక్షం, బొల్లి రాజు, సువర్ణపాక సత్యనారాయణ, మూతి కృష్ణ, కాకటి భార్గవ్, చెన్నూరీ శ్రీను, దండుగుల శివ, పెద్దినేని హరినాథ్ బాబు, సుదర్శన్ కోరీ, జాఫర్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న వాహన రిజిస్ట్రేషన్ కార్డు పబ్లిక్ నోటీసు




**రఘునాధపాలెం ప్రజాజ్యోతి:** ఖమ్మం నగరానికి చెందిన కరిషా ఉపేందర్ తండ్రి పేరు గురవయ్య అను వ్యక్తి ఇండికా వి టూ డి.ఎల్.స్ మోడల్ వాహనం ఎ. పి.01 అర్ 3444 అను నంబర్ గల కారుకి సంబంధించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (రిజిస్ట్రేషన్ బుక్) తేదీ 15 నవంబర్ 2025 న తెలియకుండా స్థానిక మంచుకొండ పరిసర ప్రాంతంలో పోగొట్టుకున్నందున ఎవరైనా దొరికితే రఘునాథ పాలెం పోలీస్ స్టేషన్లో సమాచారం అందజేయగలరని కోరారు. ఈ కారుకి సంబంధించి ఎవరైనా దుర్వినియోగం చేసినా చట్ట పరిధిలో బాధ్యత వహిస్తారని కారు యజమాని కరిషా ఉపేందర్ ఈ సందర్భంగా తెలిపారు.

## తెలంగాణలో రాజకీయ కోలాహలం

మొదటిపేజీ తరువాయి..

దాఖలు అయినట్లు వెల్లడించారు. మొదటి విడతలో 189 మండలాల్లోని 4,236 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించనున్నది. 30వ తేదీన నామినేషన్ పత్రాల పరిశీలన చేపడతారు. డిసెంబర్ 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. అదే రోజు పోటీలో ఉన్న తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే, అదే రోజు మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు చేపట్టి వార్డు సభ్యులు, సర్పంచుల ఫలితాలను వెల్లడిస్తారు. సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లె సర్పంచ్ ఏకగ్రీవమైంది.. ఎస్సీకి రిజర్వ్ అయిన కొండారెడ్డిపల్లె సర్పంచ్ పదవికి 15 మంది పోటీ పడ్డారు.



చివరికి సర్పంచ్ ఎన్నికను గ్రామ పెద్దలు ఏకగ్రీవం చేశారు.. 15 మందిలో ఒకరి పేరును సీల్డ్ కవర్‌లో ప్రకటించనున్నారు. ఎవరి పేరు వచ్చినా గ్రామం మొత్తం సమిష్టిగా ఆ నిర్ణయాన్ని గౌరవించాలనేది గ్రామ నాయకత్వం అభిప్రాయంగా చెబుతున్నారు. మరోవైపు.. మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు నేటితో పూర్తయ్యింది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించినట్టు అధికారులు తెలిపారు. గురువారం నుంచి నామినేషన్లు స్వీకరిస్తుండగా శుక్రవారం సర్పంచి పదవులకు 4,901 నామినేషన్లు వచ్చాయి. దీంతో మొత్తం నామపత్రాల సంఖ్య 8,198కి చేరింది. అటు మొన్న, నిన్న కలిపి వార్డు సభ్యులకు 11,502 నామినేషన్లు దాఖలైనట్టు అధికారులు వెల్లడించారు. తొలి విడతలో 4,236 సర్పంచ్, 37,440 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ డిసెంబర్ 3. డిసెంబర్ 11న మొదటి దశ ఎన్నికలు జరుగుతాయి. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుంది, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు జరుగుతుంది. సర్పంచ్ ఏకగ్రీవంలో మరో గ్రామం చేరింది. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామస్థులు ఏకగ్రీవానికి మొగ్గుచూపారు. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచిగా వెంకటయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామాభివృద్ధి కోసం రూ.51.30 లక్షలు సొంత నిధులు సమకూరుస్తానని ఆయన గ్రామస్థుల ఎదుట అంగీకరించినట్లు తెలుస్తోంది. ఆ మొత్తాన్ని గ్రామంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి వినియోగించాలని గ్రామపెద్దలు తీర్మానించినట్లు సమాచారం. వాస్తవానికి ఇక్కడ మూడో విడతలో ఎన్నిక జరగాల్సి ఉంది. అయితే, గ్రామంలో ఎలాంటి గొడవలు లేకుండా సర్పంచిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..

ఆ తర్వాత పౌరుల స్పందన బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతాం అన్నారు.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరయ్యాయి. కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని అన్నారు. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చింది. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని కిషన్‌రెడ్డి వివరించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి లేదని కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌దే పూర్తి



బాధ్యత అని.. ఈ విషయంలో ఆ పార్టీది కపటనాటకమని ఎద్దేవా చేశారు. బీజేపీకి ప్రధాన శత్రువు కాంగ్రెస్ మాత్రమే అని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతికత లేదని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు బీసీలకే కేటాయిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహించాయని మండిపడ్డారు. బీసీలకు ఇచ్చే సీట్లలో ముస్లింలు పోటీచేసే అవకాశం ఉందని.. ఇది బీసీలకు అన్యాయం చేసినట్లు కాదా...? అని ప్రశ్నించారు. మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని స్పష్టం చేశారు కిషన్‌రెడ్డి. మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించిన భూసేకరణ చివరి దశలో ఉందని చెప్పుకొచ్చారు. ఎయిర్‌పోర్ట్ విషయంపై కొంతమంది రైతులు కోర్టుకెళ్లారని.. తాము చట్టపరంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ విషయంపై ఎయిర్‌లైన్స్ కంపెనీలతో తాము మాట్లాడుతున్నామని వివరించారు. ఎయిర్‌పోర్ట్‌లు కట్టడమే కేంద్రం బాధ్యత అని.. విమానాలు నడిపేది ప్రైవేటు కంపెనీలేనని తెలిపారు. హైదరాబాద్ నుంచి పరిశ్రమలు పోతే మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడతారని.. ఈ విషయంపై తాము పోరాడుతున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమలపై సీఎం రేవంత్‌రెడ్డి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# తాసిల్దార్ ఆఫీసులో పహానిల మాయాజాలం

## నెల వ్యవధిలోనే రికార్డులు తారుమారు

### అనుమతు లేకున్నా రికార్డు రూమ్ లోకి ప్రవేశించింది ఎవరు?

### సంతకాలు నాయి అవునో? కాదో?: మల్యాల తాసిల్దార్ వసంత

**మల్యాల మండల తాసిల్దార్ ఆఫీసులో పహానిల మాయాజాలం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రికార్డు రూమ్ లో ఉన్న పహాని నకల్ పైకి రెండు ఎకరాల 20 గుంటల ఎక్స్ టెంట్ వచ్చి చేరడంతో పహాని నకల్ తీసుకున్న వ్యక్తి ఆశ్చర్యానికి గురయ్యాడు. అంతేకాకుండా దానికి ఒక వ్యక్తి యజమానిగా యజమాని కాలంలో పేరు అచ్చి చేరడం అధికారుల చేతివాటాన్ని నిరూపిస్తుంది. అట్టి పహాని నకల్ ను పరిశీలించకుండా మల్యాల తాసిల్దార్ అధికారిక ముద్ర వేసి సంతకం చేయడం సర్వత్ర చర్చనీయాంశంగా మారింది.**




మల్యాల నవంబర్ 28 ప్రజా జ్యోతి

**నెలవ్యవధిలోనే రికార్డుల తారుమారు**

నెల వ్యవధిలోనే రికార్డులు తారుమారు ఆయన ఘటన మల్యాల మండల తాసిల్దార్ కార్యాలయంలో చోటుచేసుకుంది. తాటిపల్లి శివారులోని సర్వేనెంబర్. 290/9 లో మొత్తం విస్తీర్ణము 5 ఎకరాల భూమి ఉండగా అందులో ఏడు ఎకరాల 20 గుంటల భూమి ఉన్నట్లు ట్యాంపరింగ్ చేయడం జరిగింది . ప్రభుత్వ భూమి కన్నేసి అందులో ఉన్న బండరాళ్లకు ను బ్లాస్టింగ్ చేస్తూ చదును చేస్తున్న క్రమంలో పక్కన ఉన్న పట్టాదారు అక్టోబర్ నెలలో తాసిల్దార్ ఆఫీస్ నుండి పహాని నకల్ కు అప్లై చేయడం జరిగింది. ఆ భూమిలో ప్రభుత్వ భూమి రెండెకరాల 20 గుంటలు ఉన్నట్లు నిర్ధారిస్తూ పహాని నకల్ జారీ చేశారు. దీని ఆధారంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని కేసు కూడా నమోదు అయినది. మల్యాల ఎస్ఐ భూమిని కబ్జా చేసిన వ్యక్తిని మీ భూమి అన్నట్లు ఏదైనా రుజువు తీసుకొని రావాలని తెలిపారు. దీంతో ఆ వ్యక్తి 2003 - 2004 సంబంధించిన పహాని నకల్లో ట్యాంపరింగ్ చేసి తనకు అక్కడ భూమి ఉన్నట్లు మల్యాల తాసిల్దార్ అటాచ్ చేసిన సంతకంతో రుజువును సబ్మిట్ చేసినట్లు




పహాని నకల్ లో ట్యాంపరింగ్ చేసి ఏడు ఎకరాల 20 గుంటల భూమిని చూపిస్తూ యజమానిగా ఒక వ్యక్తి పేరు చేర్చిన పహాని నకల్

విశ్వసనీయ సమాచారం. అయినా అట్టి వ్యక్తి ప్రభుత్వ భూమిని చదును చేస్తుండడంతో పోలీసులు స్పందించకపోవడంతో మరల పహాని నకల్ కోసం అప్లై చేస్తే నీవ్వబోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. అక్టోబర్ లో ఇచ్చిన పహాని నకల్ లో నవంబర్ పహాని నకల్ లో అట్టి ప్రభుత్వ భూమిని రెండు ఎకరాల 20 గుంటల యజమాని కాలంలో యజమాని పేరును చేరుస్తూ ఒక వ్యక్తి పేరును చేర్చి పూర్తి విస్తీర్ణాన్ని 7 ఎకరాల 20 గుంటలకు చేర్చి పహాని నకల్ జారీ చేస్తూ అధికారులు వారి చేతివాటాన్ని చూపించారు. ఇట్టి విషయంపై మల్యాల తాసిల్దార్ కు విన్నవించి వారం రోజులు గడుస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

**అనుమతులు లేకున్నా రికార్డ్ రూమ్ లోకి ప్రవేశించింది ఎవరు?**

ఏదైనా పని ఉండి తాసిల్దార్ ఆఫీసుకి వెళితే రైతులను ఆ మెడ దూరం నిల్చబెట్టే అధికారులు అనుమతులు లేని భూ రికార్డ్స్ రూమ్ లోకి ఎవరు ప్రవేశించారన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. లేదా తాసిల్దార్ కార్యాలయం అధికారుల్లోని కిందిస్థాయి సిబ్బంది ఈ చర్యలకు పాల్పడ్డారా? ఇంత జరుగుతున్న తాసిల్దార్ కార్యాలయంలోని ఉన్నతాధికారులు ఏం చేస్తున్నట్లు అని రైతులు ప్రశ్నిస్తున్నారు. పహాని నకల్ ఉన్న రికార్డులను చెరిపి వారికి ఇష్టం ఉన్న రీతిలో రాసిన వ్యక్తి ఎవరనేది తేలాల్సి ఉంది. ఇంత జరుగుతున్న ఏదీ గమనించకుండా అటేస్టేషన్ స్టాంప్ తో తాసిల్దార్ సంతకాలు పెట్టి ధ్రువకరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. అట్టి విషయాన్ని తెలిసి కూడా తాసిల్దార్ ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారం రోజులు జాప్యం



పాత పహాని నకల్లో పూర్తి విస్తీర్ణం ఐదు ఎకరాలుగా చూపిస్తున్న పహాని నకల్...

చేయడంపై రైతులు మండిపడుతున్నారు.

**సంతకాలు నాయి అవునో? కాదో? మల్యాల తాసిల్దార్**

పాత పహాని నకల్ లో జరిగిన తప్పిదం గురించి మల్యాల తాసిల్దార్ వసంతని వివరణ కోరగా ఆ సంతకాలు నాయి అవునో? కాదో ? ఇలాంటి విషయాలు నన్ను అడుగుతే




రెండు ఎకరాల 20 గుంటల భూమిని ప్రభుత్వ స్థలంగా చూపిస్తున్న భూభారతి వెబ్సైట్

ఎలా? అంటూ కార్యాలయం నుండి బయటకు వెళ్లడం జరిగింది.

## విజయవంతమైన కార్మెల్ స్కూల్ న్యాయ అవగాహన అవుట్ రిచ్

హైదరాబాద్, నవంబర్ 29, (ప్రజా జ్యోతి): హైదరాబాద్ లోని కూకట్ పల్లి, వివేకానందనగర్ కాలనీ, సు మిత్ర నగర్, అనంత లా కళా శాల గ్రామీణ ప్రాంతాల్లో న్యా య విద్యను ప్రోత్సహించే తన నిబద్ధతలో భాగంగా, శుక్రవా రం




సంగారెడ్డి జిల్లా చింతల్ చె రువు లోని కార్మెల్ స్కూల్ లో తన వార్షిక న్యాయ సహాయం, న్యాయ అవగాహన అవుట్ రీచ్ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం క ళాశాలలోని ఫైనల్ ఇయర్ విద్యార్థులు (ఎల్ఎల్ బి జన రల్ %-% 5 సంవత్సరాలు, ఎల్ ఎల్ బి (హాన్స్ ) %-% 5 సంవ త్సరాలు, ఎల్ ఎల్ బి జనరల్ %-% 3 సంవత్సరాలు) నిర్వహి స్తారు. గ్రామీణ ప్రాంతాల్లో యు వ విద్యార్థులలో కీలక న్యాయ పరమైన అంశాలపై అవగాహ న పెంచే లక్ష్యంతో కార్మెల్ స్కూ ల్‌కు చెందిన 1,100 మందికి పైగా విద్యార్థుల కోసం ఈ కా ర్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అవుట్‌రీచ్‌లో భాగంగా, మొత్తం ఐదు విద్యార్థి బృందా లు వివిధ సామాజికంగా సం బంధించిన అంశాలపై ప్రభావ వంతమైన ఆకర్షణీయమైన న్యాయ అవగాహన స్కిట్‌లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమా నికి విశిష్ట అతిథులు విచ్చేసి కార్యక్రమాన్ని మరింత శోభా యమానం చేశారు. ఈ కార్య క్రమంలో బ్రదర్ మరియానంద్ రెడ్డి, ప్రిన్సిపాల్, కార్మెల్ స్కూ ల్,డాక్టర్ ఎం.వి. చంద్రమతి, ప్రిన్సిపాల్, అనంత లా కళాశా ల,బ్రదర్ అల్బినస్ బా, వైస్ ప్రిన్సిపాల్, కార్మెల్ స్కూల్, బి. లక్ష్మి ప్రసన్న, లీగల్ ఎయిడ్ ఇ న్‌ఛార్జ్, అనంత లా కళాశాల. సామాజికంగా సంబంధిత అం శాలను సమాచారంతో కూడిన మరియు సృజనాత్మక పద్ధతి లో ప్రదర్శించిన విద్యార్థుల ప్ర యత్నాలను ప్రముఖులు ప్రశం సించారు. పిల్లలలో న్యాయ అ వగాహన యొక్క ప్రాముఖ్యత ను వారు నొక్కిచెప్పారు. గ్రామీ ణ సమాజాలకు






న్యాయ అక్ష రాస్యతను అందించడంలో అ నంత లా కళాశాల యొక్క ని రంతర ప్రయత్నాలను కొని యాడారు.హక్కులు, చట్టాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పై అవసరమైన జ్ఞానంతో గ్రామీణ ప్రజలకు సాధికారత కల్పించ డానికి కళాశాల ఇటువంటి అర్థవంతమైన అవుట్‌రీచ్ కార్యకలాపాలను కొనసాగిం చడానికి ఉ ద్దేశించింది.

## సిమ్ లేకుండా వచ్చే కాల్స్‌కు చెక్

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. సిమ్ బైండింగ్‌ను తప్పనిసరి చేసింది. అంటే డివైజ్‌లో సిమ్ కార్డు ఉంటేనే యాప్ సర్వీసులను పనిచేసేలా చూడాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ సూచించింది. టెలికమ్యూనికేషన్ సైబర్ సెక్యూరిటీ సవరణ నిబంధనలు, 2025లో భాగంగా యాప్ ఆధారిత కమ్యూనికేషన్ సేవలందించే సంస్థలకు తాజాగా డాట్ ఈ ఆదేశాలు జారీ చేసింది. కమ్యూనికేషన్ యాప్స్ దుర్వినియోగం కాకుండా నిత్యం సిమ్ కార్డుతో అనుసంధానం అయ్యేలా చూడడం ఈ రూల్ ముఖ్య ఉద్దేశం. 90 రోజుల్లో ఈ నిబంధనలను అమలు చేయాలని పేర్కొంది. కొత్త నిబందనల ప్రకారం.. కమ్యూనికేషన్ యాప్స్‌ను టెలి కమ్యూనికేషన్ ఐడెంటిపై యూజర్ ఎంటిటీస్గా పేర్కొంటారు. యూజర్ ఏ సిమ్‌తో అయితే అకౌంట్ రిజిస్టర్ చేశారో, ఆ సిమ్ మాత్రమే ఆ ఫోన్‌లో ఉంటేనే యాప్ పని చేస్తుంది. సిమ్ తీసేస్తే లేదా ఫోన్ మార్చితే యాప్ ఆటోమాటిక్‌గా లాగౌట్ అవుతుంది. ఒకవేళ యూజర్ వెబ్ బ్రౌజర్‌లో ఈ సేవలను ఉపయోగిస్తే.. సదరు ప్లాట్‌ఫామ్ ప్రతి ఆరు గంటలకు లాగౌట్ అయ్యేలా చూడాలి. మళ్లీ సేవలు పొందాలంటే క్యూఆర్ కోడ్ ద్వారా లాగిన్ అవ్వాల్సి ఉంటుంది.ప్రస్తుతం యాప్ ఇన్‌స్టలేషన్



సమయంలోనే సిమ్‌కార్డును ధ్రువీకరించుకుంటున్నారు. ఒకవేళ సదరు డివైజ్ నుంచి సిమ్‌కార్డు తొలగించినా, డీయాక్టివేట్ చేసినా సేవలు మాత్రం కొనసాగుతున్నాయి. దీంతో ఇతర దేశాల్లో ఉండే సైబర్ నేరగాళ్లు యాప్స్‌ను వినియోగించుకోవడం సాధ్యమవుతోంది. సిమ్ బైండింగ్ నిబంధనల వల్ల మోసపూరిత కార్యకలాపాలు తగ్గుతాయని సైబర్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. వీటిని వాట్సప్, టెలిగ్రామ్ వంటి సంస్థలు ఎలా అమలు చేస్తాయో చూడాలి. ఎవరైతే డీయాక్టివేట్ అయిన సిమ్‌కార్డుతో వాట్సప్ వంటి యాప్స్‌ను వినియోగిస్తున్నారో వారు కూడా ఈ నిబంధనల వల్ల సేవలు పొందలేరు. ప్రస్తుతం యూపీఐ పేమెంట్ యాప్స్ సిమ్ ఉంటేనే సేవలందిస్తున్నాయి.

## స్లీపర్ బస్సు ప్రమాదాలపై ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ రంగంలోకి దిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సులను తక్షణం పక్కనపెట్టేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ మార్గదర్శకాల ప్రకారం.. ఏఐఎస్:052, ఏఐఎస్:119 నిబంధనల మేరకు వాహనాలు ఉండేలా రిజిస్ట్రేషన్, రెన్యూవల్ సమయంలో చర్యలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలి. బస్-బాడీ బిల్డింగ్ సంస్థలు, వాహనాల ఆపరేటర్లు నిబంధనలను అతిక్రమించకుండా కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయిలో ఓ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. వాహనాల భద్రతకు సంబంధించి సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు (సీఐఆర్‌టీ) మార్గదర్శకాలను రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అమలు చేయాలి. ఎమర్జెన్సీ సమయాల్లో అడ్డంకిగా మారే అవకాశం ఉన్న బస్సులోపలి ఏర్పాట్లను తొలగించాలి. అవసరమైన మేరకు బస్సులను రికాల్ చేసి మార్పులు చేసేలా మార్గదర్శకాలు జారీ చేయాలి. మోటార్ వాహన చట్టం, ఏఐఎస్ ప్రమాణాల ఉల్లంఘనలకు బస్సు తయారీదారులతో పాటు అధికారులు కూడా బాధ్యులు అయ్యేలా చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాద ఘటనల్లో బాధితులకు సహాయం, పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి. ఇటీవల రాజస్థాన్‌లో జరిగిన బస్సు ప్రమాదంలో 20 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఎన్‌హెచ్‌ఆర్‌సీ వద్ద ఫిర్యాదు దాఖలైంది. నిబంధనల అతిక్రమణ కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967